ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కడప


16

బుధవారం 3 జనవరి 2018

బాబు గారూ... పరికించరూ!

కృష్ణా నీటితో కడప పునీత... కర్షకుడి కలలు సాకారమయ్యేందుకు మీరు చేసిన కృషి అపారం... అయితే.. వెలిగల్లు, ఝురికోన ప్రాజెక్టులు పూర్తయి నీటితో నిండివున్నా... సాగునీటి కాల్వలు లేక రైతుకు అందించలేని దుస్థితి. శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తయినా గేట్లు అమరలేదు. పులివెందుల నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో నాటి పాలకులు మొదలెట్టిన సూక్ష్మనీటి సేద్యం మూలనపడింది. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నెలకొల్పిన పశు పరిశోధనా కేంద్రాన్ని బాలారిష్టాల నుంచి గట్టెక్కించాల్సిన అవసరం ఉంది. జిల్లా ప్రజల ప్రధాన ఆకాంక్ష ఉక్కు పరిశ్రమ.... అందరి కల సాకారమయ్యేలా చూడండి. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో పరిష్కరించాలన్నది ప్రజానీకం ఆకాంక్ష.

ఆంధ్రజ్యోతి
కడప



గాలేరు-నగిరి మొదటి దశ పూర్తవడంతో కృష్ణాజల కల కొంతమేరకు సాకారమైనా ప్రాజెక్టులోని రెండవ దశతో పాటు జిల్లాలోని మరికొన్ని ప్రాజెక్టుల పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. రైతుల సాగునీటి కల ఇంకా సాకారం కావాలంటే వీటన్నింటినీ పూర్తి చేయాలి.

జిల్లా ప్రజల ప్రధాన ఆశ, ఆకాంక్ష అయిన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఊగిసలాడుతోంది. ఇప్పటి వరకు ఉక్కు ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన రాలేదు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటైతే ప్రత్యక్షం, పరోక్షంగా లక్ష మందికి జిల్లాలో ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉంటుంది.

కడప సమీపంలోని కొప్పర్తి పంచాయతీలో 6700 ఎకరాలతో ఏర్పాటైన మెగా ఇండస్ట్రియల్ పారిశ్రామిక వాడ నిరుపయోగంగా ఉంది. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే కడప నగర అభివృద్ధితో పాటు జిల్లాలో ఉపాధి అవకాశాలుమెరుగుపడతాయి.

ప్రొద్దుటూరులో అపరెల్ పార్కు, జమ్మలమడుగులో టెక్స్‌టైల్స్ పార్కు ఏర్పాటుకు ముందుకు సాగడం లేదు. ఈ రెండు పూర్తయితే చేనేత రంగానికి చేయూతనిచ్చేందుకు అవకాశం ఉంటుంది. కడపలోని క్రీడాపాఠశాల దిక్కులేనిదయ్యింది.

బుడ్డశనగ గతంలో క్వింటాల్ 7500 రూపాయలు ధర పలికితే ఈ ఏడాది 4500 మాత్రమే ధర పలుకుతోంది. దీంతో రైతులు గిట్టుబాటు లేక బుడ్డశనగ ధాన్యాన్ని నిల్వ ఉంచుకున్నారు. వేరుశనగ మద్దతు ధర పరిస్థితి కూడా ఇలాగే ఉంది.

నేడు పులివెందులకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాక

సూక్ష్మనీటి సేద్యం పనులు పులివెందుల ప్రాంతంలో 80 కోట్లతో చేపట్టారు. ఈ పనులు 60 శాతం మాత్రమే పూర్తయి ఆగిపోయాయి. సేద్యం పనులు పూర్తిస్థాయిలో చేపడితే 2.32 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.

లింగాల కుడికాలువ పనులు రూ. 313 కోట్లతో 2006-07లో ప్రారంభించారు. ఇందుకు సంబంధించి 280 కోట్ల మేరకు ఖర్చు చేశారు. ఆ తరువాత పనులు అటకెక్కాయి. ఈ పనులు పూర్తయితే లింగాల కుడికాలువ ఆయకట్టు దారులకు సాగునీటి ప్రయోజనం మరింత సాకారం అవుతుంది.

సర్వారాయర్‌సాగర్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఇంకా 40 కోట్ల మేరకు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. ఈ పనులు పూర్తయితే 3 టీయంసీల సామర్థ్యంలో నిలిచిన ఈ ప్రాజెక్టులో కనీసం ఒక టీయంసీ నీరైనా ఈ ఏడాది పెట్టుకునేందుకు అవకాశం కలిగి ఉండేది.

కథనం 6 లో

తొలిరోజు సజావుగా 6

జన్మభూమి - మా ఊరు

- ప్రొద్దుటూరులో నిలదీత
- గిడ్డంగివారిపల్లెలో బహిష్కరణ



కడపలో జన్మభూమి సభలో శ్రీనివాసరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జన్మభూమి - మా ఊరు అయిదో విడత కార్యక్రమం జిల్లాలో మంగళవారం ప్రారంభమైంది. వేంపల్లె మండలంలోని గిడ్డంగివారిపల్లెలో జన్మభూమిని ఆ గ్రామస్తులు బహిష్కరించగా ప్రొద్దుటూరు పట్టణంలోని ఒకటో వార్డులో సమస్యలు తెలుసుకొని పరిష్కరించలేని ఈ కార్యక్రమం ఎందుకంటూ స్థానికులు అధికారులను నిలదీశారు. ఈ రెండు చోట్ల మినహా జిల్లా వ్యాప్తంగా జన్మభూమి సజావుగా సాగింది. చెన్నూరులో నిర్వహించిన జన్మభూమిలో కలెక్టర్ బాబూరావునాయుడు పాల్గొని జన్మభూమి అంటే ఆషామాషీ కార్యక్రమం కాదని సక్రమంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ఏసీబీ వలలో చిక్కిన వీఆర్‌వో

వివరాలు 3 లో

తొండూరులో అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

వివరాలు 14 లో

సీఎం పర్యటనకు ఏర్పాట్లు సిద్ధం 8



పులివెందుల్లో పోలీస్ అధికారులతో సతీష్‌రెడ్డి

నేడు ఉద్యోగుల గ్రీవెన్స్ రద్దు -14లో

సంక్షిప్తం



గోదావరి- క్రిష్ణా అనుసంధానంతోనే సీమకు నీరు

ఎర్రగుంట్ల, జనవరి 2: గోదావరి, క్రిష్ణా నదులు అనుసంధానం, పట్టిసీమ ప్రాజెక్టు నిర్మించడం ద్వారానే రాయలసీమకు నీరు అందించేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని మార్కెటింగ్, గిడ్డంగుల, మత్స్యశాఖా మంత్రి సి. ఆదినారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో కలమల్లలో పాల్గొన్నారు. గర్భవతులకు సీమంతాలు నిర్వహించి వారికి చీరసారె పంపిణీచేశారు. జన్మభూమి సందర్భంగా మగ్గులపోటీలు, వంటల పోటీలు నిర్వహించి ఎంపీడీవో కే.శివకుమారి బహుమతులను పంపిణీ చేశారు.



వైసీపీ నాయకుల దాడి... ముగ్గురికి గాయాలు

మైదుకూరు, జనవరి 2 : జన్మభూమి కార్యక్రమానికి ప్లెక్సీలు వేస్తావా అంటూ వైసీపీకి నాయకులు తమపై దాడి చేశారని శెట్టివారిపల్లెకు చెందిన నాగిపోగు లక్ష్మీ నరసమ్మ ప్రొద్దుటూరు ఔట్ పోస్టు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పట్టణ పరిధిలోని శెట్టివారిపల్లె దళితవాడలో జన్మభూమి గ్రామసభ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్‌కు ఆహ్వానం పలుకుతూ ప్లెక్సీలు వేశామని, దీంతో గ్రామంలోని వైసీపీ నాయకులు పందిటి రమేష్, రాజశేఖర్, భద్రి, ప్రేమ్‌కుమార్, ధీరజ్, రాజు, రాజేష్ మరి కొందరు కలసి ఇనుపరాడ్లతో మా వాడలోకి వచ్చి కులంపేరుతో దూషిస్తూ నాపై దాడి చేశారన్నారు. తెల్లవారేలోపు ప్లెక్సీలు తీయకపోతే చంపుతాం అంటూ బెదిరించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో లక్ష్మీ నరసమ్మ పేర్కొంది.

ఒళ్ళు దగ్గర పెట్టుకొని పనిచేయాలి

▸ జన్మభూమి కార్యక్రమం తూతూ మంత్రం కాదు ▸ రిజిస్టర్ల నిర్వహణ లేకపోతే సస్పెండ్ చేస్తా ▸ అధికారులను హెచ్చరించిన కలెక్టర్





మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి, గర్భవతులను ఆశీర్వదిస్తున్న కలెక్టర్

చెన్నూరు జనవరి 2: ఒళ్ళు దగ్గర పెట్టుకుని పనిచేయాలని, లేకపోతే జన్మభూమి తరువాత మీసంగతి తేలుస్తానని కలెక్టర్ బాబూరావునాయుడు అధికారులను హెచ్చరించారు. జన్మభూమి కార్యక్రమంలో రిజిస్టర్‌లు, గ్రీవెన్స్ నిర్వహణ లేకపోతే ఏం పనిచేయడానికి వచ్చినట్లని ప్రశ్నించారు. ప్రత్యేకంగా డిప్యూటీ తహసీల్దార్ అహల్యపై ఆగ్రహించినా పరోక్షంగా మరికొందరు అధికారులకు చురకలంటించారు. మండలంలోని బయనపల్లెలో జన్మభూమి మొదటి రోజు కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ప్రత్యేక అధికారిగా నియమించిన మార్క్‌ఫెడ్ ఎండీ ఎర్రసాని మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో కన్నా ఈమారు నిర్వహించే జన్మభూమికి ఓ ప్రత్యేకత ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అర్జీదారులతో స్వయంగా మాట్లాడనున్నారని తెలిపారు. ఇందుకోసం ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీని డిప్యూటీ తహసీల్దార్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఇందుకోసం గ్రీవెన్స్ రిజిస్టర్ మినిట్స్ బుక్ తప్పక ఉండాలన్నారు. అంతేకాక అర్జీలు ఇచ్చే ప్రజలు తప్పకుండా తమ ఆధార్ కార్డుతో పాటు వారి ఫోన్ నెంబర్ రాసి ఇవ్వాలన్నారు. ప్రతి అర్జీని ఏ రోజుకారోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు ప్రతి అర్జీకి రశీదు తప్పక ఇవ్వాలన్నారు. అలాంటప్పుడే ఇచ్చిన అర్జీకి విలువ ఉంటుందన్నారు. రిజిస్టర్ల విషయం డిప్యూటీ తహసీల్దార్‌ను అడగడంతో ఆమె నుంచి సమాధానం రాకపోయేసరికి మండిపడ్డారు. ఇలాగైతే సహించేది లేదని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మీలాంటి వారి సంగతి అంతా జన్మభూమి అయిపోయాక తేలుస్తానన్నారు. అంతేగాక ఫిర్యాదులను తీసుకోవడానికి నోడల్ టీమ్‌ను ఏర్పాటు చేశామని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ పెంచలయ్య ఆధ్వర్యంలో బృందం పనిచేస్తోందని, వారు ప్రజల ఫిర్యాదుల విషయంలో సరిగా వ్యవహరించకపోతే తనకే ఫిర్యాదు చేయాలని కలెక్టర్ అన్నారు. స్పెషల్ ఆఫీసర్ ఏపీ సీడ్స్ ఎండీ ఎర్రసాని మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ సర్వతోముఖాభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలన్నారు. పెన్షన్లు, రేషన్‌కార్డులు, పక్కా గృహాలు వస్తాయని ఇది మామూలు విషయమేనన్నారు. కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. అందులో నిరుపేదలు ఎవరైనా ఉంటే వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అంతేగాక గ్రామంలో కోటి రూపాయల మేరకు సగం సబ్సిడీతో రుణాలు ఇప్పించడం జరిగిందన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ

గ్రామ ప్రజలకు ఏపీ సీడ్స్ ఎండీతో పాటు దేశం నేత పుత్తా నరసింహారెడ్డి అర్డీవో దేవంద్రరెడ్డిలు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు.

గర్భవతులకు కలెక్టర్ ఆశీర్వాదం

జన్మభూమిలో భాగంగా ఏర్పాటు చేసిన సీమంతంలో పాల్గొన్న గర్భవతులను కలెక్టర్ అక్షింతలు వేసి ఆశీర్వదించారు. స్థానిక ఉమామహేశ్వర ఆలయంలో శివుడిని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో కడప మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఐ. శివారెడ్డి, ఎంపీపీ బాలమ్మ, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ సత్యానందం, ఎంపీడీవో మహబూబ్‌బీ, జడ్పీటీసీ ఉమాదేవి, మండల ఉపాధ్యక్షుడు కె. విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నేత బుజ్జన్న, కో- ఆప్షన్ సభ్యుడు గౌస్‌పీర్, సర్పంచ్ సి. బాష, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రత్యేక వైద్యాధికారి డాక్టర్ కొండయ్య, డీఎస్‌సీఎంఎస్ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఇంజనీర్లు సుధాకర్‌రెడ్డి, గోపాలకృష్ణ, తిరుమలనాయక్, గురురాజ ప్రసాద్, ఏపీఎం వెంకటరాధిక, మరియు ఈవోఆర్‌డీ పరమేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ, సతీష్‌రెడ్డి

లింగాల, జనవరి 2: బుధవారం ముఖ్యమంత్రి పార్నపల్లె పర్యటనకు రానుండడంతో సర్వం సిద్ధం చేశారు. ఉదయం 10:30గంటలకు కడపకు చేరుకుని 12 గంటలకు పార్నపల్లెకు వస్తారు. అక్కడ ఏర్పాటుచేసిన ఫొటోప్రదర్శన, పైలాన్ తదితర వాటిని పరిశీలిస్తారు. అనంతరం చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను జాతికి అంకితం చేయనున్నారు. హెలీప్యాడ్ వద్ద నుంచి గండికోట నుంచి చిత్రావతి పంపింగ్ చేస్తున్న నీటిని పరిశీలించి పూజలు చేసి జలహారతి ఇస్తారు. ఈ పర్యటనపై మంగళవారం జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు, జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు దేవినేని ఉమ, ఆదినారాయణరెడ్డి, సీఎం రమేష్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తదితరులు రానున్నారు.



బందోబస్తుకు వచ్చిన పోలీసులతో మాట్లాడుతున్న డీఎస్పీ కన్నన్

పోలీసులు సంయమనం పాటించండి

- డీఎస్పీ కన్నన్:

చిత్రావతి వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా బందోబస్తుకు వచ్చిన పోలీసులు సంయమనం పాటించాలని జమ్మలమడుగు డీఎస్పీ కన్నన్ సూచించారు. ఈ పర్యటన సందర్భంగా అక్కడకు విధులకు వచ్చిన పోలీసుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పర్యటన సందర్భంగా సీఐలు, ఎస్ఐలు ఎలాంటి దూకుడుగా వ్యవహరించకుండా సంయమనం పాటించాలన్నారు. వారికి కేటాయించిన స్థలాల్లో ఉండి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా పైఅధికారులకు తెలియజేయాలన్నారు. రోడ్డు వెంబడి పక్కన కొత్త మట్టిదిబ్బలు కనిపించినా తనిఖీలు చేయాలన్నారు.

గడ్డమాలవాడలో ఘర్షణ.... ఆరుగురికి గాయాలు

మైదుకూరు, జనవరి 2 : పట్టణ పరిధిలోని గడ్డమాలవాడలో వివాహిత మహిళ విషయంపై ఇరుకుటుంబాలవారు ఘర్షణ పడి ఆరుగురు గాయడిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. బాధితుల కథనం మేరకు... పసల బుజ్జి, కానుగ చంద్ర కుటుంబాల మధ్య ఓ వివాహిత మహిళ విషయంపై మంగళవారం మధ్యాహ్నం నుంచి వాగ్వాదాలు జరుతూ రాత్రి ఘర్షణకు దారితీసింది. ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో పసల బుజ్జి , ఇంద్రజ, శ్రీనివాసులు, రమేష్, సుబ్బమ్మ, చంద్ర, కానుగ రేణుకలు గాయపడ్డారు. గాయాలతోనే వారంతా స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పసల బుజ్జి కుమారుడు సురేంద్ర తమపై దాడి చేసి కొట్టాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గాయపడ్డ వారిని 108 వాహనంలో ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు.



పాపం నిరుద్యోగ యువత

కడప నగరంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి 13వ తేదీ వరకు మున్సిపల్ మైదానంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీలో కడపతో పాటు అనంతపురం, చిత్తూరు, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువకులు ఉదయం నుంచి నగరానికి చేరుకున్నారు. సెలక్షన్స్ అర్ధరాత్రి 12 గంటల నుంచి ప్రారంభమవుతాయి. ఇందు కోసం యువకులు రోడ్లపై పడుకోవడం కనిపించింది. కొంతమంది కటికనేలపై పడుకున్నారు. మరికొంత మంది డివైడర్లపై కూర్చుని కునుకు తీస్తున్నారు. దారినపోయే వారు వారిని చూసి పాపం నిరుద్యోగులు అంటూ వాపోయారు.

– ఆంధ్రజ్యోతి, ఫొటోగ్రాఫర్, కడప



వృద్ధురాలి హత్య

బంగారు ఆభరణాలు చోరీ
డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీం పరిశీలన
సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐ


దొంగల చేతిలో హతమైన లక్ష్మీదేవి, జాగిలం పరిశీలనలో సిబ్బంది, కమ్మలు లాగడంతో గాయమైన చెవి, గొంతు

చిన్నమండెం, జనవరి2: ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధురాలు లక్ష్మీదేవి (90)ని హత్య చేసి ఆమె వద్ద ఉన్న బంగారు ఆబరణాలను చోరీ చేసు కెళ్ళిన సం ఘటన చిన్నమండెం మండలంలో సంచలనం సృష్టించింది. పడమటికోన గ్రామం తొగటపల్లె వాసి భోజనపు నారాయణ భార్య లక్ష్మీదేవి మంగళవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుం డగా గుర్తు తెలియని దొంగలు ఆమెను హత మార్చి చెవులలోని కమ్మలు, మెడలోని బంగారు గొలు సు, వక్కచిత్తిలోని నగదు దోచుకెళ్లారు. ఒక్కటే ఇంటి వద్ద ఉండడంతో చోరీ ఆలస్యంగా వెలుగుచూసింది. సంఘటన సంబంధించి పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యులు అందించిన వివరాల్లోకెళితే...

బోజనపు లక్ష్మీదేవి దంపతులకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. అందరికీ వివాహాలయ్యాయి. జీవనోపాధి నిమిత్తం ఒక్కొక్కరు ఒక్కో చోట స్థిరపడ్డారు. లక్ష్మీదేవి కుమారులు, కూమార్తెల వద్దకు వెళుతూ తిరిగి వచ్చి ఇంటి వద్ద ఒక్కటే ఉండేది. ఇటీవల వారం కిందట పింఛన్ కోసం ఈమె కుమారుడి వద్ద నుంచి వచ్చిందని తెలిపారు. సోమవారం రాత్రి 9 గంటల వరకు ఇంటి ఎదురుగా ఉన్న వారి ఇంట్లో టీవీ చూసి తరువాత ఇంటికి వచ్చి పడుకున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం లేవక పోవడంతో ఇరుగుపొరుగు వారు చూసి హత్యకు గురైన విషయాన్ని గుర్తించారు. కుటంబ సభ్యులకు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలం పరిశీలించారు. మృతురాలి చెవుల నుంచి కమ్మలు లాగేయడంతో రక్తం కారింది, మెడలోని గొలుసు లాగడంతో మెడపై గాయమైంది. చేతిపైన కోసిన గాయమైంది. ఈమె వక్కాకు చిత్తిని లాగేశారు. ఎవరో గుర్తు తెలియని దుండగులు హత్య చేసి బంగారు నగలు తీసుకువెళ్లినట్లు గుర్తించారు. కుమారుడు వసంతరాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

పరిశీలించిన డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీం

వృద్ధురాలి హత్య, చోరి సంఘటనను ఛేదించడానికి పోలీసులు వేట మొదలు పెట్టారు. వెంటనే విషయం ఉన్నతాధికారులకు చేరవేశారు. కడప నుంచి డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీం పిలిపించారు. క్లూస్‌టీం వేలి ముద్రలు సేకరించింది. డాగ్‌స్క్వాడ్ ఇంటి వెనుక వైపున్న పొలాల్లోని దారి దాకా వెళ్ళి ఆగిపోయింది. అక్కడి నుంచి దుండగులు వాహనంలో వెళ్లి ఉంటారని అంటున్నారు. ఏది ఏమైనా ఈహత్యను పోలీసులు సవాలుగా తీసుకుని అన్ని కోణాలనుంచి విచారణ చేపట్టారు.

వృద్ధురాలి హత్య, చోరి విషయం తెలియగానే రాయచోటి రూరల్ సీఐ నరసింహరాజు సంఘటనా స్థలం చేరుకుని విచారణ చేపట్టారు. కుంటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా ఎలాంటి సమాచారం ఉన్నా తెలియజేయాలని సూచించారు.

పేదలకు ప్రభుత్వ ఫలాలు అందించే...

జన్మభూమి - మాఊరు

రాష్ట్ర మాంసపు ఉత్పత్తుల సంస్థ ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు


సీఎం సహాయనిధి చెక్కులు అందిస్తున్న ఛైర్మన్ చంద్రదండుప్రకాష్‌నాయుడు తదితరులు

రైల్వేకోడూరు, జనవరి2: జన్మభూమి-మా ఊరుతో నిరుపేదలకు ప్రభుత్వఫలాలు అందుతాయని రాష్ట్ర మాంసపు ఉత్పత్తుల సంస్థ ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన రైల్వేకోడూరులో తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో అనారోగ్యపీడుతులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రం విడిపోయిన తర్వాత బడ్జెట్‌లోటున్నా ఇచ్చినమాటకు కట్టుబడి రైతులకు రుణమాఫీచేశారని గుర్తుచేశారు. రాష్ట్రంలో పేదలకు అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టారన్నారు. చాలామంది అనారోగ్యపీడితులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద చెక్కులుఇచ్చి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని, ప్రతి సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండగలకు ఉచితంగా నిత్యావసరవస్తువులు ఇస్తున్నారన్నారు. ప్రపంచంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సంక్షేమ పథకాలు చంద్రబాబుచేసి నిరూపించారన్నారు. అమరాతి దేశంలోనే గొప్పగా చెప్పుకునేవిధంగా ఉంటుందన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కస్తూరి విశ్వనాధనాయుడు, జిల్లాబీసీసెల్‌అధ్యక్షుడు బత్తిన గంగయ్యాయాదవ్, చిట్వేలిమండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సీఎంరాచపల్లె సర్పంచ్ సంగరాజు రవికుమార్‌రాజు, మాజీ సర్పంచ్ గడికోట సుబ్బరాయుడు, సీనియర్ నేతలు కీర్తిపాటి సురేష్‌వర్మ పాల్గొన్నారు.

పెద్దముడియం తహసీల్దారు కార్యాలయంపై

ఏసీబీ దాడులు

అదుపులో లంచం
తీసుకుంటున్న వీఆర్వో

పెద్దముడియం, జనవరి 2: ఓరైతు నుంచి రూ.4 వేలు లంచం తీసుకుంటుండగా వీఆర్వో చంద్రమోహన్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం పెద్దముడియం మండల తహసీల్దారు కార్యాలయంపై ఏసీబీ అధికారులు నిర్వహించిన దాడుల వివరాలను ఏసీబీ, డీఎస్పీ నాగరాజు విలేకరులకు వివరిస్తూ.. పెద్దముడియం మండలం సుద్దపల్లె వాసి రంగస్వామి తల్లి చనిపోవడంతో ఈపాస్ బుక్కు పేరు మార్పిడి కావాలంటూ ఇటీవల ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. తాను ఈపాస్‌కోసం దరఖాస్తు చేసుకున్నానని, పనిచేయాలని వీఆర్వోను అడుగగా తనకు డబ్బు ఇస్తేనే పనిచేస్తానని చెప్పడంతో డబ్బు ఇచ్చేందుకు ఇష్టపడని రంగస్వామి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ మేరకు వల పన్నిన అధికారులు మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు తహసీల్దారు కార్యాలయంలో రైతు రంగస్వామి వీఆర్వోకు రూ.4 వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ మేరకు వీఆర్వో చంద్రమోహన్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే తమ దృష్టికి తీసుకొస్తే అలాంటివారిని పట్టుకుంటామని ప్రజలు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ అధికార బృందం పాల్గొంది.


దాడుల వివరాలను వెల్లడిస్తున్న ఏసీబీ, డీఎస్పీ

ఉలిక్కిపడ్డ రెవెన్యూ సిబ్బంది

ఒక్కసారిగా తహసీల్దారు కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించడంతో అప్పటికే కార్యాలయంలో విధుల్లో ఉన్న రెవెన్యూ సిబ్బంది ఉలిక్కిపడ్డారు. ఏం జరిగిందో అర్థంకాక అందరూ ఆందోళన చెందారు. అయితే ఈ దాడులు లంచం విషయమై జరిగినాయని తెలుసుకోవడంతో అధికార యంత్రాంగమంతా లోలోపల వణికిపోతున్నట్లు తెలిసింది. వీఆర్వో లంచం తీసుకోవడం తనతో పాటు ఉన్నతాధికారుల కోసం కూడా అయి ఉంటుందని అక్కడ గుమికూడిన జనం చర్చించుకున్నారు.

జాతీయ మీట్‌కు సీబీఐటీ విద్యార్థిని


షబానా

చాపాడు, జనవరి 2 : సీబీఐటీ విద్యార్థిని ఎస్.షబానా కేరళలో జరిగే స్పోర్ట్స్ టీంకు ఎంపికైనట్లు ఆ కాలేజీ కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి చెప్పారు. గత నెల 28న ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో షబానా 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయస్థానాన్ని, 100 మీటర్ల పరుగు పందెంలో తృతీయస్థానం సాధించినట్లు తెలిపారు. షబాన ఈఈఈ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతోంది. అధికారులకు షబనాకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. షభానా ప్రతిభ కనపరచినందుకు ప్రిన్సిపాళ్లు పాండురంగన్‌రవి, శ్రీనివాసులరెడ్డి, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

యూటీఎఫ్‌చే విద్యార్థులకు స్టడీ మెటీరియల్

నందలూరు, జనవరి.2 :పదో తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్‌ని మంగళవారం యూటీఎఫ్ నాయకులు పంపిణీ చేశారు. నందలూరు హైస్కూలో హెచ్ఎం రమాదేవి, యూటీ ఎఫ్ నాయకులు రౌఫ్‌బాషా, శివవరప్ర సాద్, ప్రేమ్‌కుమార్, రమేష్ మాట్లాడుతూ పుస్తకాలు కావాల్సిన వారు 9908884484 సంప్రదించాలని కోరారు.



రాష్ట్రాభివృద్ధే సీఎం చంద్రబాబు ధ్యేయం

» విప్ మేడా, మాజీ కేంద్ర మంత్రి సాయి

సుండుపల్లె, జనవరి2: రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి, కేంద్ర మాజీ మంత్రి సాయిప్రతాప్ అన్నారు. మంగళవారం జన్మభూమి-మాఊరు ఐదవ విడత కార్యక్రమంలో భాగంగా చిన్నగొల్లపల్లెలో పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేదల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా ప్రజాప్రతినిధులను, అధికారులను ఈ జన్మభూమి కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. మారుమూల మండలమైన సుండుపల్లెకు శాశ్వత తాగునీటి సమస్యను తీర్చేందుకు రోళ్లమడుగు జలాశయం వద్ద పనులు జరుగుతున్నాయని తెలిపారు. మండలానికి 5 కోట్ల 32 లక్షలు ఇప్పటి వరకు ఇన్‌పుట్ సబ్సిడీ అందజేయడం జరిగిందని తెలిపారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్టాల్‌ను వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, చిన్నగొల్లపల్లె సర్పంచ్ వెంకట్రమణనాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి శివారెడ్డి, స్పెషలాఫీసర్ రంగయ్య, తహసీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి, ఈవోపీఆర్‌డీ రామచంద్రారెడ్డి, పీఆర్‌జేఈ ప్రభాకర్‌రాజు, ట్రాన్స్‌కో ఏఈ ఈశ్వర్‌రాజు, ఆర్‌అండ్‌బీ డీఈ, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధే జన్మభూమి లక్ష్యం..

రాజంపేట, జనవరి.2 : ప్రజల అభివృద్ధే జన్మభూమి లక్ష్యమని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం రాజంపేట ఈడిగపాలెంలో ఉన్న ఉర్దూ జూనియర్ కాలేజీలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విప్ మేడా మల్లికార్జునరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి సాయిప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం జన్మభూమి-మాఊరు ప్రవేశపెట్టారన్నారు. వార్డుల వారీగా ప్రజలు వారి సమస్యలను తెలుపుకునేందుకు వారివారి వార్డులలో జన్మభూమి నిర్వహించి సమస్యలు పరిష్కరించడం జరుగుతున్నదన్నారు. అనంతరం గర్భిణులకు, చిన్నారులకు పోషకాహారాన్ని అందించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్ ఆచారి, టీడీపీ జిల్లా మహిళాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, మార్కెట్‌యార్డ్‌చైర్మన్ సురేష్‌రాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగరాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వడ్డె రమణ, వార్డు నాయకుడు అబుబాకర్, టీడీపీ పట్టణాధ్యక్షుడు సంజీవరావు, నాయకులు లక్ష్మీనారాయణ, గుల్జార్‌బాషా, మనబోలు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



సుండుపల్లెలో చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేడా

జన్మభూమి ర్యాలీని ప్రారంభించిన విప్

రాజంపేట, జనవరి.2 : 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం సందర్భంగా ర్యాలీని విప్ మేడా మల్లికార్జునరెడ్డి జెండాఊపి ప్రారంభించారు. ర్యాలీలో ఆర్డీవో వీరబ్రహ్మం, తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.



రాజంపేటలో జన్మభూమి ర్యాలీ ప్రారంభిస్తున్న విప్ మేడా

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

సిద్దవటం, జనవరి.2 : ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని లింగంపల్లె, కడపాయపల్లెల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో బ్రహ్మయ్య మాట్లాడుతూ తల్లీ బిడ్డ ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు కల్పిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపుడుతోందన్నారు. గ్రామాలలో సీసీ రోడ్లు, శ్మశానాలకు ప్రహరీలు, గ్రామాలలో కాలువలు మరికొన్ని సదుపాయాలు కల్పించారన్నారు. గతంలో ప్రజలు వారి వినతులు ఇచ్చేందుకు వ్యయప్రయాసాలు పడి కార్యాలయాలకు వెళ్ళేవారని అయితే జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా స్వయంగా అధికారులకు సమస్యలు విన్నవించవచ్చన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కిట్లు పంఇపణీ చేశారు. ప్రత్యేక అధికారి వెంకటసుబ్బారావు, ఎంపీడీవో జయసింహ, తహశీల్దార్ చంద్రశేకర్‌రెడ్డి, ఎంపీపీ ఆర్.నరసింహారెడ్డిలు ఎంపీటీసీ సభ్యులు నాగమునిరెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మీదేవిలు విస్తరణాధికారి సుధీర్‌కుమార్, ఎంఈవో హేమలత, ఈవోపార్‌డి సోమశేఖర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు పంపిణీ

రాజంపేట రూరల్, జనవరి.2 : మండలంలోని అప్పారాజంపేట, బాదనగడ్డ, బ్రాహ్మణపల్లె గ్రామ పంచాయతీల్లో ఎంపీడీవో వాసుదేవ గుప్త, తహశీల్దార్ నరసింహులు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. మహిళలకు 6లక్షల రూపాయల వడ్డీలేని రుణాలను అప్పారాజంపేటలో మంజూరు చేశారు. అదే విధంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మూడు గ్రామ పంచాయతీల్లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ సురేష్‌రాజు, రాజంపేట మండలాధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు, జెడ్పీటీసీ ఉప్పు రామచంద్ర, సర్పంచ్ ఎలక్ట్రికల్ సుబ్రమణ్యం, డిప్యూటీ తహశీల్దార్ విజయభాస్కర్‌తో పాటు వీఆర్వోలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జన్మభూమితోనే అభివృద్ధి-ఆర్డీఓ

ఒంటిమిట్ట, జనవరి.2 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం అన్నారు. మండలంలోని పెన్నపేరూరు, గొల్లపల్లె పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై సర్పంచ్‌లు స్వర్ణ, నరసింహుల అధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. ఈ గ్రామసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ ముంగిటే పరిశీలించేందుకు జన్మభూమి కార్యక్రమం ప్రవేశపెట్టారని చెప్పారు. అనంతరం ఆయన చంద్రన్న సంక్రాంతి కానుకలను అధికారులతో కలిసి ప్రజలకు పంపిణీ చేశారు. పలు శాఖల అధికారులు ఆయా ప్రాంతాల్లోచేపట్టిన అభివృద్ధి గురించి వివరించారు. తరువాత ప్రజలు వివిద రకాల సమస్యలపై గ్రామసభల్లో దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణయ్య, ఎంపీడీవో వెంకటప్రసాద్, తహశీల్దార్ శిరీష, ఎంపీటీసీ మాబూసుభాన్, రాష్ట్ర కల్లుగీత కార్మిక సంస్థ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి జనార్ధన్‌రెడ్డి,టీడీపీ నాయకులు నరసింహారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుబ్బానాయుడు, నందకిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.



సిద్దవటం సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి బ్రహ్మయ్య



నందలూరు జన్మభూమిలో స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో వీరబ్రహ్మం

పథకాలపై అవగాహన కల్పించాలి

నందలూరు, జనవరి.2 : జన్మభూమి-మాఊరు కార్యక్రమాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఆడపూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ఆర్డీవో ప్రభుత్వ హోమియోపతి వైద్యశిబిరాలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారము స్టాల్స్‌ను పశు వైద్యశిబిరాన్ని పరిశీలించారు. జన్మభూమి కార్యక్రమాల కొరకు మొబైల్ స్టేషనరీ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంపీపీ మేడా పద్మజ, సింగిల్‌విండో అధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడారు. జన్మభూమిలో 60 దరఖాస్తులు అందినట్లు స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంపీడీవో మల్లీశ్వరి, తహశీల్దార్ దార్ల చంద్రశేకర్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శివరామరాజు, ఎద్దల సుబ్బరాయుడు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సమ్మెట శివప్రసాద్, స్థానిక సర్పంచ్ ఎన్.సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సౌజన్య, టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసయ్య, నాయకులు శ్రీనివాసరాజు, మున్వర్‌బాషా పాల్గొన్నారు.

సంక్షిప్తం



ఆర్టీసీ ఈడీకి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

రాజంపేట టౌన్, జనవరి.2 : ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామారావుకు రాజంపేట ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి బీసీ శేఖర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కడపలో ఈడీ రామారావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడం తోపాటు ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను విన్నవించడం జరిగిందన్నారు. అనంతరం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జి.వి.నరసయ్య, రీజనల్ సెక్రటరీ ఆర్.నారాయణ, ప్రసిడెంట్ పి.సి.శేఖర్, జోనల్ సెక్రటరీ ఎన్.ఆర్.శేఖర్, ప్రసిడెంట్ కె.కె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సామూహిక సత్యనారాయణ వ్రతం

రాజంపేట టౌన్, జనవరి.2 : రాజంపేట పట్టణంలోని రామ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో ఈ నెల 4న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తున్నట్లు శ్రీ షిరిడీసాయి సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చెన్నూరు సుధాకర్ ఆచారి తెలిపారు. ముందుగా సాయి బాబా స్వామికి పుష్పాభిషేకం, అనంతరం వ్రతం, సాయంత్రం పల్లకీసేవ, 6గంటలకు సహస్ర దీపార్చన, దీపాలతో శివలింగాకారం కార్యక్రమాలు ఉంటాయన్నారు. విచ్చేసిన వారికి తీర్థప్రసాదాలు అందజేస్తామన్నారు.



విద్యార్థులకు పండ్లు పంపిణీ

రాజంపేట టౌన్, జనవరి.2 : పట్టణంలోని బాలసదన్ విద్యార్థులకు, ఆర్.ఎస్. రోడ్డులో ఉన్న లవింగ్స్‌ఆర్ఫ్స్ అనాథాశ్రమం విద్యార్థులకు మంగళవారం వైసీపీ పట్టణ బీసీ కన్వీనర్ పసుపులేటి సుధాకర్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు రవియాదవ్, దుర్గయ్య, పిచ్చయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా వాలీబాల్ పోటీలు

నందలూరు, జనవరి.2 : స్థానిక స్వర్ణాంధ్ర మదర్‌ల్యాండ్ సంస్థ ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంట్ స్థాయి వాలీబాల్ పోటీలను అట్టహాసంగా మంగళవారం మండల వైసీపీ అధ్యక్షుడు సిద్దవరం గోపిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువులోనే కాకుండా క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. వాలీబాల్ పోటీలలో విజేతలుగా ప్రథమ బహుమతి, జెడ్పీహెచ్ స్కూల్ నందలూరు కైవసం చేలసుకోగా ద్వితీయ బహుమతి మంటపంపల్లె జెడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు బహుమతులను కైవసం చేసుకున్నారు. బుధవారం పార్లమెంట్ స్థాయిలో హైస్కూల్ విద్యార్థినులకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు వేపగుంట శ్యామ్‌రాజ్ తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు దినేష్‌చంద్రనాధ్, నరసింహారెడ్డి, గొబ్బిళ్ళ శ్రీనాధ్, పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, పనతల గంగయ్య, మహబూబ్‌బాషా, శంకర్, భాస్కరయ్య పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న గోపిరెడ్డి

సినిమా గైడ్

రాజంపేట

సమద్ :మళ్లీ రావా
సుదర్శన్ :హల్లో..
పీవై : 2 కంట్రీస్
బీఎస్: ఒక్క క్షణం
ఎన్ఎస్ఆర్: ఎమ్.సి.ఎ (మిడిల్ క్లాస్ అబ్బాయి)

భక్తసంజీవరాయుడికి ప్రత్యేక పూజలు

ఒంటిమిట్ట, జనవరి.2 : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయ క్షేత్రపాలకుడిగా కొలువు దీరి ఉన్న భక్తసంజీవరాయుడికి మంగళవా రం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతన పట్టువస్త్రం, ఇత్తడి కవచ ధారణ, పుష్పమాలలు, తమలపాకులతో అలంకరించి నైవే ద్యం సమర్పించారు .



సంక్షిప్తం



ఆధార్‌సెంటర్ ప్రారంభిస్తున్న దృశ్యం

రాజంపేట ఏపీజీబీలో ఆధార్ కేంద్రం

రాజంపేట టౌన్, జనవరి.2 : పట్టణంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన శాఖలో ఆధార్ సేవా కేంద్రాన్ని చీఫ్ మేనేజర్ కె.వి.గోపినాధ్ ఆధ్వర్యంలో ఆ బ్యాంకు రీజనల్ మేనేజర్ పి.ఓబయ్య మంగళవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికీ ఆధార్ తప్పనిసరి అని, ప్రతి ఒక్కరూ ఆధార్ కలిగి ఉండాలన్నారు. మున్ముందు అన్ని సదుపాయాలకు ఆధార్ అనుసంధానం కనుక తమ బ్యాంకులో ఆధార్ సేవా కేంద్రాలను ప్రారంభించామన్నారు. రాజంపేట రీజనల్ పరిధిలో రైల్వేకోడూరు, రాయచోటి ప్రధాన శాఖల్లో ఆధార్ సేవా కేంద్రాలను ప్రారంభించామన్నారు.ఈ నెల 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు గృహ రుణమేళాను ప్రారంభించి గృహ కొనుగోలుకు, నిర్మాణాలకు, మరమ్మతులకు అతి తక్కువ వడ్డీతో రుణాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన శాఖ అధికారులు రామ్మోహన్, శివకుమార్, జ్యోష్ణ, అనిత తదితర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

7న జిల్లా స్థాయి ముత్యాల ముగ్గుల పోటీలు

రాజంపేట రూరల్, జనవరి 2 : ఈ నెల 7వ తేదీన ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ ఇన్‌చార్జి జబ్బిరెడ్డి వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి 5వేలు, రెండవ బహుమతి 3వేలు, 3వ బహుమతి 2వేలు, ప్రోత్సాహక బహుమతుల కింద ఇద్దరికి 1000 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ముత్యాల ముగ్గు పోటీలు ఇన్‌ఫెంట్ స్కూల్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు 8500615294 అనే నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

నేడు విప్ మేడా రాక

సిద్దవటం, జనవరి.2 : మండల పరిధిలోని మాచుపల్లె జన్మభూమికి బుధవారం ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి హాజరవుతారని మండలాధ్యక్షుడు ఆర్.నరసింహారెడ్డి తెలిపారు. టక్కోలు, మాచుపల్లె గ్రామాలలో జరిగే జన్మభూమికి ఆయన హాజరవుతారని మండలంలోని నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

రమణీయం.. జగదభిరాముడి కల్యాణం





ఒంటిమిట్టలో కోదండరామాలయంలో సీతారాముల కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు, కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఒంటిమిట్ట, జనవరి.2 : పుష్యమాష శుక్ల పౌర్ణమిని పురష్కరించుకుని ఏకశిలానగిరి ఒంటిమిట్టలో మంగళవారం జగదబిరాముడి కల్యాణం రమణీయంగా జరిగింది. టీటీడీ అధికారులు ఆధ్వర్యంలో కోవెల దక్షిణ ప్రాకారంలో ఉదయం 10గంటలకు కల్యాణ క్రతవుఆరంభించారు. శ్రీ సీతారాముల మూర్తులను అందంగా సింగారించి రెండు ప్రత్యేక పీఠాలపై ఆశీనులు చేసి ప్రధాన అర్చకులు వీణారాఘవాచార్యుల, అర్చకులు శ్రావన్‌కుమార్‌లు సంప్రోక్షణ, విశ్వక్సేణ పూజ, వర పూజ నిర్వహించారు. అనంతరం ఉదయం 11.18గంటల సమయంలో మంగళవాయిద్యాలు మోగుతుండగా భక్తుల రామనామ సంకీర్తనలు, వేదమంత్రోచ్చారణల మధ్య అర్చకులు మంగళసూత్రాలు భక్తులకు చూపించి రామయ్యచే సీతాదేవికి మంగళసూత్రాధారణ నిర్వహించారు. అనంతరం తలంబ్రాల కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు పూలు, పండ్లు, జాకెట్లు కండువాలు ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు మహిళలు అధికసంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో లక్ష్మణ్‌నాయక్, ఆలయ పర్యవేక్షకుడు లక్ష్మీనాగరాజు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

రాజంపేట అభివృద్ధికి ఎమ్మెల్యే మేడా కృషి





జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా,ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు అందించిన ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

» మాజీ కేంద్ర మంత్రి సాయిప్రతాప్

వీరబల్లి, జనవరి 2 : రాజంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల అభివృద్ధి కోసం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి అవిరళ కృషి చేస్తున్నారని మాజీ కేంద్ర మంత్రి సాయిప్రతాప్ పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమం మండలంలోని సానిపాయి పంచాయతీలో సర్పంచ్ జనార్ధన్ నాయుడు అధ్యక్షతన టీడీపీ నేత సీతారామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ సౌరువ స్వప్న, ఎంపీడీవో జనార్ధన్‌రావు, తహసీల్దార్ ఎంవీ నారాయణ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు గాలివీటి వీరనాగిరెడ్డి, ఎంపీటీసీ కీర్తిపాటి సుశీల ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను అడిగిందల్లా సీఎం కాదనలేదని ఇప్పటి వరకు రూ.600 కోట్లు పనులు చేయించడం జరిగిందన్నారు. క్రిస్మస్, రంజాన్, సంక్రాంతికి కానుకలను తెలు గుదేశం ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. అనంతరం పింఛన్లు, రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్పులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, అన్నిశాఖల అధికారులు, గ్రామస్తులు, మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు. అంతకు ముందు ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు మంజూరు చేసిన ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే మేడా లబ్ధిదారుడికి అందజేశారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

పుల్లంపేట, జనవరి.2 : విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఈవో రంగనాధయ్య సూచించారు. మండల పరిధిలోని దొండ్లోపల్లె ప్రాధమిక పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో రంగనాధయ్య తనిఖీ చేశారు. గ్రామంలో విద్యార్థులకు భోజనం పెట్టేందుకు ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో సర్పంచ్ పోండ్ల సుబ్రమణ్యం చొరవ తీసుకొని భోజనం చేయించడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేయించారు. అలాగే విద్యార్థులకు రుచికరమైన భోజనంతో పాటు గుడ్డు కూడా ఆయన వేయడంపై ఆయన సర్పంచ్‌ను అభినందించారు. హెచ్‌ఎం శ్రీనివాసులు, సీఆర్‌పీ రాకేష్‌లు పాల్గొన్నారు.



నిరుద్యోగ యువకులకు ఉద్యోగావకాశాలు

నందలూరు, జనవరి.2 : జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ మిషన్ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతలకు శిక్షణతో నిమిత్తం లేకుండా రైజింగ్ స్టార్ మొబైల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ శ్రీసిటి నందు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు డీఆర్‌డీఏ జేఆర్‌పీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 19సంవత్సరాల నుంచి 26 సంవత్సరాలలోపు వయోపరిమితి కలిగి, 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్హత కలిగి ఉండాలన్నారు. విద్యార్హత సర్టిఫికెట్, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డ్ ఒరిజినల్ జిరాక్స్ పాస్‌పోర్ట్ సైజు కలర్ ఫొటోలు వెంట తీసుకొని 5వ తేదీ ఉదయం కడప పట్టణ సమీపంలోని రాజంపేట రోడ్డు జెఎమ్‌జే కాలేజీ వద్దగల టీటీడీసీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వివరాలకు 96767336 623 సంప్రదించాలన్నారు.

గ్రామసేవకుడి మృతి

సిద్దవటం, జనవరి.2 : మండల పరిధిలోని సిద్దవటం టౌన్‌రెవెన్యూ గ్రామ సేవకుడు రామ్‌శెట్టి సుబ్బన్న(70) మృతి చెందారు. కొద్ది రోజుల నుంచి అనారోగ్యంగా ఉన్న ఆయనకు హైదరాబాదులో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆయనకు ప్రభుత్వం నుంచి తక్షణమే దహన సంస్కారాలకు 10వేల రూపాయలు మృతుని భార్య భాగ్యమ్మకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ అందజేశారు. కాగా ఆర్ఐతో పాటు కార్యాలయ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.



భూమిపూజ నిర్వహిస్తున్న బత్యాల

రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి

రైల్వేకోడూరు రూరల్, జనవరి.2 : రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని టీడీపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్‌రాయులు అన్నారు. మండలంలోని అనంతరాజుపేట అరుంధతివాడలో 10లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు పనులకు మంగళవారం టీడీపీ బత్యాల చంగల్‌రాయులు భూమి పూజ చేశారు. 40సంవత్సరాలుగా అరుంధతివాడ సిమెంటు రోడ్డు నోచుకోలేదని ఇన్నేళ్ళకుగానూ బత్యాల చంగల్‌రాయులు చొరవ అరుంధతివాడకు సిమెంటు రోడ్డును వేస్తునట్లు స్థానిక దళితులు, ఎంపీటీసీ సభ్యులు గ్రంధే బాలసుబ్రమణ్యం తదితరులు తెలిపారు. ఉపాధి హామీ పథకం, డీఎంఎఫ్ నిధులతో నిర్వహించే సిమెంటు రోడ్డు పనులు నాణ్యతగా నిర్మించాలని బత్యాల కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుంకేశుల పెంచలమ్మ, రామ్మోహన్, ఉపసర్పంచ్ నార్జాల హేమరాజ్, శోదిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాబుగారూ... పలికించరూ!

ఆంధ్రజ్యోతి, కడప: కడప కరువు గడ్డన కృష్ణమ్మ గలగలా పారింది. ఎన్నడూ లేనంతగా రిజర్వాయర్లలో కృష్ణాజలాలు పుష్కలంగా రావడంతో జిల్లావాసులు పునీతులయ్యారు. గాలేరు-నగిరి, బ్రహ్మంసాగర్ ప్రాజెక్టుల్లో అంతర్భాగమైన రిజర్వాయర్లతో పాటు మైలవరంతో కలిసి 35 టీయంసీల కృష్ణా నీరు ఇప్పటికే నిండి ఉండడం ఎప్పటికీ మరిచిపోలేరు జనం. ఏడాది తరువాత బుధవారం పులివెందుల పార్నపల్లెలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో జిల్లా ప్రగతికి సంబంధించిన హామీల వర్షం కురిపిస్తారని ప్రజానీకం ఆశగా ఎదురుచూస్తున్నారు.

పూర్తికాని సాగునీటి ప్రాజెక్టులు

జిల్లాలో ప్రధానమైన ప్రాజెక్టు గాలేరు-నగిరి, సుజలస్రవంతి. ఈ ప్రాజెక్టు ద్వారా కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో 2.52 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇందులో మొదటిదశ పూర్తి కావడంతో గండికోట రిజర్వాయర్‌కు ఏడాది నీటిని బాగా తీసుకురాగలిగారు. ఇక్కడి నుంచి పైడిపాలెం, చిత్రావతి, మైలవరం, సర్వారాయర్‌సాగర్, వామికొండ ప్రాజెక్టులకు నీరు ఇస్తున్నారు. దీంతో కృష్ణాజలాలను సాగునీటికి ఉపయోగించుకునేందుకు వీలుచిక్కింది. అయితే రెండవ భాగమైన గాలేరు-నగిరి పనులు ఏడెనిమిదేళ్లుగా నిలిచిపోయాయి. రెండవ దశ పనులను కడప జిల్లాలో 7 ప్యాకేజీలుగా చేపట్టారు. ఇందులో మూడో ప్యాకేజీ మాత్రమే పనులు జరుగుతుండగా మిగతావి పురోగతిలో లేవు. ఇటీవలే 1, 2 ప్యాకేజీలకు పనులు చేపట్టేందుకు సవరించిన అంచనా ప్రకారం 980 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. మిగిలిన ప్యాకేజీలు కూడా పూర్తి చేయాలంటే 2700 కోట్లకుపైగా అవుతుందని అంచనా వేస్తున్నారు. గాలేరు-నగిరి పూర్తయితే సర్వారాయర్ సాగర్ దిగువ భాగం నుంచి కడప, రాజంపేట, కోడూరు వరకు జిల్లాలో సాగునీరు, తాగునీరు సాకారం అవుతుంది. ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నది ప్రజల ఆకాంక్ష.

పులివెందుల ప్రాంతంలో నిలిచిపోయిన పనులెన్నో:

పులివెందుల నియోజకవర్గంలో చాలామటుకు సాగునీటి పనులు నిలిచిపోయాయి. పులివెందుల బ్రాంచి కెనాల్ ఆధునికీకరణ ఆగిపోయింది. సూక్ష్మనీటి సేద్యం పనులు పులివెందుల ప్రాంతంలో రూ. 80 కోట్లతో చేపట్టారు. ఈ పనులు 60 శాతం మాత్రమే పూర్తయి ఆగిపోయాయి. చేసిన పనులు శిథిలమయ్యాయి. ఈ పనులకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు దోపిడీకి గురయ్యాయి. పైపులైన్లు శిథిలమయ్యాయి.

లింగాల కుడికాలువ పనులు రూ. 313 కోట్లతో 2006-07 సంవత్సరంలో ప్రారంభించారు. ఇందుకు సంబంధించి 280 కోట్ల మేరకు ఖర్చు చేశారు. ఆ తరువాత పనులు అటకెక్కాయి. ఈ పనులు పూర్తయితే లింగాల కుడికాలువ ఆయకట్టు దారులకు సాగునీటి ప్రయోజనం మరింత సాకారం అవుతుంది. సీవీఆర్ లిఫ్ట్ పనులు కూడా నాణ్యతను ప్రశ్నిస్తున్నాయి. దీనిపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

సర్వారాయర్‌సాగర్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఇంకా రూ. 40 కోట్ల మేరకు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. రివిట్‌మెంట్ కూడా పూర్తి కాలేదు. తూములు పూర్తి కాలేదు. పనులు పూర్తికాకుండానే కొంత నీళ్లు ఇవ్వడం జరిగింది. ఈ పనులు పూర్తయితే 3 టీయంసీల సామర్థ్యంలో నిలిచిన ఈ ప్రాజెక్టులో కనీసం ఒక టీయంసీ నీరైనా ఈ ఏడాది పెట్టుకునేందుకు అవకాశం కలిగి ఉండేది. వామికొండ రిజర్వాయర్‌కు నీరు ఇచ్చినప్పటికీ కాలువ పనులు పూర్తి కాలేదు. ఇంకా 15 కోట్ల మేరకు కాలువ పనులకు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది.

ఝరికోన ప్రాజెక్టు 2009 నాటికే పూర్తయ్యింది. 5 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ రిజర్వాయర్ పూర్తయినప్పటికీ పంట కాలువలు, ప్రధాన కాలువలు కానీ నిర్మించలేదు. రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డిలు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పటి నుంచి ఈ కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తున్నా సర్వేలో దశ దాట లేదు. దీంతో ఈ ప్రాజెక్టు రైతుకు ఇప్పట్లో చేకూర్చే పరిస్థితి కనిపించడం లేదు.

నేడు పులివెందులలో ముఖ్యమంత్రి పర్యటన


నిలిచిపోయిన రెండో దశ గాలేరు-నగిరి కాలువ పనులు

వెలిగల్లు రిజర్వాయర్‌లో నీరు ఉన్నా చెరువులకు నింపడానికి మాత్రమే కొంత ఉపయోగపడ్డాయి కానీ డిస్ట్రిబ్యూటరీ కాలువలు, పంట కాలువలు లేక నేరుగా పొలాలకు నీరిచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తయినా గేటు పెట్టలేదు. గేటు పెట్టని కారణంగా ఇటీవల వర్షానికి వచ్చిన నీరు తూముల్లో ఉన్న మట్టికట్టలను తోసుకుని వెళ్లి పొలాలకు నష్టం కలిగించాయి. కట్ట పనులు పూర్తయినా చిన్న చిన్న పనులు మిగిలి ఉండడంతో ఆశించిన ప్రయోజనం దక్కని పరిస్థితి నెలకొంది.

ఉక్కు కోసం ఎదురుచూపు

జిల్లా ప్రజల ప్రధాన ఆశ, ఆకాంక్ష అయిన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఊగిసలాడుతోంది. రాష్ట్ర విభజన ఒప్పందాల్లో ఈ అంశాన్ని పేర్కొన్నా ఇప్పటి వరకు ఉక్కు ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన రాలేదు. కొన్నిమార్లు వస్తుందని ఆశలు రేపడం, ఆ తరువాత చల్లబడిపోవడంతో ఉక్కుపై సందేహాలు తప్పడం లేదు. ముఖ్యమంత్రితో పాటు అధికార పార్టీ నాయకులు, మంత్రులు పలుసార్లు ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అయినా కార్యరూపం దాల్చలేదు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటైతే ప్రత్యక్షం, పరోక్షంగా లక్ష మందికి జిల్లాలో ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉంటుంది.

కడప సమీపంలోని కొప్పర్తి పంచాయతీలో 6700 ఎకరాలతో ఏర్పాటైన మెగా ఇండస్ట్రీల్ పారిశ్రామిక వాడ నిరుపయోగంగా ఉంది. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే కడప నగర అభివృద్ధితో పాటు జిల్లాలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

పులివెందుల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ పశు పరిశోధనాకేంద్రం మౌలిక వసతులు లేక పరిశోధనలకు నోచుకోవడం లేదు. పులివెందుల సమీపంలో 280 కోట్లతో నిర్మించిన ఈ అంతర్జాతీయ స్థాయి పశుపరిశోధనా కేంద్రంలో వసతులు కల్పిస్తే విదేశీ సంస్థలు సైతం పరిశోధనలు చేపట్టేందుకు ముందుకు రానున్నారు.


సభాప్రాంగణంలో ఏర్పాటు చేసిన కటౌట్

రైతుకు గిట్టుబాటు ఏదీ?

జిల్లాలో ఈ ఏడాది కొంత మేరకు పంటలు ఆశాజనకంగా కనిపించాయి. అయితే ధాన్యానికి గిట్టుబాటు లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. బుడ్డశనగ గతంలో ఇంకా 7500 రూపాయలు ధర పలికితే ఈ ఏడాది 4500 మాత్రమే ధర పలుకుతోంది. దీంతో రైతులు గిట్టుబాటు లేక బుడ్డశనగ ధాన్యాన్ని నిల్వ ఉంచుకున్నారు. వేరుశనగ మద్దతు ధర పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తున్నామని చెబుతున్నా రైతు పండించిన వేరుశనగ పంటకు అక్కడ తీసుకోవడానికి ససేమిరా అంటున్నారు. మద్దతు కేంద్రాల్లో వేరుశనగ కాయల్లో ఔటన్ 70 శాతం ఉంటేనే తీసుకోనున్నారు. అంతేగాకుండా నవంబర్, అక్టోబర్‌ల్లో వచ్చిన కాయలను మాత్రమే తీసుకోవడం జరుగుతోంది. అంతకు ముందు జూన్, జులై మాసాల్లో పండించిన వేరుశనగ తీసుకోవడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పలు రకాల సమస్యలను ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో పరిష్కరించాలన్నది జిల్లా వాసుల ఆకాంక్ష. మరి ముఖ్యమంత్రి జిల్లాపై ఏ మేరకు కరుణ చూపుతారో వేచి చూద్దాం.

రెండు చోట్ల మినహా...

సజావుగా తొలిరోజు జన్మభూమి

- ప్రొద్దుటూరులో నిలదీత..
- గిడ్డంగివారిపల్లెలో బహిష్కరణ
- సక్రమంగా జన్మభూమి విధులు నిర్వహించాలన్న కలెక్టర్

కడప, సెవెన్‌రోడ్స్ జనవరి 2: తొలిరోజు జన్మభూమి జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. పులివెందుల నియోజకవర్గం వేంపల్లె మండలంలోని గిడ్డంగివారిపల్లెలో గ్రామస్తులు జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించారు. అధికారులు గ్రామ పొలిమేరలోకి రాగానే గ్రామస్తులు వారిని అడ్డుకున్నారు. ఒక్క సమస్య కూడా పరిష్కారం కానప్పుడు ఈ గ్రామ సభలు ఎందుకంటూ నిలదీశారు. అయితే జన్మభూమి నిర్వహించడం తమ విధి అని అధికారులు చెప్పడంతో మీరే చేసుకోండంటూ గ్రామస్తులు జన్మభూమిని బహిష్కరించారు. ప్రొద్దుటూరు పట్టణంలోని ఒకటో వార్డు పరిధిలోని బొల్లవరంలో నిర్వహించిన జన్మభూమి సభలో... స్థానికులు సమస్యలు తెలుసుకొని కూడా పరిష్కరించనప్పుడు ఈ సభలు ఎందుకు నిర్వహిస్తున్నారంటూ అధికారులను నిలదీశారు. ఎస్సీల గృహాలకు ఉచితంగా కరెంట్ ఇస్తామని చెప్పి వేలకు వేలు బిల్లులు వేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికి పలుమార్లు జన్మభూమిలో రేషన్‌కార్డులు, మరుగుదొడ్లు, ఇంటిస్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నా మంజూరు చేయలేదని అధికారులను నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, అధికారులు సర్దిచెప్పారు.

జన్మభూమిలో పాల్గొన్న మంత్రి ఆది, విప్‌లు మేడా, రామసుబ్బారెడ్డి

మార్కెటింగ్‌శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గంలోని దేవగుడి గ్రామంలో నిర్వహించిన జన్మభూమిలో పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మంచి వేదిక జన్మభూమి అని చెప్పారు. రాజంపేటలో ఆర్డీవో కార్యాలయం నుంచి నిర్వహించిన ర్యాలీలో ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి పాల్గొని అనంతరం జన్మభూమి సభలో మాట్లాడారు. కాగా శాసన మండలి విప్ పి.రామసుబ్బారెడ్డి, పెద్దముడియం మండలం కొండసుంకేసులలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును కూడా పరిశీలించేందుకు జన్మభూమి మంచి వేదికన్నారు.

బద్వేలు శాసనసభ్యుడు జయరాములు పోరుమామిళ్ళ మండలంలో నిర్వహించిన జన్మభూమిలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కడప నగరంలోని 41వ డివిజన్‌లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ నౌమాన్ పాల్గొన్నారు. ఆయనతోపాటు టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి (వాసు) పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే జన్మభూమి అని చెప్పారు. అనంతరం టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.హరిప్రసాద్, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి , కృష్ణమూర్తి, ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు పీరయ్యలు హిజ్రాలకు రేషన్‌కార్డులు అందజేశారు. చెన్నూరులో నిర్వహించిన జన్మభూమిలో కలెక్టర్ బాబూరావునాయుడు పాల్గొన్నారు. జన్మభూమిని ఆషామాషీగా తీసుకోకూడదని, నిబద్ధతతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. రాయచోటి పట్టణంలో పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి టీడీపీ నేత సుగవాసి ప్రసాద్‌బాబులు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో పరిశీలకుడు ప్రకాశ్‌నాయుడితోపాటు నియోజకవర్గం ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథనాయుడు, పార్టీనేత కట్టా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం అవసరం


అవగాహన కల్పిస్తున్న అబ్దుల్‌రహీం

రాజంపేట రూరల్, జనవరి 2: విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం అవసరమని డాక్టర్ షేక్ రఫీమహ్మద్ అన్నారు. రాజంపేట మండల పరిధిలోని స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం అతిథి ప్రొఫెసర్‌చే విద్యార్థులకు విద్యాబోధన అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాగోహతి ఐఐటీ ప్రొఫెషర్ డాక్టర్ షేక్ రఫీమహ్మద్, హాజరై ఈసీఈ విద్యార్థులకు వీఎల్‌ఎస్ఐ సిగ్నల్‌ప్రాసింగ్ అనే అంశంపై ప్రత్యేక పాఠ్యాంశాన్ని అందజేశారు. బీటెక్ అయిపోయిన తరువాత ఉద్యోగాలు సాధించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు ఈ రంగంలో ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, ప్రొఫిసర్ అబ్దుల్‌రహీం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కడప క్రీడ.. నీలి నీడ...

● సీఎం గారూ.. కాస్త దృష్టి సారించండి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే ఆశయంతో సీఎం చంద్రబాబు రాష్ట్రంలో జాతీయ క్రీడలను నిర్వహించి రాష్ట్రం పేరును దశదిశలా వ్యాపింపచేశారు. ప్రతి జిల్లాలో గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభ గల క్రీడాకారులను వెలికితీసి ఒలింపిక్స్‌కు క్రీడాకారులను పంపాలనే లక్ష్యం ఉన్నా.. జిల్లాను క్రీడల హబ్‌గా తయారు చేయడంలో రాష్ట్రం, జిల్లాలోని యంత్రాంగం పనితీరు పట్ల కడప క్రీడ.. నీలి నీడగా మారింది.



డీఎస్‌ఏ ముఖ ద్వారం

కడప స్పోర్ట్స్, జనవరి 2 : జిల్లాను క్రీడా హబ్‌గా, జిల్లా నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయడానికి పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క నాయకుడు, ప్రతి ఒక్క సమావేశంలో చెబుతున్నప్పటికీ కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందే తప్ప ఆచరణలో చేసింది శూన్యం.

క్రీడా పాఠశాలపై నిలువెల్లా నిర్లక్ష్యం

రాష్ట్ర విభజన తరువాత రాష్ట్రంలోని ఏకైక క్రీడా పాఠశాలపై నిలువెల్లా నిర్లక్ష్యం కనిపిస్తోంది. ముఖ్యంగా పాఠశాలలో ఇప్పటి వరకు రన్నింగ్ ట్రాక్ (ఈ ఏడాది మొదలు) పూర్తి కాకపోవడంతో గతంలో జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన అథ్లెటిక్స్ ఈ క్రీడా సంవత్సరంలో మరుగున పడిపోయారు. పాఠశాలలో ప్రతి తరగతి గదికి 40 మంది విద్యార్థుల చొప్పున దాదాపు 360 మంది విద్యార్థులు ఉండవలసి ఉండగా దాదాపు 250 మంది విద్యార్థులు పాఠశాలలో క్రీడలతో పాటు విద్యనభ్యసిస్తున్నారు. మిగిలిన వంద మంది సీట్లు గత కొన్ని సంవత్సరాల నుంచి ఖాళీగా మిగిలిపోయాయి. వీటిని రాష్ట్రంలోని ప్రతిభ గల క్రీడాకారుల నుంచి భర్తీ చేస్తామన్నప్పటికీ ఈ ఊసే ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యంగా పాఠశాలలో విద్యార్థులు ఉంటున్న హాస్టల్ చాలా దీనస్థితిలో ఉన్నాయి. విద్యార్థులకు సరిపడు రూములు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై స్వయానా శాప్ ఎండీ జూలై మాసంలో జిల్లాలో పర్యటించిన సమయంలో పాఠశాలకు రెండు వేర్వేరు బాలబాలికలకు హాస్టల్ భవనాలను నిర్మిస్తామని చెప్పారు. పాఠశాలలో రూ.మూడు కోట్లతో ఇండోర్ స్పోర్ట్స్ హాలు, గ్రీన్ ఫుట్‌బాల్ కోర్టు, హాకీ కోర్టు, ప్రహరీ తదితరాల మాటలు ఇప్పటికీ గాలిమాటలుగానే మిగిలాయి.

పాఠశాల నిర్వహణ విషయానికొస్తే పాఠశాల ప్రారంభంలో ఉన్న నిర్వహణ గత మూడు సంవత్సరాల నుంచి పూర్తిగా భిన్నంగా మారింది. పాఠశాల ప్రారంభం నుంచి 8 ఏళ్ల వరకు దినదినాభివృద్ధి చెందినప్పటికీ గత మూడేళ్ల నుంచి తిరోగమనంలో పయనిస్తోంది. ఇప్పటికైనా సమర్థవంతమైన అధికారిని క్రీడా పాఠశాల ప్రత్యేక అధికారిగా నియమించి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాల్సిన బాధ్యతను అందరూ తీసుకోవాలని కోరుకుంటున్నారు.

క్రీడల అభివృద్ధికి సవాలక్ష ఆటంకాలు

జిల్లాలో క్రీడల అభివృద్ధి సంస్థ, డీఎస్ఏ మున్సిపల్ మైదానంలో వర్షం వస్తే నీళ్లు ఎండిపోవడం తప్ప బయటికి పోయే దారి లేక వర్షం వచ్చిన ప్రతిసారి అవుట్‌డోర్, ఇన్ డోర్‌లో క్రీడల నిర్వహణకు ఆటంకం కలుగుతోంది. దీనిని నివారించేందుకు రూ.2 కోట్లు కేటాయించి, దాని నిర్మాణాన్ని ఆప్టేకు కేటాయించినా దానికి సంబంధించి ఇంత వరకు ఎటువంటి బ్లూప్రింట్ తయారు కాలేదు. శాప్ ఎండీ గత జూలై మాసంలో పర్యటించిన సమయంలో అక్టోబరు చివరి కల్లా స్విమ్మింగ్ పూల్‌ను పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటికీ పూర్తిగా పని కాకపోవడంతో పాటు పనిని కాంట్రాక్టర్ నిలుపుదల చేశారు. ఇప్పటికి 60 నుంచి 70 శాతం పని పూర్తయినప్పటికీ ఒక్క రూపాయి కూడా బిల్లు అందకపోవడంతో నిలుపుదల చేసినట్లు సమాచారం.

జిల్లాకు ఇప్పటి వరకు జమ్మలమడుగు, వేంపల్లె, ప్రొద్దుటూరు, రాయచోటిలలో మొదటి విడతలో క్రీడా వికాస కేంద్రాలను నిర్మించాలని తలచినా రెండింటికీ స్థల సేకరణ చేయలేకపోయారు. అయితే జిల్లాకు మరో నాలుగు క్రీడా వికాస కేంద్రాలను కడప, మైదుకూరు, కమలాపురం, బద్వేలు నియోజకవర్గాలకు కేటాయించారు. వీటి పని ఎప్పుడు మొదలవుతుందో కూడా తెలియని పరిస్థితుల్లో ఉంది. డ్వామాతో కలిసి జిల్లాలోని ప్లే ఫీల్డ్ అభివృద్ధికి ప్రణాళిక నిర్వహించినప్పటికీ దాదాపు 200కు పైగా గుర్తించి కేవలం ఒక్కటంటే ఒక్కటి దువ్వూరులోని కేజీబీవీలో పూర్తి చేశారు. ఇది కూడా మంత్రి లోకేష్ పర్యటన సందర్భంగా పూర్తి చేశారు.

జిల్లాలో రాజంపేట నియోజకవర్గంలో ఇండోర్ స్టేడియం స్వయాన ముఖ్యమంత్రి చేత ప్రారంభమైనప్పటికీ దానిని పూర్తి స్థాయిలో డీఎస్ఏకి హ్యాండోవర్ చేయకపోవడంతో దాని నిర్వహణ బాధ్యతలు పూర్తిగా ఎవరు చూస్తున్నారో తెలియదు. దీంతో పూర్తి చేసిన క్రీడా మైదానాలు సైతం అధికారుల నిర్లక్ష్యంతో క్రీడల అభివృద్ధికి ఆటంకాలుగా మారుతున్నాయి. కోడూరు సమీపంలోని స్టేడియం కొంత మాత్రం పూర్తయి నిలిచిపోయింది.



క్రీడా పాఠశాల ముఖద్వారం

క్రీడా సంఘాల సమన్వయ లోపం..

రాష్ట్రంలో, జిల్లాలో క్రీడా సంఘాలు సమన్వయం లేకపోవడంతో క్రీడాకారుల అభివృద్ధికి శాపంగా మారుతోంది. ముఖ్యంగా రాష్ట్రంలో ఒలింపిక్ సంఘాల్లో ఏ సంఘానికి గుర్తింపు ఉందో, ఏ సంఘానికి లేదో తెలియక జిల్లా వాసులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. దీనికి తోడు ప్రతి క్రీడకు సంబంధించి ఏవో కొన్ని సంఘాలు తప్ప అన్ని క్రీడా సంఘాలుగా ఏర్పడి క్రీడాకారుల అభివృద్ధికి తోడ్పడకుండా సంఘాల అభివృద్ధికి, వారి గుర్తింపునకు తాపత్రయపడుతున్నాయి. దీంతో క్రీడాకారులకు సహకారం చేద్దామనుకున్న దాతలున్నప్పటికీ ఎవరికి చేయాలో తెలియడం లేదు. ఫలితంగా క్రీడాకారులకు అవకాశాలు అందడం లేదు.

పర్వాలేదనిపిస్తున్న పాఠశాల క్రీడాకారులు

విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాల క్రీడలు కాస్త ఊరటనిస్తున్నాయి. అటు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలు విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు విద్యాశాఖ తరపున అభినందనలు, బహుమతులు ప్రదానం చేస్తూ వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో క్రీడల అభివృద్ధికి తోడ్పడుతోంది. జిల్లాలో క్రీడల అభివృద్ధికి, క్రీడా పాఠశాలపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించాలని క్రీడాకారులు, క్రీడా ప్రేమికులు కోరుకుంటున్నారు.





క్రీడల ఆటంకాలకు నిదర్శనం ఇవే...

పులివెందుల పసుపుమయం

- **జన్మభూమి గ్రామసభకు హాజరు కానున్న సీఎం**
- **ఏర్పాట్లను పరిశీలిస్తున్న సతీష్‌రెడ్డి, కలెక్టర్**
- **సీబీఆర్ ప్రాజెక్టు జాతికి అంకితం**

పులివెందుల, పులివెందుల టౌన్, జనవరి 2: పులివెందులలో ఎటుచూసినా పచ్చని తోరణాలు, ఫ్లెక్సీలతో పసుపుమయమైంది. బుధవారం స్థానిక ధ్యాన్‌చాంద్ క్రీడా మైదానంలో నిర్వహించనున్న జన్మభూమి గ్రామసభకు సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభ కూడా ఏర్పాటు చేయనున్నారు. సభకు పెద్దఎత్తున అభిమానులు, నేతలు, ప్రజలు తరలివస్తారని టీడీపీ శ్రేణులు భావిస్తున్నారు. ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు, శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి పర్యవేక్షించారు. ప్రతిపక్షనేత వైఎస్ జగన్ ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో టీడీపీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించారు. భద్రత విషయానికి వస్తే కర్నూలు రేంజ్ డీఐజీ శ్రీనివాసులు కూడా ఇక్కడి ఏర్పాట్లను పరిశీలించి వెళ్లారు. ఆయనతో పాటు జిల్లా ఎస్పీ బాబూజీ, పులివెందుల ఏఎస్పీ కృష్ణారావు పలుమార్లు సభాస్థలాన్ని పరిశీలించారు. సీఎం వస్తున్న సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. దాదాపు 1000 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

సీఎం కార్యక్రమం ఇలా...

ముఖ్యమంత్రి ఉదయం 10 గంటలకు అమరావతి నుంచి రోడ్డుమార్గాన గన్నవరం ఎయిర్‌పోర్టు చేరుకుంటారు. 11:10 గంటలకు కడప ఎయిర్‌పోర్టులో దిగనున్నారు. అక్కడి నుంచి 11:15కు హెలికాఫ్టర్ ద్వారా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు బయలుదేరి వెళ్తారు. 12 గంటలకు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను జాతికి అంకితం చేస్తూ పైలాన్‌ను ప్రారంభిస్తారు. 1 గంటకు గండికోట రిజర్వాయర్‌కు రోడ్డుమార్గాన వెళ్లనున్నారు. అక్కడి నుంచి తిరిగి వచ్చి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి 2 గంటలకు గ్రామసభ సభా స్థలికి చేరుకుంటారు. 2:30గంటల నుంచి 4:30గంటలకు జన్మభూమి-మాఊరులో పాల్గొంటారు. అనంతరం హెలిప్యాడ్‌కు చేరుకుని కడపకు బయలుదేరి వెళ్లనున్నారు. అక్కడి నుంచి మళ్లీ ఆయన విమానంలో బయలుదేరి వెళ్తారు.

సభా స్థలాన్ని పరిశీలించిన వాసు, బీటెక్ రవి

సీఎం జన్మభూమి- మాఊరు గ్రామసభకు వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికను, సభాస్థలాన్ని ఎమ్మెల్సీ బీటెక్ రవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలు పరిశీలించారు. మంగళవారం సాయంత్రం వీరు ధ్యాన్‌చాంద్ క్రీడామైదానానికి వచ్చారు. ఇంకా సాగుతున్న వేదికపైన, వేదిక ముందు, ప్రజల కోసం చేస్తున్న ఏర్పాట్లను వీరు పరిశీలించారు. అక్కడున్న పోలీసు అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో టీడీపీ శిక్షణా శిబిర రాయలసీమ డైరెక్టర్ రామగోపాల్‌రెడ్డి, ఆర్డీఓ నాగన్న, జమ్మలమడుగు డీఎస్పీ కన్నన్, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.









సిద్ధమైన సీఎం సభాస్థలి, సభా స్థలాన్ని పరిశీలిస్తున్న బీటెక్ రవి, వాసు, పులివెందుల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, సీఎం గ్రామసభకు బందోబస్తు నిర్వహించేందుకు వచ్చిన సీఐలు

వ్యవసాయం

మెలకువలతోనే అధిక దిగుబడులు

సస్యరక్షణ చేపట్టు.. దిగుబడికి అదే ఆయువు పట్టు



చిన్నమండెం, జనవరి 2: విత్తనశుద్ధి, నారు పెంపకంలో జాగ్రతలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని రాయచోటి ఏడీఏ సావిత్రి, చిన్నమండెం వ్యవసాయాధికారి నాగమణిలు చెబుతున్నారు. ఆ వివరాలు ఇలా ...

నారుమడి తయారీ

నారుమడి 10-12 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దుక్కి చేయాలి. తద్వారా కలుపు క్రిమికీటకాలు గుడ్లు, లార్వాలను నిర్మూలించవచ్చు. గట్లపై కలుపు మొక్కలు గడ్డి లేకుండా చేసుకోవాలి. ఆఖరి దమ్ములో 5 సెంట్ల నారుమడికి 2 కిలోల నత్రజని (విత్తనాలు విత్తక ముందు ఒక కిలో, విత్తిన 14 రోజులకు ఒక కిలో), ఒక కిలో భాస్వరం, ఒక కిలో పొటాష్ దుక్కిలో వేస్తే నారు బలంగా వస్తుంది. చలి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భాస్వరం రెట్టింపు వేసుకోవాలి. మొలక కట్టిన విత్తనాన్ని సెంటుకు 5 కిలోల చొప్పున చల్లుకోవాలి. మడిలో నీరు పెట్టడానికి, తీయడానికి కాలువలు ఉండాలి.

విత్తనాల ఎంపిక... శుద్ధి

రబీ సీజన్‌లో ఎక్కువగా బి.బి.టి 5204 ఎన్.డి.ఎల్.ఆర్ 7, ఎన్.డి.ఎల్.ఆర్ 8 రకం వరి సాగు చేయాలి. ఈ రకాలు సుడి, అగ్గితెగులు తట్టుకొని అధిక దిగుబడులు ఇస్తాయి. విత్తనాల ఎంపిక తర్వాత విత్తన శుద్ధి చేయాలి. విత్తనాన్ని ఒక రోజు నీటిలో నానబెట్టి మరుసటి రోజు మడికట్టాలి. నాన బెట్టేటప్పుడే కిలో విత్తనానికి మూడు గ్రాముల కార్బండిజమ్ కలిపి ఉంచితే విత్తన శుద్ధి అవుతుంది.

నారు పెంపకం

మండె కట్టిన విత్తనం రెండు అంగుళాల నీరు నిల్వ ఉంచి సమానం గా చల్లాలి. ఒక రోజు తర్వాత మడిలో నీటిని తీసేయాలి. రెండు రోజుల పాటు ఆరబెట్టి, మొలకలు మునగకుండా నీరు పెడుతూ తీసి వేస్తుండాలి. దీని వల్ల మడిలో తేమ ఉండి మొలక త్వరగా నాటుకుని కలుపు బాగా తగ్గుతుంది. ఉదయం నారు మడిలో నీటని తీసివేసి కొత్త నీటిని పెట్టాలి. జింక్‌లోపం అనిపిస్తే లీటరు నీటికి రెండుగ్రాముల జింక్‌సల్ఫేట్ కలిపి పిచికారి చేసినట్లయితే ఈ లోపం నివారించవచ్చు. నారు విత్తిన పది రోజులకు కార్బోఫ్యూరాన్ 3జి గులికలు సెంటు నారుమడికి 160 గ్రాముల చొప్పున వేయాలి, లేదా మోనో క్రోటోపాస్ లీటరు నీటికి 1.6 మిల్లీలు, లేదా క్లోరిపైరిపాస్ లీటరు నీటికి 2 మిల్లీల చొప్పున కలిపి 10 నుంచి 17 రోజుల మధ్య పిచికారి చేయాలి.

నాట్లలో జాగ్రత్తలు

నాట్ల సమయంలో నారుకట్టలను గట్లపై వేయకుండా నీటిలోనే ఉంచాలి. దీనివల్ల నాటిన తర్వాత తేలికగా నిలదొక్కుకునే శక్తి కలిగి ఉంటాయి. నారు కట్టల వేర్లను క్లోరిపైరిపాస్ ద్రావనంలో ముంచి నాటాలి. 200 లీటర్లకు 200 మిల్లీ లీటర్ల క్లోరిపైరిఫాస్, రెండు కిలోల యూరియా కలిపిన ద్రావణంలో మూడు గంటల పాటు నారు ముంచి నాటితే చీడపీడల సమస్య ఉండదు.

పురుగుల నివారణ

- కాండం తొలిచే పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మిల్లీలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ఆకుముడత నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మిల్లీలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా ఎసిపేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- లద్దెపురుగు నివారణకు మోనోక్రోటో ఫాస్ 1.6 మిల్లీలు లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మిల్లీలు లీటరు డైక్లోరోవాన్ 1 మిల్లీ లీటరు నీటికి కలిపి సాయంత్రం వేళల్లో పిచికారీ చేయాలి.
- సుడిదోమ నివారణకు ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ. బాటలు వదలాలి. బుప్రోపేజిన్ ఒక మిల్లీ లేదా ఇలోఫెన్ ఫాక్స్ 2 మిల్లీ లేదా ఎసిపేట్ 105 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

చామంతితో లాభాల పరిమళం

- పంటమార్పిడితో రెట్టింపు రాబడి
- 23 ఎకరాల్లో తొమ్మిది రకాల చామంతిపూల సాగు
- 138 టన్నుల పూల దిగుబడి
- ఏడాదిలో రూ.70 లక్షల రాబడి



చామంతి పూలను కోస్తున్న కూలీలు

కడప, ఐటిఐసర్కిల్, జనవరి 2: పుడమిని నమ్ముకున్న రైతు కష్టాల నుంచి గట్టెక్కాలంటే ప్రత్యామ్నాయమే శరణ్యం.. సరిగ్గా ఇదే పని చేశాడు జిల్లాలోని పెండ్లిమర్రి మండలం గంగులయ్యగారిపల్లెకు చెందిన పాటు రామారావు యాదవ్. తక్కువ పెట్టుబడి.. అధిక రాబడి.. ఏడాదంతా దిగుబడి ఇచ్చే పూల సాగు ఆరంభించాడు. ఇన్నాళ్లు చవి చూసిన నష్టాల నుంచి గట్టెక్కాడు.. లాభాల బాట పట్టాడు. జిల్లాలో రైతులు సాధారణ పంటలైన వరి, వేరుశనగ, పత్తి సాగు చేసి ఆర్థికంగా కష్టాలపాలవుతున్నారు. అందుకే పెండ్లిమర్రి మండలం గంగులయ్యగారిపల్లెకు చెందిన పాటు రామారావు అనే రైతు వీటికి స్వస్తి చెప్పి వినూత్నంగా తన ఊరిలోని 3 ఎకరాల సొంత పొలంలోనూ.. సిద్దవటం మండలం భాకరాపేటలో 20 ఎకరాలు లీజుకు తీసుకొని తక్కువ పెట్టుబడులతో తొమ్మిది రకాల చామంతి పూలను సాగు చేస్తూ ఏడాదికి రూ.70 లక్షలు రాబడి తీస్తూ.. రెట్టింపు లాభాలు గడిస్తున్నాడు. పూలసాగుపై ఆయన మాటల్లో..





కోత కోసి కుప్పగా పోసిన ఎల్లో చామంతి, (ఇన్‌సెట్లో) రైతు రామారావు

మాది పెండ్లిమర్రి మండలం గంగులయ్యగారిపల్లి. చిన్నప్పటి నుంచి వ్యవసాయం అంటే నాకు చాలా ఇష్టం. చదివింది ఎనిమిదో తరగతి. చిన్నప్పటి నుంచి వ్యవసాయం మీద ఉన్న మక్కువతో చదువుల మీద అంతగా ఆసక్తి చూపేవాన్ని కాదు. పూల సాగు మీద ఉన్న మక్కువతో సొంత గ్రామంలోని 3 ఎకరాల్లో చామంతి పూల సాగు చేశాను. ఎకరా విస్తీర్ణంలో సాగుకు రూ.1.50 లక్ష ఖర్చు అవుతుంది. ఎకరా విస్తీర్ణంలో 6 టన్నులు పూల దిగుబడి వచ్చింది. దీంతో నాణ్యమైన పూల దిగుబడి రావడంతో టన్ను రూ.50 వేల చొప్పున 3 ఎకరాల్లో కలిపి రూ.9 లక్షలు రాబడి వచ్చింది. అధిక రాబడే లక్ష్యంగా పెట్టుకున్నాను. ఇందుకోసం తక్కువ తేమ శాతం గల భాకరాపేటను ఎన్నుకున్నాను. ఇక్కడ నీటి సదుపాయం పుష్కలంగా ఉండటంతో పాటు పూల సాగుకు నేలలు బాగా సహకరిస్తున్నాయి. రైతులకు ఎకరాకు రూ.18 వేల చొప్పున ఏడాదికి లీజు చెల్లిస్తూ 20 ఎకరాలు తీసుకున్నాను. రాజమండ్రి, మదనపల్లి, రాయకోట ప్రాంతాల నుంచి నాటు చామంతి, పేపర్ వైట్, పేపర్ ఎల్లో, బులేట్ ఎల్లో, బులేట్ వైట్, క్రీమ్, మ్యారీగోల్డ్, రేడ్, చాందినీ వంటి రకాల పూలనారును తెచ్చి సాగు చేశాను.

నాణ్యత రాబడికి గీటురాయి

చక్కటి యాజమాన్య పద్ధతులను పాటించి నాణ్యమైన పూలను సాగు చేస్తే అదే రాబడికి గీటురాయిగా నిలుస్తోంది. మార్కెట్‌లో నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు చామంతి మంచి డిమాండ్ ఉంటుంది. ఎకరాకు 6 టన్నుల దిగుబడి వస్తుంది. నాణ్యమైన పూలకు మార్కెట్‌లో కేజీకీ రూ.50 నుంచి 70 వరకు ఉంటుంది. మార్కెట్‌లో ధరలు నిలకడగా ఉంటే కేజీ రూ. 50 చొప్పున అమ్ముకున్న టన్నుకు రూ.50 వేలు వస్తుంది. ఎకరాల్లో వచ్చే 6 టన్నులకు రూ.3 లక్షలు వస్తుంది. 23 ఎకరాల్లో 138 టన్నుల పూల దిగుబడితో రూ.70 లక్షలు రాబడి వస్తుంది.



రేడియోలో నేడు

- ఆకాశవాణిలో వ్యవసాయ కార్యక్రమాలు
- ఉదయం 6.30 గంటల నుంచి 6.45 గంటల వరకు పొలం కబుర్లు
- మధ్యాహ్నం 1.10 నుంచి 1.20 గంటల మధ్య పసిడి పంటలు కార్యక్రమం

మార్కెట్ ధరలు (కడప)

సరుకు	కనిష్ఠం	గరిష్ఠ	సరాసరి
	(క్వింటా ధర రూపాయల్లో)		
పసుపు (కొమ్మురకం)	7010	7260	7260
పసుపు (గడ్డరకం)	2501	5900	4919
వేరుశనగ	2169	3886	2656



చంద్రన్న కానుకలకు తరలిన లబ్ధిదారులు

రైల్వేకోడూరు, జనవరి2: మండలంలో చంద్రన్న సంక్రాంతి కానకలు చౌకదుకాణాల వద్ద మంగళవారం ప్రజలకు పంపిణీ ప్రశాంతంగా జరిగింది. చంద్రన్న సంక్రాంతి కానుకలు తీసుకోవడానికి జనం బారులుతీరడంతో తహశీల్దారు చెండ్రాయుడు, ఉపతహశీల్దారు మోహన్‌క్రిష్ణ, వీఆర్వోలు, సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు.



సంక్షిప్తం



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దొండ్లోపల్లె యువకులు

క్రీడామైదానం ఏర్పాటు చేయాలంటూ వినతి

పుల్లంపేట, జనవరి.2 : మండల పరిధిలోని దొండ్లోపల్లెలో క్రీడామైదానం ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన యువకులు తెలు గుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి కావేటి వెంకటసుబ్బయ్యల ఆధ్వర్యంలో తహశీల్దార్ గౌరీశంకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆమేరకు వారు మంగళవారం తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో క్రీడామైదానం లేక మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కనకదుర్గమ్మ గుడి వద్దకు వెళ్ళాల్సి వస్తోందని గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 50లో ప్రభుత్వ భూమి ఉందని, ఆ స్థలాన్ని క్రీడామైదానానికి కేటాయించాలని వారు తహశీల్దార్‌కు విన్నవించారు. తాను స్వయంగా స్థలాన్ని పరిశీలించి తప్పక మంజూరు చేస్తాన ని తహశీల్దార్ వారికి సూచించారు.



జగన్‌తో కలిసి ప్రజాసంకల్ప పాదయాత్ర చేస్తున్న నేతలు

జగన్‌ను కలిసిన చిట్వేలి నేతలు

చిట్వేలి, జనవరి.2 : మదనపల్లె నియోజకవర్గం చిన్న తిప్పన సముద్రం గ్రామం వద్ద ప్రతిపక్ష నేత జగన్‌ను చిట్వేలి వైసీపీ నేతలు కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాసంకల్పయాత్ర 50వ రోజుకు చేరుకున్న సందర్భంగా వైఎస్ జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారు పాదయాత్రలో పాల్గొన్నట్లు వెంకటరమణ తెలిపారు. వైసీపీ కడప జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చొప్పా రమణారెడ్డిలతో కలిసి జ పాదయాత్రలో పాల్గొన్నట్లు వెంకటరమణ తెలిపారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి



కోడూరులో ఉపాధి కార్డులు పంపిణీ చేస్తున్న కస్తూరి, కట్టా

రైల్వేకోడూరు రూరల్, జనవరి.2 : క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేసేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్‌రాయులు అన్నారు. మంగళవారం మండలంలోని వి.వి. కండ్రిక గ్రామంలో ఎంపీడీవో ఎ.వి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి బత్యాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అదే విధంగా తిమ్మిశెట్టిపల్లె గ్రామంలో తహశీల్దార్ చండ్రాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి టీడీపీ ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాధనాయుడు, తెలుగుయువత నాయకుడు కట్టా బాలాజీ నాయుడులు ముఖ్యఅతిథులుగా హాజరై మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. తిమ్మిశెట్టిపల్లెలో కస్తూరి విశ్వనాధనాయుడు కట్టా బాలాజీల చేతుల మీదుగా ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డులు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. వి.వి.కండ్రిక గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ బత్యాల చేతుల మీదుగా కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. బడుగు బలహీన వర్గాలతో పాటు గ్రామాల్లో సమస్యలను పరిష్కరించి సంక్షేమ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారని నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో వి.వి.కండ్రిక సర్పంచ్ శ్రీరామ్ గణేష్, తిమ్మిశెట్టిపల్లె సర్పంచ్ యల్లమ్మ, డిప్యూటీతహశీల్దార్



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న బత్యాల

మోహన్‌క్రిష్ణ, ఆర్ఐ సుశీల్‌కుమార్, ఎంపీపీ అనసూయమ్మ, ఓబులవారిపల్లె ఎంపీపీ వెంకటేశ్వర్‌రాజు, ఎంపీ మృత్యుంజయరావు, ఏపీఎం రవికుమార్, ఈవోపీఆర్‌డి సంజీవరావు, పీఆర్‌డీఈ బాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

చిట్వేలి, జనవరి.2 : గ్రామీణ ప్రాంతాలు సర్వతోముఖాభివృద్ధి సాధించడమే జన్మభూమి-మాఊరు కార్యక్రమ ముఖ్యఉద్దేశ్యమని రైల్వేకోడూరు నియోజకవర్గం ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాధనాయుడు అన్నారు. చిట్వేలి మండలం తిమ్మాయపాలెం పంచాయతీ కేంద్రంలో మంగళవారం సర్పంచ్ పెద్ద నాగయ్య అధ్యక్షతన జరిగిన గ్రామసభలో కస్తూరి మాట్లాడుతూ స్వచ్ఛాంధ్రప్రదేశ్, సహజవనరుల అభివృద్ధి, సంక్షేమం సంతృప్తి విజన్ వంటి పది అంశాలతో గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. తహశీల్దార్ ప్రభాకర్‌రావు టీమ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రాష్ట్ర మాంసం అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాష్‌నాయుడు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మూడున్నర సంవత్సరాల సాధించిన అభివృద్ధిని వివరించారు.

అర్హులందరికీ అభివృద్ధి ఫలాలు

అర్హులైన పేదలందరికీ అభివృద్ధి ఫలాలు అందిస్తామని చిట్వేలి ఎంపీపీ కట్టా గుండయ్యనాయుడు అన్నారు. రాజుకుంట పంచాయతీ సర్పంచ్ బుట్ట నరసయ్య అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎంపీడీవో మస్తాన్‌వల్లీ, మండల ప్రత్యేక అధికారి శివరుద్రగౌడ్, కట్టా బాలాజీనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కె.కె.చౌదరి, గుత్తి నరసింహ, నాగార్జున, టి.ఈశ్వరయ్య, అనంతయ్య, కిశోర్‌కుమార్, మండల అధికారులు, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దొండ్లోపల్లెకు తారు రోడ్డు

పుల్లంపేట, జనవరి.2 : అధ్వానంగా ఉన్న దొండ్లోపల్లెకు 6నెలల్లో నిధులు తీసుకువచ్చి తారు రోడ్డు వేసి దానిపై పాదయాత్రగా జనం ద్దకు వస్తానని మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్‌రాయులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దొండ్లోపల్లెలో తహశీల్దార్, కొమ్మనవారిపల్లెలో ఎంపీడీవో ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. దొండ్లోపల్లెలో జరిగిన గ్రామసభకు బత్యాల హాజరై మాట్లాడుతూ పక్కా గృహాలు, పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ మంజూరవుతాయన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ముఖ్యమంత్రి అధికారులు, నాయకులను సమాయత్నం చేశామన్నారు. ఈ సందర్భంగా కొత్త మంజూరైన రేషన్‌కార్డులను, పింఛన్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పోండ్ల సుబ్రమణ్యం, రాజేశ్వరి, స్పెషల్ ఆఫీసర్ సుబ్రమణ్యం, హౌసింగ్ ఏఈ పద్మనాభయ్య, ఏపీఎం వెంకటరమణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లెలో జన్మభూమి

ఓబులవారిపల్లె, జనవరి.2 : మండలంలోని బి.పి.రాచపల్లె, గద్దలరేవుపల్లె గ్రామ పంచాయతీల్లో మంగళవారం 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ గ్రామ సభలకు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాధనాయుడు హాజరై జన్మభూమి-మాఊరు గ్రామసభల ముఖ్యఉద్దేశ్యంపై వివరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రాజు, ఉపాధ్యక్షుడు గునిపాటి చెన్నరాయుడు, జెడ్పీటీసీ రమణయ్య, తహశీల్దార్ నరసింహులు, ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, స్పెషల్ ఆఫీసర్ రవీంద్రనాధ్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



చిట్వేలి గ్రామసభల్లో మాట్లాడుతున్న పరిశీలకుడు ప్రకాష్‌రాయుడు, కస్తూరి



పుల్లంపేటలో మాట్లాడుతున్న బత్యాల



ఓబులవారిపల్లె గ్రామసభలో మాట్లాడుతున్న కస్తూరి

ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వం-సీపీఐ

రైల్వేకోడూరు, జనవరి2: టీడీపీ ప్రభుత్వం ప్రజాసమస్యలను గాలికివదిలేసిందని జిల్లా సీపీఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఆరోపించారు. మంగళవారం స్థానిక ఎన్జీవోహోంలో సీపీఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ ప్రజలపక్షాననిలిచి పోరాటాలు చేస్తుందన్నారు. పేదోళ్ల ఇంటిస్థలాలు, వ్యవసాయభూములు, తాగునీరు, పక్కాగృహాలు, దళిత,గిరిజవాడల్లో రోడ్లు తదితర సమస్యలు భూస్వాముల చేతుల్లో ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు. సమస్యలు పరిష్కారం కాకుండానే జన్మభూమి కార్యక్రమాన్ని ఎలానిర్వహిస్తున్నారో ప్రభుత్వానికే తెలియాల్సిఉందన్నారు. రేషన్‌కార్డులు గత జన్మభూమి ఎన్ని ఇచ్చారు, ప్రస్తుతం ఆన్‌లైన్‌చేసిన వారందరికి రేషన్‌కార్డులు ఇస్తారా? అని ప్రశ్నించారు. మార్చినెలలో కడప జిల్లాలో మొట్టమొదటిసారిగా నిర్వహించే సీపీఐ మహాసభలు విజయవంతానికి ఒక ప్రణాళికలు తయారుచేసుకున్నామని ఈ సభలకు కార్యకర్తలు, నాయకులు భారీగా తరళిరావాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి, నాయకుడు రాజశేఖర్ సీపీఐ కార్యవర్గసభ్యులు తుమ్మలక్రిష్ణచైతన్య, నాయకులు చెన్నయ్య, సుధాకర్ పాల్గొన్నారు.





కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వరయ్య, పాల్గొన్న సీపీఐ నాయకులు

కోడూరు జన్మభూమి ఇన్‌ఛార్జ్‌గా ప్రకాష్‌నాయుడు



రైల్వేకోడూరు, జనవరి2: నియోజకవర్గ కేంద్రమైన రైల్వేకోడూరు జన్మభూమి-మాఊరు కార్యక్రమ ఇన్‌ఛార్జ్‌గా రాష్ట్రమాసంపు ఉత్పత్తుల సంస్థ ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడును రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియమించారు. మంగళవారం ఆయన రైల్వేకోడూరు, చిట్వేలి తదితర మండలాల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు, చిట్వేలి, ఓబులవారిపల్లె, పుల్లంపేట, పెనగలూరు మండలాల్లో జన్మభూమి కార్యక్రమాలు సజావుగా నిర్వహిస్తామన్నారు.

గ్రామాల్లో తంగేడు పూలసోయగం



చిట్వేలి, జనవరి.2 : పండుగ నెల ప్రారంభంతో విరబూసిన తంగేడు పూలు తమ సోయగంతో పల్లె ప్రాంత ప్రజలను ఆహ్లాదపరుస్తున్నాయి. పల్లె ప్రాంతాల్లో బంజరు భూములు, చిట్టడవుల్లో తంగేడు పూలు కనువిందు చేస్తున్నాయి. పల్లెల్లో గొబ్బెమ్మ ప్రతిమకు తంగేడు పూలు వినియోగిస్తారు..

ఆశాజనకంగాలేని మామిడి పూతలు..



రైల్వేకోడూరు, జనవరి 2: ప్రస్తుతం మామిడి పూతలు ఆశాజనకంగా లేకపోవడంతో ఉద్యాన రైతులు ఆందోళనలో పడ్డారు. వాతావరణం కూడా సహకరించడంలేదని రైతులంటున్నారు. ఇప్పటికే పూతలు వచ్చిఉండాలని గతేడాది ఈ సమయానికి మామిడి పూతలతో తోటలు కలకలలాడుడుతుండేవని ప్రస్తుతం ఇంకా పూతలు రాలేదన్నారు. నియోజకవర్గంలోని శెట్టిగుంట ప్రాంతంలో మొదటిగా మామిడిపూతలు వస్తాయి. అలాంటిది ఇప్పటివరకు అక్కడ పూతలే కనిపించడంలేదని రైతులు వాపోతున్నారు. నియోజకవర్గంలో 60వేల ఎకరాలలో మామిడితోటలను సాగుచేస్తున్నారు. ప్రధానంగా ఇక్కడ బేనిషా, నీలం, తోతాపూరి, మనోరంజన్, మల్లిక, పులిహోర, కలేపాడు, ముట్టిబెంగుళూరు, రెడ్డిపసందు, డిల్లిపసందు, రుమాణి, గద్దెమాల్, నూనేపసందు, నల్లకలకండ తదితర రకాలను పండిస్తున్నారు. అయితే వచ్చే పూతలకు పురుగులు పట్టకుండా రైల్వేకోడూరు, చిట్వేలి, పెనగలూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట తదితర ప్రాంతాల్లో పదిరోజులుగా మామిడి రైతులు ముమ్మరంగా మందులు పిచికారి చేస్తున్నారు. వర్షం పడితే మాత్రం పూతలు మాడిపోతాయంటున్నారు. ఒక దఫా మందులు కొడితే ఎకరాకు రూ.10వేలు ఖర్చుఅవుతుందని పిందె వచ్చేసరికి మూడుదఫాలు మందులు పిచికారి చేయాల్సి వస్తుందన్నారు. దుక్కులు, మందులు కలిపి దిగుబడులు వచ్చే వరకు రైతుకు ఎకరాకు సుమారు రూ.30వేలు ఖర్చవుతుందన్నారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు : 3, 5, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ ప్రారంభం ఎప్పుడు.?

ఉక్కు సాధన ఐక్య వేదిక నాయకులు

కడప, మారుతీనగర్ జనవరి 2: రాష్ట్ర విభజన సమయంలో జిల్లాకు ఇచ్చిన హామీ మేరకు ఉక్కు ఫ్యాక్టరీని ప్రారంభించే రోజెప్పుడో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా ప్రజలకు చెప్పాలని ఉక్కు సాధన ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాయలసీమ అన్ని రంగాలలో వెనుకబడిన ప్రాంతమైనప్పటికీ పాలకులు ఏమాత్రం పట్టించుకున్న దాఖలేవన్నారు. విభజన చట్టంలో పొందుపరిచిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా.. కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్న హామీ ఇచ్చి మూడున్నర సంవత్సరాలు అవుతున్నా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల ప్రచారంలో నరేంద్రమోదీ, తిరుపతిలో జరిగిన ఎన్నికల సభలో సైతం రాష్ట్రానికి ప్రత్యేక హోదా, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇంత వరకు ఆ ఊసేలేదన్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో టీడీపీకి కేవలం 1 సీటు వచ్చిందని సవతి తల్లి ప్రేమ చూపడం చంద్రబాబుకు తగదన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు స్పందించి జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే రోజెన్నడో బుధవారం నాటి జిల్లా పర్యటనలో బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉక్కు సాధన ఐక్యవేదికసభ్యులు లెక్కల జోగిరామిరెడ్డి, బైరెడ్డి రామకృష్ణారెడ్డి, రాఘవరెడ్డి, సీఆర్‌వీ ప్రసాద్, డాక్టర్ ఓబుల్ రెడ్డి, తులసీరామ్, జగదీష్, నరసింహ, తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

యువత రాజకీయంగా ఎదగాలి

కడప, కలెక్టరేట్ జనవరి 2 : యువత రాజకీయంగా ఎదగాలన్న జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహులుగాంధీ ఆశయ సాధనకు యూత్ కాంగ్రెస్ పాటుపడాలని జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి వరప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దర్గా షాషావల్లి అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ గతేడాదే యువజన కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు జరగాల్సి ఉందన్నారు. యూత్‌లో ఎన్నికల అవగాహన కల్పించడంతోపాటు వారు నేరుగా రాజకీయాల ద్వారా ప్రజా సేవ చేసేందుకు వీలుగా ఫిబ్రవరిలోగా ఎన్నికల నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు 18 - 35 సంవత్సరాల వయసుగల యూత్ కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమై , పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు నజీర్అహ్మద్, యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓబయ్య, అయూబ్, ఖయ్యూం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాతారెడ్డి, నరేంద్ర, కమలప్రభాస్, రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్స్ విడుదల చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

తొండూరు, జనవరి 2: అప్పుల బాధ తాళలేక బూచుపల్లె వాసి కోడూరు సాంబశివుడు (39) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాంబశివుడు సాంబశివుడు వ్యవసాయంతో జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. సాంబశివునికి 3.50ఎకరాల పొలం ఉండడంతో పొలంలో పత్తి, చీనీచెట్లు సాగుచేశారు. ఐదేళ్లగా బోరుబావుల్లో నీరు సక్రమంగా లేక పోవడంతో చీనీచెట్లను కాపాడుకునేందుకు బోర్లు వేశాడు. ఈ ఏడాదిలో కూడా రెండుబోర్లు వేసి అందులో నీళ్లు పడక పోవడంతో నిరాశకు గురయ్యాడు. 2014లో బ్యాంకు రుణం కూడా తీసుకుని రుణమాఫీ కూడా తీసుకున్నాడు. ఈ ఏడాది పత్తిపంటపై లక్ష రూపాయల వరకు రుణం కూడా తీసుకున్నాడు. అయినా ఇంకా రూ.8లక్షల వరకు అప్పు ఉండడంతో వాటిని ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురయ్యాడు. దీంతో అప్పులిచ్చిన వారి నుంచి ఒత్తిడి పెరగడంతో దిక్కుతెలియని స్థితిలో అప్పు ఎలా తీర్చాలో తెలియడం లేదని కుటుంబ సభ్యులతో చర్చించారు. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అప్పు ఎప్పుడు ఇస్తావని ఒత్తిడి తెచ్చారని, అప్పు చెల్లించకపోతే నీ భూమి రాయించాలని డిమాండ్ చేయడం తో ఇటు కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక, అటు అప్పు ఇచ్చిన వారికి సమాధానం చెప్పలేక మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అదే కుటుంబానికి చెందిన కోడూరు విశ్వనాథ కూడా గతేడాది అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో ఇరువురు కుమారులు ఆత్మహత్య చేసుకోవడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధవులు, గ్రామస్థులు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతుడు సాంబశివునికి భార్య పార్వతి, పిల్లలు శివకాశి, సువర్ణ, శిరీష ఉన్నారు. సాంబశివుడి ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్యకు పాల్పడ్డ సాంబశివుడు

శిక్షా కాలాన్ని క్రమశిక్షణతో పూర్తిచేయాలి

సీనియర్ సివిల్‌జడ్జి యు.యు. ప్రసాద్

కడప లీగల్, జనవరి 2 : ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో శిక్షా కాలాన్ని పూర్తిచేసి తదుపరి మంచిగా జీవించాలని లోక్ అదాలత్ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి యు.యు. ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన లోక్ అదాలత్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలిసో తెలియకో తప్పులు చేసి శిక్ష అనుభవిస్తున్నారని ఈ కాలం పూర్తికాగానే తిరిగి తప్పులకు తావులేకుండా సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీస్ అథారిటీ యాక్టు 1987, లీగల్ ఎయిడ్ క్లినిక్, పారాలీగల్ వలంటీర్, ఫ్యానల్ లాయర్, విధులను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ లక్ష్మీనరసయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్లు వెంకటరాజు, గోపాలనాయక్ తదితరులు పాల్గొన్నారు.

6న వైవీయూలో ఖో-ఖో పురుషుల జట్టు ఎంపిక

కడప, వైవీయూ జనవరి 2 : ఈ నెల 6న యోగివేమన విశ్వవిద్యాలయంలో ఖో-ఖో పురుషుల క్రీడా జట్టు ఎంపికను నిర్వహిస్తున్నట్లు వైవీయూ క్రీడా బోర్డు సెక్రటరీ డాక్టర్ రామసుబ్బారెడ్డి తెలిపారు. దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ టోర్నమెంట్‌లో పా ల్గొనేందుకు క్రీడాకారులను ఎంపిక చేస్తున్నారని పాల్గొను క్రీడాకారులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, స్టడీ సర్టిఫికెట్లలతో పాల్గొనాలన్నారు. ఇతర వివరాలకు 8897107772కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.

నేడు ఉద్యోగుల గ్రీవెన్స్ రద్దు

కడప, కలెక్టరేట్ జనవరి 2 : ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం నిర్వహించే గ్రీవెన్స్ సెల్‌ను రద్దు చేసినట్లు జేసీ-2 శివారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి 11వ తేదీ వరకు జిల్లాలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు జరుగుతున్నందున 3న జరగాల్సిన ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్‌ను తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిపారు. తిరిగి 24న నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు 105 గ్రామ సభల్లో జన్మభూమి

కలెక్టర్ బాబూరావునాయుడు

కడప, కలెక్టరేట్ జనవరి 2 : ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 105 గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బాబురావునాయుడు మంగళవారం ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా 3వ తేదీన వివిధ మండలాల్లోని 75 గ్రామ పంచాయతీలలో 30 మున్సిపల్ వార్డులలో గ్రామ సభలు ఉదయం 10 గంటల నుంచి జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

రైలు కింద వ్యక్తి పడి ఆత్మహత్య

కడప, క్రైం జనవరి 2 : కడప - కనుమలోపల్లి రైల్వే స్టేషన్‌లో మధ్య జేఎంజే కళాశాల వద్ద ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు కడప రైల్వే ఎస్ఐ రారాజు తెలిపారు. వీఎన్‌పల్లె మండలం యూ.రాజుపాళెం కదిరిపల్లి గ్రామానికి చెందిన చింతలపల్లి, గంగిరెడ్డి (37)కి అప్పులు ఎక్కువగా ఉన్నాయి. కుటుంబ సమస్యలు, అప్పులు బాధలతో మనస్థాపం చెంది మంగళవారం రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జన్మభూమి - మా ఊరుకు ఆహ్వానం లేదు

జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి

కడప రూరల్, జనవరి - 2 : ప్రభుత్వం జనవరి 2 నుంచి చేపట్టిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి తనకు ఎలాంటి ఆహ్వానంలేదని జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి మంగళవారం ఫోన్ ద్వారా ఆంధ్రజ్యోతికి తెలిపారు. తనను జడ్పీ ఛైర్మన్‌గా గుర్తించడంలేదన్నారు. తాను ప్రజాప్రతినిధిని కాదా అని ప్రశ్నించారు. కావాలనే తనను అగౌరవ పరుస్తున్నారన్నారు.



అపర భగీరథా
మా స్వాగత సుమాంజలి
కార్యక్రమ వివరాలు 03.01.2018వ తేది బుధవారం
ఉ॥10.30గం॥లకు కడప విమానాశ్రమం
ఉ॥11.15 ని॥లకు లింగాల మండలం పార్నపల్లె
ఉ॥12 గం॥లకు గండికోట రిజర్వాయర్
మ॥1 గం॥లకు పైడిపాళెం, సి.బి.ఆర్.కు నీటి విడుదల
మ॥2 గం॥లకు పులివెందుల ధాన్యచంద్ మైదానం
5వ విడత జన్మభూమి -మా ఊరు 2018 బహిరంగ సభ
మహోన్నత ఆశయం... ప్రజా సంక్షేమమే లక్ష్యం... ప్రగతి బాట పయనం... రైతు శ్రేయస్సే అంతిమం... అదే మా గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడి సులక్షణం... డెల్టా రైతుల కడగండ్లు తీర్చంగ అపర భగీరథుడై.... పట్టిసీమను తీర్చి గోదావరిని తెచ్చి కృష్ణమ్మలో ప్రవహింపజేసె... మిగులు నీటిని దాదాపు 40 టీఎంసీల మేరకు కడప నేల పారించే... జిల్లాలోని గండికోట, బ్రహ్మంసాగర్, చిత్రావతి, వామికొండ, సర్వరాయసాగర్ వంటి జలాశయాలను కృష్ణమ్మ నీటితో నింపి ఉద్యానక్షేత్రాల నెలవైన పులివెందుల ప్రాంత రైతుల కన్నీటిని తుడవంగ గంగమ్మను పారించిన ఘనత మా నేత సొంతం... మీ రాకకు వేయికన్నులతో ఎదురుచూస్తూ.... మా హృదయపూర్వక స్వాగత సుమాంజలి...
జనవరి 2 నుండి 11వ తేది వరకు
5వ విడత జన్మభూమి-మా ఊరు 2018
కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.
ఆర్.శ్రీనివాసరెడ్డి (వాసు)
తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, కడప జిల్లా.
కడప పార్లమెంట్ & నియోజకవర్గ ఇన్‌చార్జ్
గౌ॥శ్రీ నారాచంద్రబాబునాయుడు గారు
ముఖ్యమంత్రివర్యులు
ఎస్.వి.సతీష్‌కుమార్‌రెడ్డి
శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్
పులివెందుల నియోజకవర్గ టి.డి.పి ఇన్‌చార్జ్, కడప జిల్లా

కమలాపురం
నియోజకవర్గం

కమలాపురం - చెన్నూరు- సీకే దిన్నె - వల్లూరు - పెండ్లిమర్రి - వీఎన్ పల్లె

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

వీరపునాయునిపల్లె, జనవరి 2 : స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం మండల విద్యాశాఖాధికారి జాఫర్ సాదిక్ అధ్యక్షతన మండల ఎస్టీయూ డైరీ, క్యాలెండర్‌లను ఎంఈఓ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీయూ అధ్యక్షుడు సాహద్దీన్, మండల జనరల్ సెక్రటరీ ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తం

పుత్తాకు టీడీపీ నేతల శుభాకాంక్షలు



గజమాలతో పుత్తాను సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

కమలాపురం జనవరి 2 : మాజీ ఎమ్మెల్సీ కమలాపురం టీడీపీ ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డికి పలువురు టీడీపీ నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జనవరి 1న పుత్తా అందుబాటులో లేకపోవడంతో 2న మంగళవారం మాచిరెడ్డిపల్లిలోని పుత్తా స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. పలు మండలాల నుంచి వచ్చిన టీడీపీ నేతలతో పాటు కమలాపురం పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు ఖాధర్‌బాష, పల్లె రామసుబ్బారెడ్డి, దాదా రామయ్య త దితరులు గజమాలతో పుత్తాను సత్కరించి మిఠాయిలు తినిపించారు.

వరిగడ్డికి భలే డిమాండ్



కమలాపురం, జనవరి 2 : వరిగడ్డికి మంచి డిమాండ్ ఏర్పడింది. కమలాపురం, వల్లూరు మండల పరిధిలోని పలుగ్రామాల్లో ఖరీఫ్ చివర, రబీలో వరిసాగు చేశారు. పెన్నా, పాపాఘ్ని, నది పరివాహక ప్రాంతాలతో పాటు చెవురులు, చెక్ డ్యామ్‌ల కింద ఫిల్టర్ కింద ఈ ఏడాది ఎక్కువ గానే వరి పంట సాగైంది. పశువులు బాగా పాలు ఇవ్వాలన్న, ఆవులు ఎద్దులు పుష్టిగా ఉడాలన్నా పచ్చిమేతతో పాటు ఎండు మేత కూడా అవసరం. దీంతో వరిగడ్డికి డిమాండ్ ఏర్పాడింది. మిషన్ కొట్టిన వరిగడ్డి అయితే ఎకరం రూ. 2500 నుంచి రూ. 3 వేలకు పైగా వరి రకాని బట్టి విక్రయిస్తున్నారు. అలాగే మనుషులు కోసిన చెత్త అయితే రూ. 3వేల నుంచి రూ. 4 వేల దాకా పలుకుతుంది. వరిగడ్డి కొనుగోలుతో పాటు ఎద్దల బండి, ట్రాక్టర్ల బాడుగలు, చెత్త లోడింగ్‌కు రూ. వెయ్యి నుంచి రూ. 2500 వరకు అదనపు ఖర్చు వస్తుంది.

పేదల సంక్షేమం కోసమే జన్మభూమి

కమలాపురం, జనవరి 2 : మండల స్థాయి నాయకులు, అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే జన్మభూమి మా ఊరు ధ్యేయమని గ్రామ సర్పంచ్ రఘురామిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పందిళ్లపల్లెలో రేషన్‌కార్డు దారులకు చంద్రన్న సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ రఘురామిరెడ్డి చేతుల మీదుగా ఈ కానుకను పంపిణీ చేశారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉచితంగా ఆరు రకాల సరుకులను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామోహ్మన్‌రెడ్డి, మమబూబ్‌బాష, చంద్రశేఖర్‌రెడ్డి, అన్వర్ బాష, డీలర్ రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే గంగవరం గ్రామంలో టీడీపీ బీసీ నాయకులు సుబ్బరాయుడు, చదిపరాళ్లల్లో సర్పంచ్ జయసుబ్బారెడ్డిలు చంద్రన్న కానుకను అందజేశారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె, జనవరి 2: నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించేందుకే ప్రభుత్వ లక్ష్యమని తహసీల్దార్ కృష్ణానాయక్, ఎంపీడీఓ విజయరాఘవరెడ్డిలు అన్నారు. మంగళవారం తలపనూరు, అనిమెల గ్రామాలలో జన్మభూమి-మాఊరు గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ప్రజలు, అధికారులు కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సీఎం సందేశాన్ని సభలో ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలపై పూర్తి స్థాయిలో నివేదికలతో జన్మభూమి-మాఊరు గ్రామసభలకు ప్రతి అధికారి సమాచారంతో రావాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించాలన్నారు. అనంతరం పలువురు పక్కాగృహాలు, పింఛన్లు, రేషన్‌కార్డులకు సంబంధించి అర్జీలను గ్రామసభలో దరఖాస్తులు చేసుకున్నారు. వీటిని వచ్చే జన్మభూమిలోపు పరిష్కరిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఓబుళరెడ్డి, ఏఓ అరవిందనాయక్, ఏపీఓ గరుడాచలం, వెలుగు ఏపీఎం అనిల్‌బాబు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి జనవరి 2 : రోడ్డు ప్రమాదంలో బాధితుల కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని కమలాపురం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం పుత్తా ఇందిరానగర్ వెళ్ళి రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన వెంట మండల టీడీపీ అధ్యక్షుడు గంగిరెడ్డి, నేతలు వరదారెడ్డి, శ్రీనాధరెడ్డి, పొలతల మాజీ చైర్మన్ విశ్వనాధ్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రఘునాధ్‌రెడ్డి, సారధి, నరసింహారెడ్డి, తదితరులు ఉన్నారు. అలాగే మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి మొదటి రోజు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని గంగనపల్లె, తిప్పిరెడ్డిపల్లె గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో మల్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు జనవరి 2 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం కల్పిస్తున్న పథకాల కోసమే నిర్మాణ కోసమే జన్మభూమి - మా ఊరు నిర్వహిస్తున్నట్లు మండల పర్యవేక్షణాధికారిణి శ్రీలక్ష్మి అన్నారు. ఎంపీటీసీలు శారద, వెంకటసుబ్బమ్మ, రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దేవేంద్రరెడ్డి, విద్య, వైద్య, ఐసీడీఎస్, వ్యవసాయ, వెలుగు తదితర శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు నాగేవ్వర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీకేదిన్నెలో..

సికేదిన్నె జనవరి 2 : ప్రజల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల ప్రత్యేకాధికారి చాన్‌బాష తెలిపారు. మండలంలోని ఇప్పెంట పంచాయతీలో మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగమునిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ అనురాధ, మండలస్థాయి అధికారులు, ఎంపీపీ సుబ్బారెడ్డి, మార్కెట్‌యార్డ్ ఉపాధ్యక్షుడు మోహన్‌బాబు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.







చంద్రన్న కానుకను పంపిణీ చేస్తున్న సర్పంచ్ రఘురామిరెడ్డి, బాధిత కుటుంబాలతో మాట్లాడుతున్న పుత్తా, వల్లూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆ వీధి మూగబోయింది...

» ఇందిరానగర్‌లో విషాదం అనంతం » అక్కడ ఎవర్ని పలకరించినా కన్నీటి పర్యంతమే

పెండ్లిమర్రి జనవరి 2 : అరవై గడపలు ఉన్న పల్లె ప్రొద్దున్నే లేచి కూలీ పనులకు వెల్లి సాయంత్రానికల్లా అందరూ ఆప్యాయయంగా పలకరించుకొనే వారు పిల్లలు తమ ముచ్చటిస్తూ శారీరక శ్రమను మరిచిపోయేవారు. అలాంటి పల్లె మూగబోయింది. అర్థరాత్రి రోడ్డు ప్రమాదం నలుగురిని పొట్టన పెట్టుకుంది. అందులోను మృతులంతా ఒకే వీధికి చెందిన వారు కావడంతో ఆవీధిలో ఎటు చూసినా విషాదఛాయలే. మృతుల కుటుంబాల్లో భాస్కర్ (27) ఆటో నడుపుతూ కుటుంబ్నాన పోషిస్తున్నాడు. ఇతనికి భార్య రాజేశ్వరి, ఇద్దరు చిన్నారులు అఖిల్ (4), బాబు(1), కుటుంబాన్ని పోషిస్తున్నా ఇంటి పెద్దదిక్కును కోల్పోవడంతో అందరూ అనాధలయ్యారు. మరో మృతుడు కార్తిక్ తండ్రి కదిరయ్య, చంద్రకళలు ప్రతిదినం కూలీ పనులకు వెళ్తూ ఇద్దరు కుమారులను నందిమండలం ప్రభుత్వ పాఠశాలకు పంపుతూ చదివిస్తుండేవారు. ఇద్దరు పిల్లలు కార్తిక్, జస్వంత్‌లు చదువులో తెలివైన వారని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

మరో మృతుడు లక్ష్మీనరసింహ బాలకదిరయ్య, రమణమ్మల రెండవ కుమారుడు. వీరికి ముగ్గురు మగ పిల్లలు, లక్ష్మీ నరసింహ రెండవ కుమారుడు, మరో మృతుడు గిరి అంజనమ్మ, వెంకటసుబ్బయ్యల కమారుడు ఈ సంఘటన వారి కుటుంబాన్నేకాదు ఊరంతటిని బాధకు గురి చేసింది.





మృతులకు చెందిన వీధి, భాస్కర్ భార్య రాజేశ్వరి

సినిమా గైడ్

కమలాపురం	
ప్రదీప్	: హలో
చెన్నూరు	
కృష్ణ	: అదిరింది

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కలసపాడు, జనవరి 2 : స్థానిక బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ఏపీటీఎఫ్-257 ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్‌ను ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు సుమలత ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు బాలజోజి మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, జిల్లా కౌన్సిలర్లు రామారావు, వారణాసి రవి పాల్గొన్నారు.



సంక్షిప్తం



ఏబీ బర్దన్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సీపీఐ నాయకులు

నేటి తరం కమ్యూనిస్టులకు ఆదర్శం ఏబీ బర్దన్

బద్వేలు టౌన్, జనవరి 2 : నేటి తరం కమ్యూనిస్టులకు ఏబీ బర్దన్ ఆదర్శనీయమని సీపీఐ ఏరియా, పట్టణ కార్యదర్శులు వీరశేఖర్, చంద్రశేఖర్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని జేవీ భవన్‌లో ఏపీబర్ధన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యవర్గ సభ్యులు జకరయ్య, చంద్రమోహన్‌రాజు, ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు అనిల్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంపై శిక్షణ

కలసపాడు, జనవరి 2 : ఈనెల 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు విజయవాడలోని బృందావన్ ఆశ్రమంలో మౌనం, ధ్యానంపై శిక్షణా కార్యక్రమం ఉంటుందని ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ ఉపాధ్యాయుడు బీఎస్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనేందుకు గతంలో సుదర్శనక్రియ నేర్చుకొని ఉండాలన్నారు. స్త్రీ, పురుషులు పాల్గొనవచ్చన్నారు. మౌనం, ధ్యానం ద్వారా ప్రాణశక్తిని ఆదుపు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవచ్చన్నారు. వివరాలకు 9441932390 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్రసమితి సభ్యుడిగా అనిల్



బద్వేలు టౌన్, జనవరి 2 : డిసెంబర్ 28, 29, 30న జరిగిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభల్లో ఏఐఎస్ఎఫ్ ఏరియాకార్యదర్శి అనిల్‌ను ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నిరంతరం విద్యారంగ సమస్యలపై ఉద్యమాలను చేశామన్నా రు. జిల్లాలో ఉక్కుపరిశ్రమ స్థాపనకు లక్షమంది విద్యార్థులతో ఉద్యమాలను నిర్వహించామని, నూతన సంవత్సరంలో ఉక్కుఫ్యాక్టరీ ధ్యేయంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు.

సమాజ వికాసమే జన్మభూమి లక్ష్యం..మాజీ ఎమ్మెల్యే





గోపవరం జన్మభూమి గ్రామసభలో లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందజేస్తున్న నేతలు, అధికారులు, మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

గోపవరం, జనవరి 2 : సమాజంలోని అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండేందుకు... వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 5వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తోందని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. మంగళవారం గోపవరం గ్రామంలో ఎంపీపీ శిరీష అధ్యక్షతన తహసీల్దార్ నరసింహులు, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు. అధికారులు గ్రామాల్లో ఎలాంటి పెండింగ్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. పేదలు సుఖసంతోషాలతో పండుగను జరుపుకునేందుకు ప్రభుత్వం చంద్రన్న కానుకలను అందజేస్తుందన్నారు. ఈసందర్భంగా చంద్రన్నకానుకలను, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఆమె చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పద్మజ, వైద్యాధికారి అర్చన, ఏపీఓ నరసింహులు, పశువైద్యాధికారి నరసింహారెడ్డి, ఎంఈఓ చెన్నయ్య, పీఆర్‌ఏఇ చిట్టిబాబు, హౌసింగ్ ఏఈ రఫికుద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీహరి, ఆర్‌ఐ హరి, సర్పంచ్ లక్ష్మీదేవి, టీడీపీనేత ప్రభాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజయకుమార్, వీఆర్వో జగదీశ్వరరెడ్డి, ఎల్లారెడ్డి, ఎంపీటీసీ సాంబశివారెడ్డి, రవీంద్రనాయుడు, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

బద్వేలు, జనవరి 2 : ప్రభుత్వం సంక్షేమ పథకాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే ధ్యేయంగా పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. మంగళవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా 1, 2, 3, 4 వార్డుల్లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తుందన్నారు. జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికీ పెన్షన్లు, రేషన్‌కార్డులను అందజేయడం జరిగిందన్నారు. పక్కాగృహాల నిర్మాణం కోసం ప్రత్యేకంగా దరఖాస్తులు చేసుకోగా 1వ వార్డులో 60మందికి , 2వ వార్డులో 59మందికి పక్కాగృహాలు మంజూరయ్యాయని, వాటిని త్వరగా నిర్మించుకోవాలన్నారు. చంద్రన్నబీమా కుటుంబానికి ఆసరాగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ చంద్రన్నభీమాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ పార్థసారథి మాట్లాడుతూ జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో లబ్ధిదారులు దరఖాస్తులు ఇచ్చి వెళ్లిపోకుండా రసీదులు పొందాలన్నారు. ప్రతి ఒక్కరి దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదుచేసి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర ముస్లింమైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్‌బాష, టీడీపీ జిల్లా కార్యదర్శి ఝాన్సీరాణి, 1వ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి, సింగరయ్య, ఆనంద్, ముస్లిం మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్‌బాష, మున్సిపల్ కమీషనర్ శివరామిరెడ్డి, డీఈ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బోరెడ్డి పద్మావతి

బి.కోడూరు, జనవరి 2 : ప్రజలు పలు సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ... పనులు కాక నానా ఇబ్బందులు పడుతుంటారని.. అధికారులు ప్రజల దగ్గరకు వచ్చి ప్రజల సమస్యలు తీర్చడమే ప్రభుత్వ ధ్యేయం అని ఎంపీపీ బోరెడ్డి పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని తుమ్మలపల్లెలో స్థానిక సర్పంచ్ జయరామిరెడ్డి అధ్యక్షతన 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ఎంపీడీఓ మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దుగ్గిరెడ్డి మాట్లాడుతూ భూమి, ఇంటి స్థలాలు లేని కుటుంబం దరఖాస్తు చేసుకుంటే వారికి తప్పకుండా కేటాయిస్తామని ఆయన తెలిపారు. కాగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దేవిక మాట్లాడుతుండగా గ్రామస్థులంతా ఒక్కసారిగా మీ సేవలు మాకు వద్దు, మీరు కనీసం మా గ్రామానికి తాగునీరు అందించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో జన్మభూమి, మా ఊరు నోడల్ అధికారి విజయలక్ష్మి, మండల స్పెషల్ ఆఫీసర్ హరినాథ్, టీడీపీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, శేషారెడ్డి, ఎంపీహెచ్ఓ నరసింహారెడ్డి, ఏపీఎం సుజాత, ఏపీఓ నాగిరెడ్డి, ఎస్సీ హాస్టల్ వార్డన్ దిలీప్, మండల ఇంజినీర్లు విశ్వనాథ్, చెన్నారెడ్డి, నవీన్, రమేష్‌బాబు, మండల విద్యాశాఖాధికారి మురళీదేవి, వ్యవసాయాధికారి చంద్రమోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నాగలక్ష్మీ, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి

అట్లూరు, జనవరి 2 : రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలంటూ మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ రెడ్డెయ్యనాయుడు, తహసీల్దార్ రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం కమలకూరు గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ద్వారా మండలస్థాయి అధికారులంతా గ్రామాలకు వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రతి సమస్యను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. బీసీ వెల్ఫేర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులచేత భారీ ర్యాలీ నిర్వహించి, బీసీ వెల్ఫేర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చంద్రన్నకానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ చంద్రమోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవితేజ, పశువైద్యశాఖాధికారి మాధవరెడ్డి, వివిధశాఖల అధికారులు, కమలకూరు సర్పంచ్ సుబ్రమణ్యంరావు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గ్రేడ్

బద్వేలు

శేఖర్	: ఒక్కక్షణం
నౌషాద్	: ఎంసీఏ
లక్ష్మీనరసింహ	: హలో

పోరుమామిళ్ళ

వెంకటేశ్వర	: హలో
దేశాయి	: ఎంసీఏ

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి

రాజుపాళెం, జనవరి 2: ప్రజా సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం కోసమే 5వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివ ప్రసాద్‌వర్మ అన్నారు. మంగళవారం గోపల్లె, కుమ్మరపల్లె గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు.



సంక్షిప్తం



జన్మభూమిని వినియోగించుకోండి

కొండాపురం, జనవరి 2: సమస్యలు పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ అమర్‌నాథరెడ్డి తెలిపారు. మండలంలోని బెడుదూరు, ఎనమలచింతల, కొట్టాలపల్లె గ్రామాల్లో మంగళవారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీటీసీ సూర్యనారాయణ, బెడుదూరు, కొట్టాలపల్లె, ఎనమలచింతల టీడీపీ నేతలు లక్షుమయ్య, రామాంజులు, అరుణ్‌కుమార్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, ఏఓ చెన్నారెడ్డి, డాక్టర్ కవిత, ఆర్ఐ రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



సీబీఆర్‌కు నీరు విడుదల

కొండాపురం, జనవరి 2: గండికోట నుంచి సీబీఆర్‌కు 1500 క్యూసెక్కుల నీటిని మూడు మోటర్ల ద్వారా పంపింగ్ చేస్తున్నారు. కాగా గండికోటకు వచ్చే ఇన్‌ఫ్లో 1000 క్యూసెక్కులు ఉంది. అదేవిధంగా సర్వరాయసాగర్‌కు 200 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం గండికోట ప్రాజెక్టులో 7.8 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

రేషన్‌కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలి

కొండాపురం, జనవరి 2: అర్హులైన ప్రతి ఒక్కరు రేషన్‌కార్డుకు దరఖాస్తుకు చేసుకోవలని తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో వంద కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కావాల్సిన వారు కుటుంబ సభ్యుల గ్రూప్ ఫోటో, ఆధార్‌జిరాక్సు కాపీలు, కరెంటు బిల్లు, ఎన్నికల గుర్తింపు కార్డును సమర్పించాలని తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.

బెట్టింగ్ విషయంలో ఘర్షణ

ఎర్రగుంట్ల, జనవరి 2: స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాలీబాల్ ఆడుతూ బెట్టింగ్ విషయంలో తేడా లొచ్చి యువకులు ఘర్షణ పడ్డారు. బెట్టింగ్ పెట్టి వాలీబాల్ ఆడుతుండగా వారి మధ్య భేదాభిప్రాయాలు వచ్చాయి. దీంతో వారు కర్రలతో ఘర్షణ పడ్డారు. ఇందులో ఒకరికి గాయాలైనట్లు సమాచారం. దీంతో పోలీసులు ఇరువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

ఎస్సీ వర్గీకరణ బాధ్యత ప్రభుత్వానిదే



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న దండువీరయ్య మాదిగ

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 2: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఏపీ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్యమాదిగ పేర్కొన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణను అమలు చేశారన్నారు. 2004 వర్గీకరణను అమలు చేసే అధికారం రాష్ట్రానికి లేదని సుప్రీంకోర్టు వర్గీకరణను కొట్టివేసిందని తెలిపారు. ఆ తర్వాత చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణను పట్టించుకోవడం లేదని విమర్శించారు. పాదయాత్ర చేస్తున్న ప్రతిపక్షనాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని కోరగా వర్గీకరణ తన తండ్రి ఆశయమని, పార్లమెంటులో బిల్లు పెడితే తప్పక మద్దతిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ నెల పార్లమెంటు శీతాకాల సమావేశాలు ముగుస్తున్నందున ప్రభుత్వం అఖిల పక్షం నుంచి ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే వంద రోజుల్లో బిల్లు పెడుతామని 2012 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి బీజేపీ నాలుగు సంవత్సరాలైనా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు ఉనికికోసం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అన్యాయం జరిగితే ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను కలుస్తున్నారని దీంతో ప్రజలు తమ పార్టీలకు దూరమవుతున్నారన్న అభద్రతాభావంతో బలవంతంగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఏపీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మయ్య మాదిగ, చర్మకారుల, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం, జిల్లా అధ్యక్షుడు కొండయ్య, కోకన్వీనర్ చంద్రశేఖర్, రామసుబ్బయ్య, శ్రీరాములు, గంగాధర్ పాల్గొన్నారు.

సమస్యలపై ప్రశ్నించడానికే జన్మభూమి సభ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వరద

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 2: ప్రజలు తాము ఎదుర్కొనే సమస్యలపై ప్రశ్నించడానికే జన్మభూమి సభావేదికను వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక 1వ వార్డు బొల్లవరం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జన్మభూమి-మావూరు సభ వార్డు కౌన్సిలర్ కోన సరస్వతి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో వారు మాట్లాడుతూ జన్మభూమి సభ అనగానే రేషన్‌కార్డులు, పెన్షన్లు పంపిణీ చేసే వేదికగా ప్రజలు భావిస్తున్నారన్నారు. ప్రజలు నిత్యం ఏ సమస్యలతో సతమతమవుతున్నారో వాటిని పరిష్కరించుకోవడానికి ఈ వేదిక ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులై ఉండి రానివారెందరున్నారో అధికారుల దృష్టికి తేవాలన్నారు. అధికారులు కూడా జన్మభూమి ఉద్దేశాన్ని ప్రజలకు వివరించాలన్నారు. తాగునీటి సమస్య నుంచి, విద్యుత్ సరఫరా, రేషన్ పంపిణీ, అంగన్వాడీ విద్య, వైద్య సదుపాయాలన్నింటిపై అధికారులను ప్రశ్నించినప్పుడే పాలన మెరుగుపడుతుందన్నారు. ప్రభుత్వం లోటుబడ్జెట్‌లోనూ పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను అందజేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్లు చంద్ర న్న కానుకలు, చంద్రన్న బీమా బాండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మల్లెల లింగారెడ్డి, కమిషనర్ శేషన్న, ఆర్‌వో మునికృష్ణారెడ్డి, డిప్యూటీ తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ ఏడీ మాలకొండయ్య, శానిటరీ సూపర్‌వైజర్ రాంప్రసాద్, ఇన్‌స్పెక్టర్లు సుభాన్ సింగ్, మెప్మా సీవోలు రసూలమ్మ, ఉష, ప్రసన్నలక్ష్మి, రామాంజనేయులు, ఐసీడీఎస్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వైద్య కమిషన్ బిల్లు సరికాదు

ఐఎంఏ ప్రొద్దుటూరు శాఖ అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 2 : జాతీయ వైద్య కమిషన్ ఏర్పాటు వల్ల వైద్య ప్రమాణాలు దెబ్బతింటాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, భారతీయ వైద్యవిధాన మండలి స్థానంలో జాతీయ వైద్య కమిషన్ 2017 బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన చేయడం సరికాదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రొద్దుటూరు శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.నాగార్జున అన్నారు. మంగళవారం డాక్టర్ నాగార్జున హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 ఏళ్లుగా ఉన్న జాతీయ వైద్యవిధాన మండలిని రద్దు చేసి కొత్తగా జాతీయ వైద్య కమిషన్ 2017 బిల్లును తీసుకురావడాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తీవ్రంగా నిరశిస్తుందన్నారు. నేషనల్, స్టేట్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా 2వ తేదీ మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అత్యవసర కేసులు మినహా, ఓపీ సేవలను నిలిపివేశారన్నారు. జాతీయ వైద్య కమిషన్ బిల్లుతో దేశంలో వైద్య ప్రమాణాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. పైగా ఇందులో రాజకీయ ప్రమేయం ఎక్కువవుతుందన్నారు. అంతేగాకుండా ఎంబీబీఎస్ పూర్తి చేసిన వారు ఎగ్జిట్ ఎగ్జామ్ పాస్ కావాలనే నిబంధన ఈ కొత్త బిల్లులో పెట్టడం ఎంత మాత్రం సమ్మతం కాదన్నారు. జాతీయ వైద్య విధాన మండలిలో ఏవైనా లోటుపాట్లు ఉంటే, వాటిని సరిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే చర్యలు చేపట్టాల్సింది పోయి, వైద్య వ్యవస్థకే విఘాతం కల్గించేలా జాతీయ వైద్య కమిషన్ 2017 బిల్లు తేవడం భావ్యం కాదన్నారు. దీన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో జాతీయ స్థాయిలో ఐఎంఏ కార్యాచరణతో పెద్ద ఎత్తున వైద్యులు ఆందోళన చేపడతారని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఐఎంఏ ప్రొద్దుటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.రవికుమార్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ కె.ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ నిరంజన్‌రెడ్డిలు ఉన్నారు.

రైతు బంధు రుణాల మంజూరు

▸▸ ఏఎంసీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్, జనవరి 2: నియోజకవర్గం రైతులకు రైతు బంధు పథకం కింద ప్రొద్దుటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధుల నుంచి వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు కమిటీ చైర్మన్ బండి విజయభాస్కరరెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం తన కార్యాలయంలో 47 మంది రైతులకు వరి ధాన్యంపై రూ.64,45,000 రైతు బంధు రుణాలు మంజూరు చేశారు. రుణ మాఫీ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఫిబ్రవరిలో రుణాలిచ్చేవారన్నారు. ఈ సారి జనవరిలోనే రుణాలు ఇస్తున్నామన్నారు. వీటిని జన్మభూమిలో రైతులకు పంపిణీ చేస్తామన్నారు. మార్కెట్‌యార్డులో రైతులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకునేందుకు రైతుబజార్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఏఎంసీ నిధుల ద్వారా గ్రామాల్లో రైతు పొలాలకు లింక్ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు అనుకూలంగా ఉందన్నారు.



టీడీపీ ప్రభుత్వంలో ఒరిగిందేమీ లేదు

▸▸ జన్మభూమి సభలో దళితుడి నిలదీత

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 2: టీడీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లవుతున్నా పేదలకు, దళితులకు ఒరిగిందేమి లేదని జన్మభూమి సభలతో ప్రజలను మభ్యపెడుతున్నారని బొల్లవరానికి చెందిన దళితుడు గడ్డం నరసింహులు అధికారులపై ఆగ్రహించారు. మంగళవారం 1వ వార్డు బొల్లవరంలో జరిగిన జన్మభూమి సభలో బొల్లవరం దళితులు గడ్డం నరసింహులు ఆర్‌వో మునికృష్ణారెడ్డిని సమస్యలపై నిలదీశారు. నాలుగేళ్లుగా రేషన్ కార్డు రాలేదని, కనీసం మరుగుదొడ్డి మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు ఎస్సీలకు ఉచిత కరెంటు ఇస్తానని మోసం చేశాడన్నారు. ఉచిత కరెంటు ఇవ్వకపోగా వేలకు వేలు కరెంటు బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. నా ఇళ్లు కూలి, నేను చచ్చాక నాకు ఇంటి రుణం ఇస్తారా అని ఆగ్రహించారు. మీ రేషన్ కార్డు వద్దు, మీ మరుగుదొడ్డి వద్దు, పేదలకు ఉన్న ఒకే ఒక్క హక్కు ఓటు. ఆ ఓటు హక్కుతోనే బుద్ధి చెబుతామన్నారు. ఇందుకు ఆర్‌వో మునికృష్ణారెడ్డి మరుగుదొడ్డి వెంటనే మంజూరు చేయిస్తామని, మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

జలాశయం నీటిని వదిలితేనే...

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 2: మైలవరం జలాశయం నుంచి పెన్నానదికి నీటిని వదలాలని జన్మభూమిలో చౌడూరు మాజీ సర్పంచ్ పల్లా లక్ష్మినారాయణతో పాటు గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం సర్పంచ్ భవాని అధ్యక్షతన జన్మభూమి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ మైలవరం జలాశయం నుంచి పెన్నానదిలోకి నీరు వచ్చి ఏళ్ళు గడిచిందన్నారు. జలాశయంలో 7 టీఎంసీల నీరుందని, నీటిని పెన్నానది ద్వారా వదిలితే తమ గ్రామంతో పాటు జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, యర్రగుంట్ల మండలాలతో పాటు పలు గ్రామాలకు ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమాదేవి, మండల ప్రత్యేకాధికారి అజయ్‌కుమార్‌తో పాటు మండలంలోని పలువురు అధికారులు పాల్గొన్నారు.

కాకిరేనిపల్లె గ్రామంలో

సర్పంచ్ మొలకల ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షతన కాకిరేనిపల్లెలో జరిగిన జన్మభూమిలో 15 మంది తాము పేదలమని అంత్యోదయ కార్డులు కావాలని తహసీల్దారుకు విజ్ఞప్తి చేశారు. ఒకరు ఉంటే అర్హులు కాదని, ఇలాంటి వారికి అన్నపూర్ణ కార్డులు వస్తాయన్నారు. ఈ సందర్భంగా కామనూరు పీహెచ్‌సీ డాక్టర్ శ్రీకల్పన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం, సంతృప్తిపై విద్యార్థుల ర్యాలీ

రామాపురం, జనవరి 2 : జన్మభూమి కార్యక్రమం మంగళవారం మండలంలోని నీలకంఠ్రావుపేటలో ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థులతో కలిసి సంక్షేమం-సంతృప్తిపై ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రధానంగా పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఉపకార వేతనాలు, సివిల్ పరీక్షలకు శిక్షణ, ఇతరత్ర వాటిపై హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి వివరించారు.



సంక్షిప్తం

సంక్రాంతి కానుక పంపిణీ



చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న రమేష్‌రెడ్డి

రామాపురం, జనవరి 2 : చంద్రన్న సంక్రాంతి కానుకలను పండుగ రోజున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని నీలంట్రావుపేటలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ మహమ్మద్‌ఖాసీం, అబ్దుల్‌హమీద్, మైనార్టీ మండల నాయకులు మహబూబ్‌బాషా, మాజీ సర్పంచ్ సిరాజుద్దీన్, బాషావల్లి, డీలర్ ఆరీఫ్, కడపకూటి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన ఆరాధన ఉత్సవాలు

రామాపురం, జనవరి 2 : గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీకేవలానంద లక్ష్మీనారా యణస్వామిజీ ఆరాధన ఉత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాలకు రాయలసీమ జిల్లాల నుండే కాక కర్నాటకకు చెందిన పలువురు శ్రీస్వామిజీ భక్తులు తరలి వచ్చి స్వామిజీ మహాసమాధికి పూజలు చేశా రు. ఈ సందర్భంగా ప్రార్థనలు, భజనలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డితో పాటు పలువురు భ క్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సా ్ధనికంగా మండలంలో పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో శ్రీస్వామిజీ భక్తులు పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.

దేవళంపేటలో

వాలీబాల్ టోర్నమెంట్

సంబేపల్లె, జనవరి 2 : మండలంలోని సోమవరం గ్రామం దేవళంపేటలో మూడు రోజుల పాటు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా 11, 12, 13వ తేదీల్లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే వారు ఎంట్రీ ఫీజు కింద రూ.1000 చెల్లించి నమోదు చేసుకోవాలని తెలిపారు. విన్నర్‌గా గెలిచిన జట్టుకు రూ.22,222, రన్నర్స్‌గా గెలిచిన రూ.11,111తోపాటు టోర్నమెంట్ షీల్డును అందించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 8639608554.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందడమే లక్ష్యం

రాయచోటి, జనవరి 2 : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేర్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని మాసాపేట మార్కెట్‌యార్డులో 1, 2, 3. 31 వార్డులకు సంబంధించిన జన్మభూమి-మా ఊరు గ్రామసభ కౌన్సిలర్లు రాజమనోహర్, బాషా, ప్యారీ, రమణల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి సాధించిందన్నారు. అనంతరం ముగ్గుల పోటీలను పరిశీలించి అర్హులకు రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాజుల ఖాదర్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ నసిబున్‌ఖానం, వైస్ చైర్మన్ ఇందాదుల్లా, కోఆప్షన్ సభ్యులు సల్లావుద్దీన్, కొట్టే చలపతి, కౌన్సిలర్లు, టీడీపీ జిల్లా కార్యదర్శి జానం రవీంద్రయాదవ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సుజాత, ఉపాధ్యక్షురాలు నసీబ్‌జాన్, కార్యనిర్వాహక కార్యదర్శి మస్తాన్‌బీ, కమిషన్ శివప్రసాద్‌రాజు, డీఈ సుబ్రమణ్యం, మెప్మా అధికారి బాబా, ప్రభుత్వ న్యాయవాది జక్రియాబాషా, మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంకర్, పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కొప్పల గం గిరెడ్డి, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



శిబ్యాల గ్రామసభలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని శిబ్యాల గ్రామ క స్పాలో గ్రామ ప్రత్యేక అధికారి రామక్రిష్ణమూ ర్తి పర్యవేక్షణలో గ్రామ సర్పంచ్ చంద్రమ్మ, జెడ్పీటీసీ సరోజమ్మల ఆధ్వర్యంలో జన్మభూమి- మాఊరు గ్రామసభ జరిగింది. అర్హులకు రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అద్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షుడు అనుంపల్లె రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కోశాధికారి సుబ్బయ్యనాయుడు, సర్పంచ్ బసయ్య, మండల ప్రత్యేకాధికారి లక్ష్మికాంతమ్మ, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో సోమశేఖర్ తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రామాపురంలో..

రామాపురం, జనవరి 2 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కుమ్మరపల్లె పంచాయతీలో మంగళవారం జన్మభూమి-మా ఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు, బలహీన, మైనార్టీలకు అండగా ఉండాలని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి, ఎంపీటీసీ శ్రీదేవి, తహసీల్దార్ దేవలానాయక్, ఎంపీడీవో అబ్దుల్‌రహీం, ఎంఈవో రామక్రిష్ణుడు, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసులరెడ్డి, వైద్యాధికారి చంద్రశేఖర్, పశువైద్యాధికారి శేఖర్‌రెడ్డి, పీఆర్ జేఈ సుధాకర్, హైసింగ్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గుర్రమ్మ, వ్యవసాయ ఏఈవో మెహరాజ్, మండలశాఖ అధ్యక్షుడు వై.శేఖర్, రాంబసిరెడ్డి, రంగారెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాసాపేట జన్మభూమి గ్రామసభలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న రమేష్‌రెడ్డి, ప్రసాద్‌బాబు

లక్కిరెడ్డిపల్లెలో...

లక్కిరెడ్డిపల్లె, జనవరి 2 : కష్టపడి పిల్లలను బాగా చదివిస్తే వారి భవిష్యత్తు మీ చేతుల్లో ఉంటుందని మండల స్పెషలాఫీసర్, ఏపీడీ శివప్రసాద్ పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం పందిళ్ల పల్లె యూపీ పాఠశాలలో సర్పంచ్ చెన్నమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంఘీక సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో తోడ్పడుతున్నాయని, పిల్లలకు గురుకుల విద్యాలయాల్లో చేర్పిస్తే వారి భవిష్యత్తు ప్రభుత్వం భరిస్తుందన్నారు. 6 నుంచి ఇంటర్ వరకు గురుకుల విద్యాలయాల్లో మంచి విద్యనందిస్తుందన్నారు. అలాగే విదేశీ విద్యాపథకం, ఎన్‌టీఆర్ విద్యోన్నతి, 9 నుంచి చదివే విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఉన్నత లక్ష్యత పాఠశాలలు ప్రవేశపెట్టి పిల్లలకు ఎంతో చేయూత నిస్తుందన్నారు. ప్రీమెట్రిక్, పోస్టు మెట్రి వసతి గృహాలు, సివిల్ పరీక్షకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. వీటిని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల మెడికల్ ఆఫీసర్ రియాజ్‌బేగ్ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అలాగే అంగన్వాడీ ఆధ్వర్యంలో బాలింతలకు, గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజేంద్రరెడ్డి, ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ హైదర్ వలి, తహసీల్దార్ వెంకట్రమణ, ఏవో వెంకట్రమణారెడ్డి, ఎంఈవో చక్రేనాయక్, సూపర్‌వైజర్ నరసమ్మ, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమి- మా ఊరు ప్రారంభోత్సవంలో భాగంగా లక్కిరెడ్డిపల్లె బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు పాఠశాల నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కృపావతి, హెచ్‌ఎం జగన్మోహిణిదేవి, వీఆర్‌వో అమీర్, హెచ్‌డబ్ల్యువో మాధవీలత, రవిశంకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

గాలివీడులో..

గాలివీడు, జనవరి 2 : మండల స్థాయి అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించడానికే జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించడం జరుగుతోందని మండల ప్రత్యేకాధికారి సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెలిగల్లులో తహసీల్దార్ భవానీ, కొర్లకుంటలో ఎంపీడీవో వెంకటసుబ్బయ్యల ఆధ్వర్యంలో ఐదవ విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందజేయుట కోసమే గ్రామసభలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం శాఖల వారిగా ప్రగతి నివేదికలను అధికార బృందం గ్రామసభలలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రామాంజనేయచారి, ఏఈలు, వైద్యాధికారులు, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, సర్పంచులు చంద్రారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, డీటీ చిట్టిబాబు, ఆర్ఐ యునీత్‌కుమార్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఏపీఎం సుబ్రమణ్యం, ఏపీవో ఉమాదేవి, ఈసీ బాలమర్దిరాజు, వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు, మాజీ వక్ఫ్‌బోర్డు మెంబర్ మహబూబ్‌బాషా, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, గండిమడుగు చైర్మన్ గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె, జనవరి2: అభివృద్ధే మంత్రంగా చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నట్లు జెడ్పీటీసీ మల్లు నరసారెడ్డి తెలిపారు. మంగళవారం నారాయణరెడ్డిపల్లె గ్రామంలో సర్పంచ్ భాగ్యమ్మ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ప్రజలకు పక్కా గృహాలు, పింఛన్లు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సావిత్రి, తహసీల్దార్ చంద్రమ్మ, మండల వ్యవసాయాధికారి రమేష్‌బాబురావ్, ఎంపీడీవో రమేష్‌బాబు, ఈవోపీఆర్‌డీ నరసింహులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నోడల్ అధికారి నాగరాజు, సర్పంచ్ భర్త రంగస్వామి, ఎంపీటీసీ అలివేలమ్మ, వెలుగు ఏపీయం శ్రీనివాసులు, ఉపాధి ఈసీ వెంకటపతి, రాష్ట్ర టెక్నికల్ అసిస్టెంట్ అధ్యక్షుడు రామచంద్రయ్య, నూరెకరాల రంగారెడ్డి, జయరాం అఖండనాయక్ తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

జన్మభూమిలో వైద్య సేవలు

జన్మభూమి కార్యక్రమం సందర్భంగా ప్రజా వైద్యం, పశువైద్యంపై వైద్య పరీక్షలను ఆయా వైద్యాధికారులు సునిత వారి సిబ్బందితో కలిసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పశువైద్యాధికారి మురళీధర్‌రెడ్డి పశువులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారాన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రజలకు పౌష్టికాహారం సక్రమంగా అందుతుందా లేదా అన్న విషయంపై ప్రజలను అడిగి జెడ్పీటీసీ నరసారెడ్డి తెలుసుకున్నారు.

చిన్నమండెంలో...

చిన్నమండెం జనవరి 2 : ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలుకు వివరించి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేకాధికారి గుణశేఖర్‌పిళ్లై, ఎంపీడీఓ జీవీరమణారెడ్డి, తహసీల్దార్ మల్లికార్జునలు పేర్కొన్నారు. మండలంలోని కలిబండ గ్రామంలో మంగళవారం జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. గతంలో ఇచ్చిన అర్జీలకు లభించిన పరిష్కారాలు తెలియజేశారు. షెడ్యూలు ప్రకారం అన్ని కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానులకు, విద్యార్థులకు ఉపాకారవేతనాలు పంపిణీ చేశారు. గ్రామ సభలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, ఎంఈఓ శివనాయక్, ఏఓ నగమణి, ఈఓపీఆర్‌డీ పద్మావతి, డాక్టర్ మధుసూధన్‌రెడ్డి, ఏపీఎం విజయ, వీఆర్వో రియాజ్, కార్యదర్శి వేణుగోపాల్, అన్ని శాఖల అధికారులు, టీడీపీ నాయకులు యేయాతి, మస్తాన్ రెడ్డి , ప్రజలు పాల్గొన్నారు.



లక్కిరెడ్డిపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు



ప్రజా సంకల్ప యాత్రకు మద్దతుగా ఖాసింఖాన్

కడప, రవీంద్రనగర్ జనవరి 2 : చిత్తూరు జిల్లా వాయల్పాడులో జరుగుతున్న ప్రజా సంకల్ప యాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పి.ఖాసింఖాన్ మంగళవారం కలిసి సంపూర్ణ మద్ధతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అంజాద్‌బాష, శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీలు మిథున్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఉచిత శిక్షణకు
దరఖాస్తుల ఆహ్వానం

కడప, ఐటిఐసర్కిల్ జనవరి - 2 : నగర శివార్లులో ఉన్న ఆర్టీసీ వర్క్‌షాపు వద్ద గల సిండ్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సెల్‌ఫోన్ రిపేర్లు, సర్వీసింగ్ (పురుషులు), బ్యూటీపార్లర్ మేనేజ్‌మెంట్(మహిళలకు)30 రోజుల పాటు ఇచ్చే ఉచిత శిక్షణకు ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ లీలాప్రతాప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నుంచి 45 సంవత్సరాలు లోపు నిరుఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9440905478, 08562 200193 ను సంప్రదించాలని కోరారు.

180వ రోజుకు చేరిన
ఉక్కు దీక్షలు

కడప, రవీంద్రనగర్ జనవరి 2 : కడప కోటిరెడ్డిసర్కిల్ సాక్షిగా కడప ఉక్కుపరిశ్రమ కోసం నిర్మిరామంగా ఆర్‌సీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షలు 180వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను రాయలసీమ మత్స్యకారుల జిల్లా కార్యదర్శి చాపలసుబ్బరాయుడు దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. ఈ దీక్షలో తస్లీమ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు
స్వయం ఉపాధితో స్థిరపడాలి

కడప, ఐటిఐసర్కిల్, జనవరి 2 : ఉచిత శిక్షణలో నేర్చుకు మెలకువలను మెరుగపర్చుకుంటా మహిళలు స్వయం ఉపాధితో స్థిరపడాలని ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, సిండికేట్ బ్యాంక్ ఎల్‌డీఎం ఆంజనేయచారి పేర్కొన్నారు. సిండికేట్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కడప వారి ఆధ్వర్యంలో 30 రోజులుగా మహిళలకు ఇచ్చిన ఉచిత టైలరింగ్ శిక్షణ మంగళవారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ మహిళలను స్వయం ఉపాధి వైపున చైతన్యవంతులను చేయాలనే ఉద్దేశంతో సిండికేట్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిండ్ ఆర్‌సిటీ డైరెక్టర్ లీలాప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు టైరు ఎక్కి
యువకుడికి గాయాలు

కడప, క్రైం జనవరి 2 : కడప నగరం పాతబస్టాండ్‌లో ఆర్టీసీ అద్దె బస్సు టైరు యువకుడి కాలుపై ఎక్కడంతో కుడికాలుకు తీవ్రంగాయాలు అయినట్లు వన్‌టౌన్ రైటర్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు రాయచోటికి చెందిన వినోద్‌కుమార్ మంగళవారం ఉదయం కడపకు వచ్చాడు. తిరిగి రాయచోటికి వెళ్ళేందుకు బస్టాండుకు వచ్చాడు. రాయచోటి డిపోకు చెందిన అద్దె బస్సు వెనుకకు వచ్చి యువకుడి కాలు పైకి టైర్ ఎక్కించాడు. దీంతో వినోద్‌కుమార్ కాలికి తీవ్రగాయమైంది. చికిత్స నిమిత్తం అతడిని రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నానాపల్లెకు నానా కష్టాలు

కడప, రవీంద్రనగర్ జనవరి 2 : కడప కార్పొరేషన్ పరిధిలోని శివారు ప్రాంతమైన నానాపల్లెలో అన్నీ సమస్యలే. ఇక్కడ మెయిన్ రోడ్డు గుంతలతో అధ్వానంగా ఉంది. ఉన్న మట్టి రోడ్డులో వీధి దీపాలు సరిగా లేవు. రాత్రి పూట రావాలంటే చాలా ఇబ్బందిగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. అంతేకాకుండా మురుగు కాలువలు సరిగా లేకపోవడం వలన రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తూ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మురుగు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెంది రాత్రిపగలు తేడా లేకుండా దాడి చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి, కుళాయి పన్నులు కట్టించుకుంటున్నారే కానీ కనీసవసతులు కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



దుస్థితిలో ఉన్న నానాపల్లె మెయిన్‌రోడ్డు



రోడ్డు పైన నిల్చున్న మురుగు నీరు



మురుగు నీరంతా రోడ్డుపైనే

రోడ్లు సరిగా లేవు. దీనికితోడు ఆ రోడ్ల పై మురుగు నీరు ప్రవహిస్తుంటుంది. దోమలు అధికమై జ్వరాలకు గురి చేస్తున్నాయి. వెంటనే అధికారులు స్పందించి రోడ్లు, మురుగు కాలువలు ఏర్పాటు చేయాలి.

● నాగమునిరెడ్డి, స్థానికుడు

'ప్రొఫెసర్ సుజాత పై మతోన్మాదుల దాడులు వ్యతిరేకిద్దాం'

కడప, రవీంద్రనగర్ జనవరి 2 : సామాజిక ఉద్యమకారిణి, రచయిత, శాతవాహన విశ్వవిదాల్యయ ప్రొఫెసర్ సూరేపల్లె సుజాత పై బీజేపీ,ఆర్ఎస్ఎస్,ఏబీవీపీ మతోన్మాదుల దాడులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండగా ఉన్నాయని వాటికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి ప్రొఫెసర్‌కు అండగా ఉంటామని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.గంగాసురేష్ అన్నారు. మంగళవారం 1వ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనువు రాసిన మనుదర్శిని విద్యార్థి సంఘాల విశ్వ విద్యాలయం నుంచి నెంబర్ 25న దహనం చేశారు. అయితే భారతమాత చిత్రపటానికి అగ్గిపెట్టారని ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ వారు ఆరోపిస్తే కర్రలతో, రాళ్ళతో దాడులు చేశారని పోలీసులు ఏక పక్షంగా వ్యవహరించి కేసులు పెట్టారు. దేశంలో భావ ప్రకటన పై స్వేచ్ఛ పై కేంద్ర ప్రభుత్వాలు , రాష్ట్ర ప్రభుత్వాలు నిర్బంధాలు విధిస్తున్నారన్నారు. కుల మతాల మధ్య, చిచ్చుపెట్టి ప్రశ్నించే వారి పై దాడులు చేయడం చంపి వేయడం జరుగుతోందని మిమర్శించారు. ఈ నిరసనలో అంకుశం క్రాంతి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



నిరసనలు తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

శ్రీ విజయదుర్గాలయంలో పౌర్ణమి , రాహుకాల పూజలు

కడప, కల్చరల్ జనవరి 2 : నగరంలోని శ్రీ విజయదుర్గాలయంలో మంళవారం పౌర్ణమి, రాహుకాల పూజలు ఘనంగా జరిగాయి. ఆల య స్థాపకుడు దుర్గా మల్లికార్జునరావు, దుర్గాప్రసాద్, ఉభయదార్లతో కలిసి పుణ్యానదీ జలాలతో నింపిన 9 పవిత్ర కలశాలను ఆలయం చుట్టూ మంగళవాయిద్యాల నడుమ ప్రదక్షణలు చేసి ఆలయ ప్రధానార్చకుడు ఫణిభూషణశర్మకు అందించగా ఆయన అభిషేకం జరిపించారు. 108 దీపాలతో దీపాలంకరణ సేవ, పల్లకి సేవలు, నిర్వహించారు. ప్రతి పౌర్ణమికి విశేష పూజలు, సేవలు, హోమ, కార్యక్రమాలు నిర్వహిస్తామని దుర్గాప్రసాద్ తెలియజేశారు.



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు, పూజలుచేస్తున్న భక్తులు

'మీ సేవలు మరువలేనివి'



ఎస్ఐ సయ్యద్‌ను సన్మానిస్తున్న ఆర్ఐ విజయ్‌కుమార్

కడప, క్రైం జనవరి 2 : పోలీసు శాఖలో మీరు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన ఎస్ఐ సయ్యద్‌మియా,ఆర్ఎస్ఐ ప్రసాద్‌రావు, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారెడ్డికి సన్మాన కార్యక్రమం మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ పోలీసుశాఖలో చేరినప్పటి నుంచి అనుక్షణం ప్రజల కోసం పని చేస్తున్న వీరి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. పదవీ విరమణ పొందిన వారు కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజశేఖర్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఆర్ఎస్ఐ ని సన్మానిస్తున్న అధికారులు

ఎంఈవో నారాయణకు
ఘన సన్మానం



ఎంఈవోను సన్మానిస్తున్న ఎస్టీయూ నాయకులు

కడప, ఎర్రముక్కపల్లె జనవరి 2 : జిల్లా ఎంఈవోల సంఘం అధ్యక్షుడిగా ఎంపికైన నేపథ్యంలో ఎంఈవో నారాయణను ఎస్టీయూ నగర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నగర అధ్యక్షుడు మహబూబ్‌బాష, కార్యదర్శి అబ్దుల్‌వాజిద్, రాష్ట్ర నాయకులు బాష, సనావులావుల్లా, రమణారెడ్డి, జిల్లా నాయకులు హైదర్ వల్లి, సాదిక్, అస్లాం, రెడ్డినాయక్ తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు నియోజకవర్గం

కాశినాయన - బి.కోడూరు - అట్లూరు

ఎన్జీఓ ప్రెసిడెంట్‌గా సాదు వెంకటేశ్వర్లు



పోరుమామిళ్ల, జనవరి 2 : ఏపీఎన్జీఓ అసోషియేషన్ బద్వేలు యూనిట్ అసోషియేట్ ప్రెసిడెంట్‌గా ఆరోగ్యవిద్యాధికారి సాదు వెంకటేశ్వర్లును ఎన్నుకున్నా రు. ఇందుకు సహకరించిన జిల్లా ఏపీసీ చైర్మన్ శివారెడ్డికి, బద్వేలు జేఏసి చైర్మన్ సాంబశివారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



అమగంపల్లె గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కాశినాయన, జనవరి 2 : తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని బద్వేలు ఎమ్మెల్యే తిరువీధి జయరాములు, యోగివేమన పాలక మండలి సభ్యురాలు ఎన్‌డి విజయజ్యోతి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అమగంపల్లె, ఇటుకుళ్లపాడు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి, మా ఊరు కార్యక్రమాల్లో వారు పాల్గొని ప్రసంగించారు. మొదట గ్రామాల్లో అధికారులు ర్యాలీ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పై కార్యక్రమాల్లో పాల్గొన్న నేతలు ఇరువురూ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి పెన్షన్, ఎన్టీఆర్ గృహాలు, చంద్రన్నకానుకలు, రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, యువతకు ఉపాధికోసం సబ్సిడీ రుణాలు, చంద్రన్నభీమా, తదితర సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. కరువుజిల్లా అయిన కడపకు కృష్ణ జలాలను తెప్పించడంలో ఏ ముఖ్యమంత్రి చూపించనంత చొరవ చంద్రబాబు చూపించాడని కొనియాడారు. అనంతరం సభలో పలువురు లబ్ధిదారులకు చంద్రన్నకానుకలు, రేషన్‌కార్డులు అందజేశారు. ప్రారంభరోజైన మంగళవారం 2 పంచాయతీలకు కలపి 50 కొత్త రేషన్‌కార్డులు మంజూరు అయినట్లు అధికారులు తెలిపారు. ఈ రెండు గ్రామ సభల్లో మొత్తం 60 అర్జీల వరకు వచ్చాయన్నారు. కార్యక్రమాల్లో అమగంపల్లె సర్పంచ్ రఫీమున్నీసా, ఇటుకుళ్లపాడు సర్పంచ్ రేణుక, ఎంపీడీఓ సృజన్‌కుమార్, తహసీల్దార్ రాజేష్ ఉదయసంతోష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అల్లాబకాస్, ట్రాన్స్‌కో ఏఇ రంగారెడ్డి, డిటి వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ శ్రీనివాసులు, ఏపీఎం ఆంజనేయులు, ఏపీఓ చంద్రశేఖర్, ఎంపీటీసీ దేవరాజు, టీడీపీ నాయకులు వెంకటసుబ్బయ్య, గురుమూర్తి, ఇతర నాయకులు ఖాజా, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం

కలసపాడు, జనవరి 2 : పేదల అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం ఎమ్మెల్యే తిరువీధి జయరాములు పేర్కొన్నారు. మంగళవారం ఎగువరామాపురం, ఎగువతంభళ్లపల్లెలలో 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఎగువతంభళ్లపల్లె గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. జన్మభూమి కార్యక్రమంలో అధికారులు అందరూ గ్రామాల్లోకి వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. ఈసందర్భంగా రేషన్‌కార్డులు, పెన్షన్ల పంపిణీ చేసి ప్రతి పేదకుటుంబంలో వెలుగులు నింపడమే ప్రభుత్వ ఆశయమని ఆయన తెలిపారు.



సీమంతం నిర్వహిస్తున్న విజయజ్యోతి

ఎగువరామాపురం గ్రామంలో వైవీయూ పాలక మండలి సభ్యురాలు మహిళలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలందరూ కలసికట్టుగా రాబోయే ఎన్నికల్లో టీడీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమాలను సర్పంచ్‌లు దేవి, మహబూబ్‌బాషల అధ్యక్షతన నిర్వహించారు. తహసీల్దార్ రాజేంద్ర, ఎంపీడీఓ మైథిలి, ఆయాశాఖల అధికారులు, నాయకులు సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జయరాములు

ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలి

పోరుమామిళ్ల, జనవరి 2 : ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించాలని, అలా లేకుంటే ఉపేక్షించే ప్రసక్తేలేదని ఎమ్మెల్యే జయరాములు అన్నారు. మంగళవారం పోరుమామిళ్ల మండలంలోని నాగులకుంట్ల, పుల్లివీడు ప్రాంతాల్లో జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఆయన చేసే అభివృద్ధిని చూడలేక కొందరు విమర్శలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చేసిన సహకారాన్ని ఎన్నటికీ మరువరాదన్నారు. బద్వేలు పోరుమామిళ్ల రోడ్డుకు రూ. 37 కోట్లు నిధులు మంజూరయ్యాయని, అందులో 4 రీచ్‌లకు సంబంధించి అగ్రిమెంట్లు జరగాల్సి ఉందన్నారు. కానీ కొందరు తాను పర్సంటేజీలు తీసుకున్నానని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. తాను మామూళ్లు తీసుకున్నట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాలు విసిరారు. అనంతరం చంద్రన్న కానుకలను, కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ క్రిష్ణమూర్తి, ఎంపీడీఓ రామక్రిష్ణయ్య, తహసీల్దార్ శేషారాంసింగ్, ఇఓపీఆర్డీ ముజఫర్ రహీం, టేకూరుపేట సర్పంచ్ నగరి భైరవప్రసాద్, టీడీపీ మండలపార్టీ అధ్యక్షుడు రాజీవ్‌బాష, వైద్యవిధాన పరిషత్తు చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాళ్లపల్లె నరసింహులు, డాక్టర్ శివక్రిష్ణ, పుల్లీడు సర్పంచ్ సువార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సంక్రాంతికి మొల్ల విగ్రహావిష్కరణ

గోపవరం, జనవరి 2 : మొల్ల పర్యాటక హరిత రెస్టారెంట్ భవనం ఎదుట నూతనంగా ఏర్పాటుచేసిన మహాకవయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని ఈ నెల 13వ తేదీ కవులతో, సాహితీవేత్తలతో ఆవిష్కరిస్తున్నట్లు మొల్ల సాహితీపీఠం అధ్యక్షుడు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు తెలిపారు. ఆవిష్కరణకు సిద్ధం చేస్తున్న సందర్భంగా మొల్ల విగ్రహసన్నిధిలో మంగళవారం ఆయన పీఠం సభ్యులతో కలసి విలేఖరులతో మాట్లాడారు. కార్యక్రమంలో ధర్మతేజ, సీవీరావు, శివ, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, చెన్నయ్య పాల్గొన్నారు.

రేషన్‌కార్డులకు దరఖాస్తులు చేసుకోండి

బి.కోడూరు, జనవరి 2 : పేదరికానికి దిగువన ఉన్న అన్ని రకాల సంచార జాతుల కులస్థులు రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకుంటే అక్కడికక్కడే అందజేస్తామని తహసీల్దార్ దుగ్గిరెడ్డి పేర్కొన్నారు. హిజ్రాలు, చెంచులు, యానాదులు, షెడ్యూల్డ్ తెగలు, సంచార జాతులకు చెందిన వారి స్థితిగతులను తెలుసుకొని వారి దరఖాస్తులను పరిశీలించి 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరుగుతున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో తెల్లరేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. అర్హులైన వారు కుటుంబ సభ్యుల గ్రూపుఫొటో, ఆధార్ జిరాక్స్ కాపీలు, విద్యుత్తుబిల్లు, లేదా ఓటు గుర్తింపుకార్డు తీసుకురావాలని ఆయన తెలిపారు.

తెలుగుభాషా పరిరక్షణా సంవత్సరం ప్రకటన హర్షనీయం

పోరుమామిళ్ల, జనవరి 2 : 29వ పుస్తక మహోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2018 సంవత్సరాన్ని తెలుగుభాషా పరిరక్షణా సంవత్సరంగా ప్రకటించడంపట్ల రచయిత బొల్లు రామ్మోహన్ హర్షం ప్రకటించారు. అంగన్వాడీ నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతున్నామని, మంత్రులు ప్రకటనలు చేస్తున్నారని, మరి ఏవిధంగా భాషను కాపాడుకోవాలో, విధివిధానాలను రూపొందించి ఈ ఉత్సవాల్లో ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడుకు సూచించినట్లు, అమరావతి నగరంలో భవనాలకు తెలుగుబాషలో పేర్లు పెట్టాలన్నారు.

నేడు రంపాడు, సావిశెట్టిపల్లెలో జన్మభూమి సభలు

కాశినాయన, జనవరి 2 : మండలంలోని రంపాడు, సావిశెట్టిపల్లె గ్రామాల్లో ఆయా పంచాయితీ సర్పంచ్‌ల అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ సృజన్‌కుమార్ తెలిపారు. పై పంచాయితీల పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ సభలో పాల్గొని పెన్షన్లుకానీ, ఎన్టీఆర్ గృహాలుకానీ, ఇతర సమస్యలపై అర్జీలు అందజేయవచ్చన్నారు.

సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అమలు



రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ బైసాని ప్రతాప్‌రెడ్డి

బద్వేలు, జనవరి 2 : టీడీపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలుచేస్తూ... అర్హులైన వారందికీ సంక్షేమ పథకాలు అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారని ఎంపీపీ బైసాని ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం బద్వేలు మండలంలోని కొంగలవీడు గ్రామ పంచాయతీలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమ సమర్థతను నిరూపించుకుంటూ ప్రజలకు ఎక్కడా కష్టాలు రాకుండా పరిపాలనను కొనసాగిస్తున్నారన్నారు. బద్వేలు నియోజకవర్గానికి బ్రహ్మంసాగర్ నుంచి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలుగు గంగనీటిని అందించి, ఎండిపోతున్న పంటలను కాపాడిందని తెలిపారు. ప్రజలవద్దకే అధికారులను పంపించి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి మనోహర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేష్, తహసీల్దార్ మాధవక్రిష్ణారెడ్డి, ఎంఈఓ రామచంద్రయ్య, ఆర్‌ఐ శ్రీనివాస్, తిప్పనపల్లె ఎంపీటీసీ ఈశ్వరమ్మ, టీడీపీ నాయకులు వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

పోరుమామిళ్ల, జనవరి 2 : ఉపాధిహామీ పనులు కల్పించడంపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని వ్యకాసా నాయకులు వీరయ్య పేర్కొన్నారు. పేదరికంలోని కూలీలకు, వ్యవసాయదారులకు, మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందడానికి కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ప్రవేశపెట్టినప్పటికీ, ప్రస్తుత పాలకులు చట్టాన్ని అమలు పరచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని పోరుమామిళ్ల, బి.కోడూరు, కలసపాడు, కాశినాయన, బద్వేలు, అట్లూరు, గోపవరం మండలంలోని పేదలు పనులు లేక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, స్వచ్ఛభారత్‌పై దృష్టినిలిపి, ఉపాధి నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

వాయిద్య కళాకారుల సమస్యలను పరిష్కరించాలి

బద్వేలు, జనవరి 2 : వాయిద్య కళాకారుల సమస్యలను పరిష్కరించాలని నాయీబ్రాహ్మణ సేవా సంఘం కార్యదర్శి శివశంకర్ అన్నారు. మంగళవారం త్యాగరాజు కాలనీలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాలయాల్లో పనిచేస్తున్న వాయిద్య కళాకారుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 1500 వాయిద్యకళాకారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలన్నారు.

వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా యువజనోత్సవాలు

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 2 : వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం యువజనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ 1, 2 యూనిట్ల ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ నిర్మాణంలో యువత పాత్ర అన్న అంశంపై వక్తృత్వ, వ్యాసరచనపోటీలు నిర్వహించారు. రంగుల పోటీలు, క్విజ్ పోటీలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. గెలుపొందిన వారికి జిల్లాస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.

దుకాణాల తనిఖీ

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్, జనవరి 2: ప్రొద్దుటూరులో మంగళవారం వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తనిఖీలు చేశారు. స్థానిక గాంధీరోడ్డులోని అన్ని రకాల వ్యాపారాలు, దుకాణాలను తనిఖీ చేశారు. లైసెన్సులు, బోర్డులు లేని దుకాణాలకు నోటీసులు జారీ చేశారు. వ్యాపారులు వారి వార్షిక టర్నోవర్ మేరకు జీఎస్టీ పరిధిలోకి వచ్చేవారంతా లైసెన్సులు తీసుకోవాలన్నారు. కాంపోషన్ పరిధిలోని వారు వినియోగదారుల నుంచి జీఎస్టీ వసూళ్లు చేయకూడదన్నారు. ఆ మేరకు బోర్డులు పెట్టాలన్నారు. ప్రొద్దుటూరు సీటీవో కుమార్, ఏసీటీవోలు ఖాజామొహిద్దీన్, గంగాధర్, సిబ్బంది, సునీల్ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు. ఆరుగురికి నోటీసులిచ్చారు.

ఓపీ సేవల నిలిపివేత

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 2 : కేంద్ర ప్రభుత్వం జాతీయ వైద్య కమిషన్ బిల్లు తేవడాన్ని నిరశిస్తూ నేషనల్, స్టేట్ ఐఎంఏ పిలుపు మేరకు ప్రొద్దుటూరులోని ప్రైవేట్ వైద్యులు తమ హాస్పిటల్‌లో మంగళవారం ఓపీ సేవలను నిలిపి వేశారు. కేవలం అత్యవసర కేసులకు మాత్రమే వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా బొల్లవరంరోడ్డులో ఉన్న ఐఎంఏ హాల్‌లో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నాగార్జున అధ్యక్షతన వైద్యుల సమావేశం జరిగింది. సమావేశంలో జాతీయ వైద్య కమిషన్ వల్ల వైద్య వ్యవస్థకు కలిగే నష్టాల గురించి చర్చించి, పలు తీర్మానాలను చేశారు. జాతీయ వైద్యవిధాన మండలిని యధాతధంగా కొనసాగించాలని తీర్మానం చేస్తూ, జాతీయ వైద్య కమిషన్ 2017 బిల్లును ఉపసంహరించుకోవాలంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానం చేశారు. అనంతరం ప్రొద్దుటూరు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రంను అందించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రొద్దుటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.రవికుమార్, ఉపాధ్యక్షులు డాక్టర్ సువర్ణ, డాక్టర్ పద్మలత, డాక్టర్ నాగేంద్ర, కోశాధికారి డాక్టర్ వైఎం రంగారెడ్డి, సీనియర్ వైద్యులు త్యాగరాజరెడ్డి, నాగదస్తగిరిరెడ్డి, లక్ష్మినరసయ్య, వైవీ రామమునిరెడ్డి, పట్టణంలోని ప్రైవేట్ వైద్యులు హాజరయ్యారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 2: పేదలందరికి సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తామని రానివారెవ్వరూ నిరుత్సాహ పడవద్దని రాష్ట్ర పౌరసరఫరాల చైర్మన్ మల్లెల లింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక 3, 4 వార్డుల్లో కౌన్సిలర్లు రామాంజనేయరెడ్డి, కాకుమాని ఆనంద్‌ల అధ్యక్షతన వైఎంఆర్ కాలనీ, మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జన్మభూమి-మావూరు సభ జరిగింది. ఈ సభలో లింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడ మంజూరు చేయని విధంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 2017లో 14 వేలు, 2018లో వేలు రేషన్‌కార్డులు మంజూరు చేశామన్నారు. రేషన్‌కార్డు ఉంటే అన్ని సంక్షేమ పథకాలకు అర్హులుగా ఉన్నట్లన్నారు. రేషన్‌కార్డులో పింఛన్లు, ఇళ్లస్థలాలు, రుణాలు అందుతాయన్నారు. చైర్మన్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ 2014 తర్వాత కట్టిన ఇళ్లకు కూడా బిల్లులు చెల్లిస్తారన్నారు. వైస్‌ఛైర్మన్ జబివుల్లా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రుణాలు టీడీపీ ప్రభుత్వంలోనే అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, కమిషనర్ శేషన్న, టీపీవో శివ



3, 4 వార్డుల్లో చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న ఛైర్మన్ రఘు, లింగారెడ్డి

గురుమూర్తి, సీవో లావణ్య, రసూలమ్మ, డీటీ చంద్రశేఖర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

● 2వ వార్డులో...

రెండవ వార్డులో మాజీ ఛైర్మన్, వార్డు కౌన్సిలర్ గురివిరెడ్డి అధ్యక్షతన జన్మభూమి-మావూరు సభ రెండవ వార్డు మున్సిపల్ హైస్కూలులో జరిగింది. ఈసభలో లింగారెడ్డి, రఘురామిరెడ్డిలు మాట్లాడుతూ పెన్షన్లు వెయ్యి రూపాయలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ శేషన్న, మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మాజీ ఇన్‌ఛార్జి ఛైర్మన్ ముక్తియార్, వైస్‌ఛైర్మన్‌జబివుల్లా, కౌన్సిలర్లు బాబయ్య, మాజీ కౌన్సిలర్ ఇ.వి. సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అవార్డు ఇస్తామన్నా ఆసక్తి చూపని ఉపాధ్యాయులు

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 2 : విద్యతోనే బీసీల అభివృద్ధి సాధ్యమని భావించి విద్యాబోధన చేశారు. సావిత్రాభాయ్‌పూలే బీసీ మహిళలకు పాఠాలు బో ధించి మొదటి ఉపాధ్యాయురాలుగా గుర్తింపు పొందారు. జనవరి 3వ తేదీ సావిత్రాభాయ్‌పూలే జయంతి సందర్భంగా ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సావిత్రిభాయ్ పూలే అవార్డుతో రాష్ట్ర ప్రభుత్వం సత్కరిస్తోంది. అ వార్డు ఇస్తామంటే ఎవరైనా ఉత్సాహంగా ముందుకొస్తారు. అవార్డుకోసం దరఖాస్తు చేసుకోమని ప్రభుత్వం ప్రకటించినా మండలంలోని మహిళా ఉపాధ్యాయులు ఒక్కరు కూడా దరఖాస్తు చేసుకోకపోవడం గమనార్హం. ప్రొద్దుటూరు మండలంలో మున్సిపల్, మండల పరిషత్, జిల్లాపరిషత్ ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు మొత్తం 125 పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అంకితభావంతో విద్యాబోదన చేస్తున్న ఉపాధ్యాయులు అనేక మంది ఉన్నారు. గత సంవత్సరం వైవీఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూలుకు చెందిన బీబీఆయేషా అప్పటి ఉపాధ్యాయుల కృషితో ఇన్‌స్పైర్ జాతీయ ప్రదర్శనలో పాల్గొంది. అలా అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు మండలంలో ఎందరో ఉన్నారు. అటువంటి ఉపాధ్యాయులను ప్రోత్సహించి స్ఫూర్తినింపడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సావిత్రిభాయ్‌పూలే అవార్డును ఇవ్వాలని నిర్ణయించారు. మండలంలో మొత్తం 674 మంది ఉపాధ్యాయులు ఉండగా ఉపాధ్యాయులు 305 మయంది, ఉపాధ్యాయునిలు 369 మంది ఉన్నారు. మండలంలో మహిళా ఉపాధ్యాయులే ఎక్కువగా ఉన్నారు. గత సంతవ్సరం 18 సంవత్సరాల సర్వీసు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొనగా ఈ సంవత్సరం 20 సంవత్సరాలు సర్వీసు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గత సంవత్సరం నలుగురు ఉపాధ్యాయునులు దరఖాస్తు చేసుకోగా ఒక్కరికీ అవార్డు ఇవ్వలేదు. దీంతో మహిళా ఉపాధ్యాయునులు ఆసక్తి చూపడం లేదని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం

మైలవరం, జనవరి 2 : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని శాసనమండలి విప్, ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కల్లుట్ల గ్రామంలో జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో బాగుండాలి, పది కాలాలు పచ్చగా ఉండాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. జన్మభూమి కార్యక్రమంలో రేషన్ కార్డులు లేనివారు పింఛన్లు, గృహాలు, రెవెన్యూ సమస్యలు తదితర సమస్యలను జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులు తమ సమస్యలను దరఖాస్తులు పూర్తి చేసి అధికారులకు అందిస్తే సంబందిత అధికారులు సమస్యలను త్వరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అర్హులైనవారికి లబ్ధిచేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. 2016-17 సంవత్సరానికి శనగ పంటకు ఇన్సురెన్స్ రాలేదని, పలువురు రైతులు పీఆర్ దృష్టికి తెచ్చారు. అలాగే దాల్మియా పరిశ్రమలో బ్లాస్టింగ్ చేయడం వలన గ్రామంలో ఇళ్లకు నెర్రలు చీలి పడిపోయే స్థితికి వస్తున్నాయని, న్యాయం చేయాలని కమ్మవారిపల్లె గ్రామస్థులు ఎమ్మెల్సీ దృష్టికి తె చ్చారు. అంగన్వాడీ కేంద్రానికి కాంపౌండ్ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను జన్మభూమి సభలో తెలిపారు. అనంతరం శ్రీమంతాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబాపురం రమణారెడ్డి, మాజీ మండలాధ్యక్షులు పొన్నపురెడ్డి గిరిధర్ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు మల్లెల గురివిరెడ్డి, జిల్లావాణిజ్య కార్యదర్శి రామమోహన్ రెడ్డి, ఎంపీటీసీ పెద్ద పుల్లారెడ్డి, సీడీపీవో హైమావతి, తహసీల్దారు షేక్ మొహిద్దీన్, మండలాధికారులు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

సంక్షిప్తం



ఆరోరోజూ కొనసాగిన దీక్ష

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 2: జనవరి 2వ తేదీన 77 మంది చేనేతకార్మికులకు పింఛన్లు పంపిణీ చేస్తామని ఛైర్మన్ రఘురామిరెడ్డి, కమిషనర్ శేషన్నలు చెప్పిన మాట నిలుపుకోలేదని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మురళీధర్‌రెడ్డి అన్నారు. చేనేతకార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం 6వ రోజుకు చేరుకుంది. దీక్షకు మద్ధతుగా పాల్గొన్న మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ కమిషనర్ శేషన్న టీడీపీ నేతల తొత్తుగా వ్యవహరించడం స్పష్టమైనదన్నారు. బండారు సుబ్రమణ్యం, కాటం ఈశ్వరయ్య, బాలకొండయ్య, లక్ష్మినారాయణ, అన్నపూర్ణ, లక్ష్మిదేవి, చౌడం లక్ష్మిదేవి, చెన్నా సుబ్బలక్షుమ్మ, చిన్న వెంకటేశ్వర్లు దీక్షలో కూర్చున్నారు. వైసీపీ నేతలు కౌన్సిలర్లు శివకుమార్‌యాదవ్, చిన్నరాజు, పెంచలయ్యలు పాల్గొన్నారు.



అవినీతిపై విచారించండి- బీజేపీ

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 2: నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన స్థానిక నందిని క్లాత్ కాంప్లెక్స్ క్రమబద్ధీకరించడంలో భారీ అవినీతి జరిగిందని బీజేపీ సీనియర్ నేత లక్ష్మిరెడ్డి, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్ పేర్కొన్నారు. నందిని కాంప్లెక్స్‌పై చర్యలు తీసుకోవాలని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ దేవయానికి వినతిపత్రం అందజేశారు.

వేరుశనగ కొనుగోళ్లు నిలిపివేత

ప్రొద్దుటూరు, జనవరి2 : రైతుకు మద్ధతు ధ ర కల్పిస్తూ ప్రభుత్వం ఆయిల్‌ఫెడ్ ద్వారా కొ నుగోళ్లు చేస్తున్న వేరుశనగకాయల కొనుగోళ్లను ఎర్రగుంట్ల కేంద్రంలో తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ పురుషోత్తంరెడ్డి తెలిపారు. గోడౌన్ల సమస్య కారణంగా సోమవారం వరకు కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. గోడౌన్లు ఖాళీ లేకపోవడం వలన కొనుగోలు చేసిన సరుకును ఉంచుకునే తగిన స్థలం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని ఈనెల 8వ తేదీ సోమవారం నుంచి ఎర్రగుంట్ల కేంద్రంలో యథావిధిగా వేరుశనగకాయల కొనుగోళ్లు కొనసాగుతాయని ఆయన వివరించారు.

ప్రభుత్వ సంక్షేమం బహు సంతృప్తి కరం

గాలివీడు, జనవరి 2 : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉన్నాయని స్థానిక ఎస్సీ వసతి గృహ సంక్షేమాధికారి కైలాస్‌నాథ్ ఎస్సీ వసతి గృహం నుంచి బస్టాండు వరకు వసతి గృహ విద్యార్థినీ, విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి బస్టాండులో మానవహారం ఏర్పాటు చేశారు.



సంక్షిప్తం

సమ దుస్తులు సమానత్వాన్ని కలిగిస్తాయి



విద్యార్థులకు సమదుస్తులను పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు

సంబేపల్లె, జనవరి 2 : విద్యార్థుల్లో సమ దుస్తులు సమానత్వాన్ని కలిగిస్తాయని బొగ్గులవారిపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లమల రామాంజులు తెలిపారు. ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థికి రెండు జతలు సమదుస్తులను అందించింది. ఒక్కొక్క విద్యార్థికి రూ.360 చొప్పున ప్రభుత్వం చెల్లించి రెండు జతల యూనిఫాంను అందించినట్లు తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందాల్సిన ఈ సమదుస్తులు కొన్ని సమస్యల కారణంగా జనవరిలో పిల్లలకు అందాయన్నారు. బొగ్గులవారిపల్లె ప్రాథమిక పాఠశాలలో 32 మంది విద్యార్థులకు సహోపాధ్యాయులు రంజిత్‌నాయక్‌తో కలిసి బట్టలను పంపిణీ చేశారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

గాలివీడు, జనవరి 2 : పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను మండల విద్యాశాఖాధికారి పెంచలయ్య ఆధ్వర్యంలో మంగళవారం మండల ప్రధాన కార్యదర్శి రమణ సమక్షంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హపీజుల్లా, ఉపేంద్ర, గౌరవాధ్యక్షులు రమణయ్య, లక్షుమయ్య, సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశాలు

లక్కిరెడ్డిపల్లె, జనవరి 2 : లక్కిరెడ్డిపల్లె క్లస్టర్ పరిధిలోని రామాపురం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె మండలాల్లో ఉన్న నిరుద్యోగ మహిళలకు డీఆర్‌డీఏ తరపున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు డీఆర్‌డీఏ ఏపీఎంల్యులు ధర్మరాజు, శ్రీనివాసులరెడ్డిలు తెలిపారు. 10 నుంచి డిగ్రీ వరకు చదువుకున్న మహిళలకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 5వ తేదీన కడప టీటీడీసీ నందు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రైజింగ్ స్టార్ మొబైల్ కంపెనీ నందు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. వయస్సు 19 నుంచి 26 సంవత్సరాలలోపు కలిగి ఉండాలన్నారు. ఆధార్, రేషన్‌కార్డు, తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్టు జిరాక్సు తీసుకుని హాజరుకావాలన్నారు.

తిరుమల, తిరుపతి దేవస్థానం

క్యాలెండర్ల ఆవిష్కరణ



టీటీడీ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ప్రసాద్‌బాబు

రాయచోటిటౌన్, జనవరి 2 : పట్టణంలోని 23వ వార్డులో కౌన్సిలర్ భర్త చెంగా ఈశ్వరయ్య ఆధ్వర్యంలో మంగళవారం తిరుమల, తిరుపతి దేవస్థానం క్యాలెండర్లను టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు ఆవిష్కరించారు. అనంతరం వార్డులోని ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరుమల, తిరుపతి దేవస్థానం క్యాలెండర్లు ఎంతో పవిత్రమైనదన్నారు. ఈ క్యాలెండర్లను వార్డులోని ప్రజలకు అందజేయడం పవిత్ర కార్యమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆనందరెడ్డి, అమర్‌నాథ్, న్యాయవాది సతీష్‌కుమార్‌రెడ్డి, మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పేదల కుటుంబాల్లో సంతోషం కోసమే చంద్రన్న కానుకలు

రాయచోటిటౌన్, జనవరి 2 : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పేదల కుటుంబాల్లో సంతోషం చూడడం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్నారని టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామం రాజులకాలనీ చౌకదుకాణం, దిగువ అబ్బవరం గ్రామం నక్కావాండ్లపల్లె చౌకదుకాణాలలో ఆయన లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పరితపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కోశాధికారి సుబ్బయ్యనాయుడు, సర్పంచ్ బసయ్య, టీడీపీ నాయకులు శ్రీధర్‌రాజు, జయరాం, గండికోట సుధాకర్, డీలర్ గంగయ్య, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రాలయానికి చేరుకున్న దివ్యదర్శనం భక్తులు

రాయచోటిటౌన్, జనవరి 2 : అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలానికి చెందిన దివ్యదర్శనం భక్తులు నాలుగు వాహనాల్లో 200 మంది మంగళవారం రాయచోటి వీరభద్రాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ ఈవో మంజుల ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం దివ్యదర్శనం భక్తులు వీరభద్రుడితో పాటు భద్రకాళీ అమ్మవారిని, వినాయకుడు, అఘోరలింగేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్య, కృష్ణయ్యస్వాములు వీరభద్రాలయం చరిత్ర, విశిష్టత గురించి భక్తులకు తెలియజేశారు.



ఆలయం గురించి వివరిస్తున్న అర్చకులు

సినిమా గ్రేడ్

రాయచోటి	
ప్రసాద్	: 2 కంట్రీస్
గౌతమ్	: హలో
సాయి	: ఎంసీఏ
సోనిరాజ్	: సప్తగిరి ఎల్‌ఎల్‌బీ

వైద్యమిత్రల కేసును వెనక్కి తీసుకోవాలి

» ముఖ్యమంత్రికి వైద్యమిత్రల వేడుకోలు

రాయచోటిటౌన్, జనవరి 2 : సుప్రీం కోర్టులో వైద్యమిత్రల కేసును ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును జిల్లాలోని ఎన్‌టీఆర్ వైద్యసేవ వైద్యమిత్రలు, ఇతర సిబ్బంది వేడుకుంటున్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా వారు బహిరంగ లేఖ రాశారు.

పథకం ప్రారంభం నుంచి చిత్తశుద్ధితో పనిచేస్తూ పథకం విజయవంతం కోసం విశేష కృషి చేయడం వల్లనే పథకం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పేరు ప్రఖ్యాతలు పొందుతోందని వారు తెలుపుతున్నారు. పథకం ప్రారంభంలోనే తమను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా తమ ఉద్యోగ నియామకాలు జరిగాయని, తామందరం డిగ్రీ, ఆపైన విద్యార్హతలు గల పట్టభద్రులమేనన్నారు. అయితే ప్రభుత్వం తమ స్థానంలో నర్సింగ్ విద్యార్హతలున్న వారు కావాలని జనవరి-2016 లో జీవోనెంబర్ 28ని విడుదల చేసిందన్నారు. సదరు జీవో వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది రోడ్డున పడతామని ప్రభుత్వానికి కాళ్లా వేళ్లా పడినా ఫలితం కలగకపోయేసరికి వీలులేని పరిస్థితుల్లోనే హైకోర్టును ఆశ్రయించామన్నారు. గౌరవ హైకోర్టు మాకేసును పూర్తిస్థాయిలో విచారించి సదరు జీవోను రద్దు చేస్తూ తమను యథావిధిగా కొనసాగించాలని, జీవో నెంబర్ 151 ప్రకారం వేతనాలు కూడా చెల్లించాలని తీర్పు కూడా ఇచ్చిందన్నారు. అయితే ప్రభుత్వం సదరు తీర్పుపై సుప్రీం కోర్టులో అప్పీలు చేసిందని తెలిపారు. హైకోర్టులోనే తాము ఆర్థికంగా, మానసికంగా చితికిపోయామని, ఇక సుప్రీం కోర్టులో కేసును వాదించుకునే శక్తి తమకులేదని వారు ముఖ్యమంత్రికి విన్నవిస్తున్నారు.

తమను మానవతా దృక్పథంతో యధావిధిగా కొనసాగించేలా దయచూపాలంటూ వారు ప్రార్థిస్తున్నారు. ముఖ్యమంత్రి దయార్ద్ర హృదయంతో వైద్యమిత్రల కేసును సుప్రీం కోర్టులో వెనక్కి తీసుకుని వైద్యమిత్రల సంక్షేమానికి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

కోడిపందెం రాయుళ్లు అరెస్టు

సంబేపల్లె, జనవరి 2 : మండలంలోని శెట్టిపల్లె గ్రామం బుర్రావాండ్లపల్లె సమీప పొలాల దగ్గర కోడిపందాలు ఆడుతున్న కోడిపందెం రాయుళ్లపై హెడ్‌కానిస్టేబుల్ చంద్రనారాయణ మంగళవారం దాడులు నిర్వహించారు. నలుగురు కోడిపందెం రాయుళ్లను పట్టుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రెండు కోడిపుంజులు, రూ.2,450 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపర్చనున్నట్లు తెలిపారు.

మంత్రి ఆది చేతుల మీదుగా ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

కడప, ఎర్రముక్కపల్లె జనవరి 2 : మార్కెటింగ్‌శాఖ మాత్యులు ఆదినారాయణరెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుర్రయ్య, వివి.శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి, ఖాదర్ బాష, వెంకటరమణ, కల్లమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళపై దాడి ఆరుగురిపై కేసు నమోదు

కడప, క్రైం జనవరి 2 : కడప నగరం ఓంశాంతి నగర్‌కు చెందిన సుమలత పై దాడి చేసిన ఆరుగురి పై కేసు నమోదు చేసినట్లు చిన్నచౌకు ఎస్ఐ మోహన్ తెలిపారు. సుమలత ఉండే ఇంటిని అదే ప్రాంతానికి చెందిన వెంకటరమణారెడ్డి 8 నెలల క్రితం కొనుగోలు చేశారు. ఇంటిని ఖాళీ చేయమని పలుమార్లు సుమలతకు చెప్పడంతో ఆమె గడువు కోరింది. సోమవారం వెంకటరమణారెడ్డి మరో 5 గురితో కలిసి సుమలతను దూషించిదాడి చేసినట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దుకాణాల తనిఖీ

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్, జనవరి 2: ప్రొద్దుటూరులో మంగళవారం వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తనిఖీలు చేశారు. స్థానిక గాంధీరోడ్డులోని అన్ని రకాల వ్యాపారాలు, దుకాణాలను తనిఖీ చేశారు. లైసెన్సులు, బోర్డులు లేని దుకాణాలకు నోటీసులు జారీ చేశారు. వ్యాపారులు వారి వార్షిక టర్నోవర్ మేరకు జీఎస్టీ పరిధిలోకి వచ్చేవారంతా లైసెన్సులు తీసుకోవాలన్నారు. కాంపోషన్ పరిధిలోని వారు వినియోగదారుల నుంచి జీఎస్టీ వసూళ్లు చేయకూడదన్నారు. ఆ మేరకు బోర్డులు పెట్టాలన్నారు. ప్రొద్దుటూరు సీటీవో కుమార్, ఏసీటీవోలు ఖాజామొహిద్దీన్, గంగాధర్, సిబ్బంది, సునీల్ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు. ఆరుగురికి నోటీసులిచ్చారు.

ఓపీ సేవల నిలిపివేత

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 2 : కేంద్ర ప్రభుత్వం జాతీయ వైద్య కమిషన్ బిల్లు తేవడాన్ని నిరశిస్తూ నేషనల్, స్టేట్ ఐఎంఏ పిలుపు మేరకు ప్రొద్దుటూరులోని ప్రైవేట్ వైద్యులు తమ హాస్పిటల్‌లో మంగళవారం ఓపీ సేవలను నిలిపి వేశారు. కేవలం అత్యవసర కేసులకు మాత్రమే వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా బొల్లవరంరోడ్డులో ఉన్న ఐఎంఏ హాల్‌లో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నాగార్జున అధ్యక్షతన వైద్యుల సమావేశం జరిగింది. సమావేశంలో జాతీయ వైద్య కమిషన్ వల్ల వైద్య వ్యవస్థకు కలిగే నష్టాల గురించి చర్చించి, పలు తీర్మానాలను చేశారు.

సినిమా గైడ్

కడప సినిమాలు

మురళి	: ఒక్క క్షణం
రవి	: హలో
సుధ	: 2 కంట్రీస్
ప్రతాప్	: ఆక్సిజన్
అమీర్	: టైగర్ జిందా హై
రమేష్	: ఎంసీఏ
తాహర్	: సప్తగిరి ఎల్ఎల్‌బీ
అప్సర	: రాజుగారిగది-2
రాజా	: ప్రాజెక్ట్
ఎస్ఆర్	: ఎంసీఏ

ఆర్థిక సంక్షోభంలో ఉన్నా అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

కడప, ఎర్రముక్కపల్లె, జనవరి 2 : రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ అభివృద్ధి జరుగుతుందంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీవాసరెడ్డి పేర్కొన్నారు. కడప నగరపాలక సంస్థ పరిధిలో మంగళవారం 1, 11, 22, 31, 41 డివిన్లలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. ఒకటి , 31వ డివిజన్లలో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలవద్దకే అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరించేందుకు జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చైతన్య, టీడీపీ నగర అధ్యక్ష,ప్రధానకార్యదర్శి జిలానీబాష, వికాస్‌హరి, దుర్గాప్రసాద్, బాలకృష్ణయాదవ్, టీడీపీ ఫ్లోర్ లీడర్ విశ్వనాధ్‌రెడ్డి, క్రిష్టియన్ మైనార్టీ నాయకులు వరప్రసాద్, అడిషనల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, ఏఈవో పి.నారాయణ పాల్గొన్నారు.



ఒకటో డివిజన్ జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి, టీడీపీ నేతలు

41వ డివిజన్‌లో... 41వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు వాసు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ మహ్మద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జమాల్‌వల్లి టీడీపీ నేతలు పాల్గొన్నారు.

22వ డివిజన్‌లో.. కడప నగరం 22వ డివిజన్‌లో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.హరిప్రసాద్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోవర్ధన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు సుభాన్‌బాష, రాష్ట్ర ఉపాధి హామీ కమిటీ సభ్యుడు పీరయ్య, మల్లేష్, డివిజన్ ఇన్‌చార్జ్ గోపిశెట్టి , నాగరాజు, స్థానిక కార్పొరేటర్ బోలా పద్మావతి పాల్గొన్నారు.

31వ డివిజన్‌లో... 31వ డివిజనలో కార్పొరేటర్ ఎంఎల్ఎన్ సురేష్‌బాబు, టీడీపీ రాష్ట్ర మైనార్టీ నాయకులు అమీర్‌బాబు పాల్గొన్నారు.







రేషన్‌కార్డులు అందజేస్తున్న వాసు, హిజ్రాలకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న హరిప్రసాద్, రేషన్‌పంపిణీ చేస్తున్న వాసు

సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సంక్షేమ పథకాలపై అవగాహన

కడప, ఎర్రముక్కపల్లె జనవరి 2 : సాంస్కృతి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి , సంక్షేమ పథకం పై ప్రజలకు ప్రతి రోజు ఒక ప్రత్యేక అంశంపై అవగాహన కల్పిస్తున్నట్లు జేసీ2 శివారెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ప్రజలు విరివిగా పాల్గొని వారి సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కడప నగర నేక్‌నామ్ కళాక్షేత్రంలో మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మంగళవారం నుంచి 11వ తేదీ వరకు 10 రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రజలకు సంపూర్ణంగా అవగాహన కల్పించి ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకునేందుకు చంద్రబాబు జన్మభూమి మా ఊరు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సీఈవో మంత, సమాచారశాఖ ఏడీ అబ్దుల్ రఫిక్, కడప డీవైఈవో జిలానీబాష, డీవైఈవో చంద్రమౌళి, డీఎస్‌డీవో ఉమాశంకర్, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా పై ముఖ్యమంత్రి వివక్ష వీడాలి

డీసీసీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ డిమాండ్

కడప, కలెక్టరేట్ జనవరి 2 : నాలుగు సంవత్సరాలుగా పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు చేసింది శూన్యమని, జిల్లా పై వివక్ష వీడాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నజీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఓట్లు - సీట్లు లేవనే ఉద్దేశ్యంతో సీఎం జిల్లా అభివృద్ధి పై కక్ష కట్టారని విమర్శించారు. జిల్లాలో నిరుద్యోగ సమస్య రూపుమాపే ఉక్కు పరిశ్రమకు, ఫుడ్‌పార్క్, ప్రాజెక్టులు లాంటివి ఏర్పాటులో రెండు నాల్కల ధోరణి వ్యవహరించడం సరైందికాదన్నారు. కడపకు మంజూరైన ఉర్దూ యూనివర్శిటీని కర్నూలుకు తరలించారని యూనాని, యూనివర్శిటీకి స్థలం కేటాయించినా నిర్మాణాలకు ముఖ్యమంత్రి ఎలాం టి చర్యలుతీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఉక్కు పరిశ్రమ కోసం 180 రోజులుగా ఉద్యమాలు జరుగుతున్నా ముఖ్యమంత్రి నుంచి ఎలాంటి స్పష్టత లేకపోవడంతో టీడీపీ పాలన పై విసుగెత్తుతున్నారన్నారు. ముఖ్యమంత్రి పులివెందుల సభలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ప్రకటనతోపాటు శంకుస్థాపన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కాంగ్రెస్ యూత్ కారదర్శి వరప్రసాద్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎ. సత్తార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాతారెడ్డి, బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ కమలప్రభాస్, పీసీసీ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జోడునాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు నజీర్ అహ్మద్

దొంగ పాదయాత్ర అనడం హాస్యాస్పదం

వైసీపీ నాయకులు

కడప, ఎర్రముక్కపల్లె జనవరి 2 : వైసీపీ అధినేత చేపట్టిన ప్రజా సంకల్పయాత్రను దొంగ పాదయాత్రగా మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆ పార్టీ నాయకులు పులిసునీల్‌కుమార్, ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి విమర్శించారు. వైఎస్ జగన్‌పాదయాత్ర పై వీరశివారెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కడప వైఎస్ఆర్ జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రజాధరణ కలిగిన వ్యక్తి వైఎస్.జగన్ అని తెలిపారు. చంద్రబాబులాగా రాత్రిళ్ళు పాదయాత్ర చేయలేదని మండుటెండలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆదిత్య, చిట్టిబాబు, పుల్లయ్యయాదవ్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

మైదుకూరు
నియోజకవర్గం
మైదుకూరు - దువ్వూరు- ఖాజీపేట

ఎస్టీయూక్యాలెండర్ ఆవిష్కరణ

ఖాజీపేట, జనవరి 2 : మండల పరిధిలోని సి.కొత్తపేట హైస్కూల్ ప్రాంగణంలో మంగళవారం ఎస్టీయూ నూతన క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బాలగంగిరెడ్డి ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఆశాఖ ప్రధాన కార్యదర్శి ఓబన్న, క్రిష్ణానాయక్, మస్తాన్‌వల్లి తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తం



కల్తీ రాజా... కల్తీ

బి.కోడూరు, జనవరి 2 : మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన ఓవ్యాపార వేత్త దొంగచాటున రాజాఖైనీ వ్యాపారం జోరుగా సాగిస్తు న్నారు. గత కొంత కాలంగా బి.కోడూరు మండలంలో అన్ని గ్రామాల్లోని చిన్న చిన్న వ్యాపారులకు సరఫరా చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కల్తీ పొగాకుతో సొంతంగా రాజాఖైనీ ప్యాకెట్ తయారు చేసుకొని అన్ని గ్రామాల్లోని అంగళ్లకు దొంగచాటున సరఫరా చేస్తున్నారు. అది కొనుగోలు చేసిన వ్యాపారస్తులు ఒక్కో ప్యాకెట్ రూ.12 నుంచి రూ.15 వరకు వసూలు చేస్తున్నారు. ఈ వ్యాపారంపై అధికారులు పెద్దగా దృష్టిపెట్టకపోవడంతో వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు. ఈరాజీఖైనీ పొగాకును కొన్న వారు దగ్గు, జలుబు, తలనొప్పితో బాధపడుతున్నట్లు సమాచారం. అధికారులు వ్యాపారంపై నిఘాఉంచి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


ట్రాఫిక్ సమస్యతో ఆగిన కార్లు, బస్సులు

బి.మఠంలో ట్రాఫిక్ సమస్య తీరేదెన్నడో...

బ్రహ్మంగారిమఠం, జనవరి 2 : స్థానిక ఐదురోడ్ల కూడలిలో నూతన సంవత్సర వేడుకల్లో దేవుని దర్శనం కోసం వచ్చిన భక్తుల వాహనాలకు పార్కింగ్‌లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూడలిలో స్థలం ఇరుకుగా ఉండటంతో వాహనాలను మలుపుకోవడానికి చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఇదిలా ఉంటే ద్విచక్రవాహనాలు ఎక్కడ పడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయడంతో కార్లు, జీపులు, బస్సులు మళ్లించుకోవడానికి చాలా ఇబ్బందులకు గురయ్యారు. అయితే ట్రాఫిక్ సమస్యను తీర్చకుండా అధికారులు, నూతన సంవత్సరానికి ఎటువంటి సిబ్బందికానీ, చర్యలుకానీ చేపట్టలేదు. దీంతో పవిత్ర పుణ్యక్షేత్రంలో ఈ ట్రాఫిక్ సమస్య ఎప్పుడు తీరుతుందోనని భక్తులతో పాటు స్థానికులు పెదవి విరుస్తున్నారు.

దరఖాస్తుల్లో లోటు పాట్లపై అర్థమయ్యేలా వివరించాలి

- కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు
- ఐదో విడత జన్మభూమి గ్రామసభలో పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు, జనవరి 2 : కార్యాలయాలకు వచ్చిన వారిని తరుచూ తిప్పుకోవద్దని, దరఖాస్తులు ఇచ్చినప్పుడే వాటిని సరిచూసి లోటుపాట్లను అర్థమయ్యేలా వివరించాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని కేశలింగాయపల్లెలో మంగళవారం వార్డు కౌన్సిలర్ కేపీ వెంకట లక్షుమ్మ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ కేవీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి మా ఊరు గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న పుట్టా సుధాకర్ యాదవ్ గ్రామ సమస్యలపై అడుగగా కొందరు గ్రామస్తులు రేషన్ కార్డు కోసం గత జన్మభూమిలోనే దరఖాస్తు చేసుకున్నానని, అయితే ఇప్పటికి అధికారులు మంజూరు చేయలేదన్నారు. మరొకరు పట్టా భూముల్లోకి చెరువునీరు వచ్చి చేరుతోందని సాగు చేసిన పంటలు నీటిపాలవుతున్నాయని, అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని తెలిపారు. కార్యాలయాల చుట్టూ కాళ్ల అరిగేలా తిరిగినా ప్రభుత్వ పథకాలు అందడం లేదంటూ ఆరోపించారు. దీంతో పుట్టా అక్కడే ఉన్న డీటీ నజీర్ అహ్మద్‌ను వివరణ కోరగా ఉమ్మడి కుటుంబాల వారు విడిపోయి, రేషన్ కార్డులకు దరఖాస్తులు పెట్టుకున్నవారికి రావడం లేదని తెలిపారు. ఆవిషయం ముందే దరఖాస్తుదారులకు వివరించాలని, ఏ ఒక్కరిని కార్యాలయం చుట్టూ తిప్పుకోవద్దని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ప్రజలకు పలు రకాలుగా ప్రభుత్వ పథకాలు ప్రవేశ పెట్టిందని, అవి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు నజీర్ అహ్మద్, గృహనిర్మాణశాఖ డీఈఈ రామ్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై గ్రామ సభలో వివరించారు. కాగా గ్రామ సభ ప్రారంభంలో అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, అంగన్‌వాడీ కార్యకర్తలచే పోషక పదార్థాల ప్రదర్శనను పుట్టా సుధాకర్ యాదవ్ పరిశీలించారు. అనంతరం 19 మందికి రేషన్ కార్డులు, 5 మందికి చంద్రన్న బీమా పత్రాలు, పలువురు రైతులకు రుణమాఫీ పత్రాలను పుట్టా సుధాకర్‌యాదవ్ అబ్ధిదారులకు అందచేశారు.


మైదుకూరులో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, అధికారులు


మైదుకూరు గ్రామసభలో అలరిస్తున్న కళాజాత

ఆకట్టుకున్న కళాజాత :ప్రభుత్వ పథకాలుపై ప్రజల్లో అవగాహన కల్గించేందుకు ఏర్పాటు చేసిన కళాజాత ప్రజలను ఆకట్టుకుంది. స్థానిక పార్వతీ నగర్ కళాకారులునీరు చెట్టు, చంద్రన్న బీమా, సంక్రాంతి కానుక, పర్యవరణ పరిరక్షణ తదితర వాటిపై తమ ఆట పాటల ద్వారా ప్రజలకు వివరించారు.

వసతి గృహాల విద్యార్థులచే ర్యాలీ : 5వ విడత జన్మభూమి మా ఊరు గ్రామ సభల ప్రారంభం సందర్భంగా పట్టణంలోని సాంఘీక సంక్షేమ వసతి గృహలు, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహలకు చెందిన విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ప్రజల వద్దకే అధికారులు, ప్రజా సమస్యల పరిష్కారం అనే నినాదాలతో విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో పుట్టా సుధాకర్‌యాదవ్, మున్సిపల్ ఛైర్మెన్ రంగసింహా, కమిషనరు కృష్ణారెడ్డి, వైస్ ఛైర్మెన్ సొద్దల గుర్రప్ప, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బీపీ సుధాకర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ ఏపీ రవీంద్ర, పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ గుండం రాజు సుబ్బయ్య, పార్టీ నాయకులు ఆర్ శ్రీనివాసులు, నాయబ్, ఎమ్మారెప్ సుబ్బయ్య, శాంతినగర్ ప్రసాద్, పసల సుందరం, పిచ్చపాటి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న పుట్టా సుధాకర్‌యాదవ్


మైదుకూరులో కొత్త రేషన్ కార్డులు అందచేస్తున్న పుట్టా సుధాకర్‌యాదవ్

పేదలకు సంక్షేమ పథకాలను అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం

బ్రహ్మంగారిమఠం, జనవరి 2 : ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించడమే జన్మభూమి లక్ష్యమని మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని సోమిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీలో మొదటిరోజు జన్మభూమి గ్రామసభలకు ఆయనతోపాటు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, బి.మఠం జడ్పీటీసీ ముత్యాల రామగోవిందరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జన్మభూమిలో ప్రజలను ఉద్దేశించి పుట్టా మాట్లాడుతూ రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ప్రజలకు మాత్రం సకాలంలో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని తెలిపారు. ప్రతి పేదవారు ఘనంగా పండుగలను నిర్వహించుకోవాలన్న సంకల్పంతో క్రిస్మస్, సంక్రాంతి కానుకలను ప్రజలకు అందిస్తున్నారని ఆయన తెలిపారు. తన సొంత మండలమైన బి.మఠాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే, మైదుకూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ దివంగతనేత నందమూరి తారకరామారావు కృషివల్లే బ్రహ్మంసాగర్‌ను స్థాపించారని, ఈ రోజు ప్రజలందరూ, రైతన్నలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారంటే అది ఆయన పుణ్యమేనని తెలిపారు. ఈసందర్భంగా పుట్టాసుధాకర్‌యాదవ్ రూ.1.40 కోట్లు డ్వాక్రా మహిళలకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కాగా అంగన్వాడీ కేంద్రాల్లోని గత సంవత్సరం జనవరిలో జన్మించిన 6మంది చిన్నారులకు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శిశుసంక్షేమశాఖ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పుట్టా సుధాకర్‌యాదవ్ చిన్నారులకు కేక్‌ను కట్‌చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ భూములను పంపిణీ చేయాలి : గత కొన్ని నెలలుగా సోమిరెడ్డిపల్లె పొలంలో సీటిభావి భూములను అక్రమంగా కొంత మంది వందల కొద్ది ఎకరాలను సాగు చేసుకుంటున్నారని, వారిపై ప్రభుత్వం చర్యలు చేపట్టి అర్హులైన పేదలందరికీ సీటీభావి భూములను పంపిణీ చేయాలని సీపీఎం, సీపీఐ మండల కార్యదర్శులు వై. గురివిరెడ్డి, జె. హృదయనాథ్‌లు పుట్టా సుధాకర్‌యాదవ్‌ను కోరారు.

అబివృద్ధికి బాటలు వేస్తున్న చంద్రబాబును ఆదరించండి

ఖాజీపేట, జనవరి 2 : రాష్ట్రం విడిపోయి కష్టాల్లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధికి బాటలు వేస్తున్న చంద్రబాబును రాష్ట్ర రాజనీకం ఆదరించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని చెన్నముక్కపల్లె, భూమాయపల్లెలో మంగళవారం జన్మభూమి-మాఊరూ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పారదర్శకతకు నిదర్శనమన్నారు. అనంతరం చంద్రన్న బీమా, రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు లబ్ధిదారులకు అందించారు.

కార్యక్రమంలో ఆ గ్రామసర్పంచ్ తవ్వా రామిరెడ్డి, ఓబయ్య యాదవ్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ బి.పార్వతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ జయచంద్ర, ఏపీవో ఓబులమ్మ, వెటర్నరీ అధికారి సురేష్ రెడ్డి, వైద్యాధికారి సెల్వియా, ఎఓటి నరసింహారెడ్డి, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.


చంద్రన్న కానుకలు అందిస్తున్న రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, అధికారులు

జమ్మలమడుగు

ఆర్టీపీపీ రహదారి పనుల ప్రారంభం

ముద్దనూరు,జనవరి 2: పంచాయతీరాజ్ అధికారులు ఆర్టీపీపీ రోడ్డు లోని రైల్వేగేట్ల వద్ద నుంచి ఎర్రగుంట్ల మండలం ఇండ్ల సిద్దాయపల్లె వరకుతారు రోడ్డు పనులు ప్రారంభించారు. రోడ్డు పనుల్లో భాగంగా మంగళవారం కంపచెట్ల తొలగింపు పనులను చేపట్టారు. అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేయనున్నట్లు డీఈ రామలింగారెడ్డి తెలిపారు.



సంక్షిప్తం



మిరప రైతులను ఆదుకోవాలి

మైలవరం, జనవరి 2 : మిరప రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డిని రైతులు కోరారు. మంగళవారం జంగాలపల్లె పొలాల్లో సాగుచేసి దెబ్బతిన్న మిరప పంటలను ఆయన పరిశీలించారు.ఎకరాకు రూ.70 వేలు చొప్పున పెట్టుబడి పెట్టినా కేవలం రూ.20 వేలు మాత్రమే చేతికి వచ్చిందని ఎకరాకు రూ.50 వేలు చొప్పున రైతులు తీవ్రంగాన ష్టపోయారని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేయాలని రామసుబ్బారెడ్డికి తెలిపారు. రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఉద్యానశాఖ అధికారితో ఫోన్‌లో మాట్లాడానని, న్యాయం చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారని ఆయన రైతులకు వివరించారు.



ప్రజల ముంగిట అధికార యంత్రాంగం

జమ్మలమడుగు, జనవరి 2: సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగాన్ని ప్రజల ముంగిటకు తెప్పించడమే వార్డుల సభల ప్రధాన ఉద్దేశ్యమని జమ్మలమడుగు నగర పంచాయతీ కమిషనర్ లక్ష్మీరాజ్యం అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 1, 2 వార్డులకు సం బంధించి 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్‌పర్సన్ తాతిరెడ్డి తులశమ్మ అధ్యక్షత వహించారు.



క్యాలెండర్ విడుదల

ఎర్రగుంట్ల, జనవరి 2: ఏపీ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఆర్టీపీపీలోని యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సుబ్బిరెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. యూనియన్ నాయకులు హరిఓబుళరెడ్డి, శేఖర్, రజనీకాంత్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జన్మభూమిలో సమస్యల వెల్లువ



జన్మభూమిపై ర్యాలీచేస్తున్న హాస్టల్ విద్యార్థులు



నీటిసమస్యపై కమిషనర్‌కు వివరిస్తున్న మహిళలు

ప్రకాష్‌నగర్, సుందరయ్యనగర్‌లలో నీటి సమస్య

రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి

ఎర్రగుంట్ల, జనవరి 02: ఎర్రగుంట్ల నగరపంచాయతిలో మంగళవారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ప్రజలు సమస్యలను అధికారులకు ఏకరవు పెట్టారు. సంవత్సరాల తరబడి సమస్యలను విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. 1,2,3వ కౌన్సిల్ వార్డుల జన్మభూమి కార్యక్రమం జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా ఛైర్మన్ ముసలయ్య మాట్లాడుతూ తమ హయాంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం ప్రకాష్‌నగర్, ఇందిరమ్మ కాలనీలకు చెందిన మహిళలు తమకు తాగునీరు రావడం లేదని కమిషనర్‌తో వాదనకు దిగారు. ఇప్పటికే రెండు నెలలు కావస్తోందని ఇంకెప్పుడు సమస్య పరిష్కరిస్తారని పేర్కొన్నారు. అలాగే సుందరయ్యనగర్‌లో వర్షాలకు నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎన్నిసార్లు కార్యాలయంచుట్టూ తిరిగినా ప్రయోజనం లేదని స్థానికులు సభాముఖంగా తెలిపారు. తాము మూడేళ్లుగా రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసినా రాలేదని, ఇళ్లకోసం, ఇంటి స్థలాల కోసం దరఖాస్తులు చేసినా పట్టించుకోవడంలేదని మహిళలు విమర్శించారు. నీటి సమస్య ఉన్నచోట ట్యాంకర్స్‌తో నీటిని తోలుతున్నామని, శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నాలు చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. రేషన్ కార్డుల కోసం మీసేవలో సరైన పద్దతిలో దరఖాస్తు చేసుకుంటే, అర్హత ఉన్నవారికి మంజూరు చేస్తున్నామని తహసీల్దార్ మహేశ్వరరెడ్డి తెలిపారు. ఎర్రగుంట్లలో ఇప్పటికే 24632మంది రేషన్ కార్డుల ద్వారా లబ్ధిపొందుతున్నారని వివరించారు. ఇంటి స్థలాల కోసం భూసేకరణ జరగాల్సి వుందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్పులు, చంద్రన్న భీమా పతకం మంజూరు అయిన వారికి పంపిణీచేశారు. బీసీ హాస్టల్‌కు చెందిన విద్యార్థులు ఎర్రగుంట్ల నాలుగురోడ్ల కూడలినుంచి స్వచ్ఛభారత్‌పై ర్యాలీని నిర్వహించారు. హాస్టల్ విద్యార్థుల ఉన్నత, విదేశీ చదువుల కోసం బారీ మొత్తంలో ప్రభుత్వం నిదులు కేటాయించి చదించేందుకు కృషిచేస్తోందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌డబ్ల్యువో నాయక్ తెలిపారు.ప్రకాష్‌నగర్‌లో ఎస్సీ కాలనీలో రోడ్లు, డ్రైనేజి, వీధిదీపాలు, విద్యుత్‌స్థంభాలు, విద్యుత్‌లైన్స్, శ్మశాన వాటిక, రక్షణ గోడ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్సీ నాయకులు గొర్రె ఓబయ్య, ప్రభాకర్‌లు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్స్ ఉ పేంద్ర, పురుషోత్తం, సరస్వతి, మెప్మా టీఎంసీ కేజియా జాస్లిన్, ఏఈలు వివిశివారెడ్డి, హేమశేఖర్, సందీప్, ఏడీఏ రమణారెడ్డి, ఐసీడీయస్ సూపర్‌వైజర్ జహారాబీ, డాక్టర్ పాల్గొన్నారు.

పెన్నానదికి నీటిని విడుదలచేయండి

జమ్మలమడుగు రూరల్, జనవరి 2 : మైలవరం జలాశయం నుంచి పెన్నానదికి, ఉత్తర, దక్షిణ కాలువలకు నీటిని విడుదల చేయాలని రిమ్స్ ఛైర్మన్, న్యాయవాది మురళీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ రైతులు రబీలో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఇటీవల రైతులు తమతో మాట్లాడారని, పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. మైలవరం జలాశయానికి గత కొన్ని సంవత్సరాల నుంచి ఆరు టీఎంసీలనీరు ఇంతవరకు రాలేదని, ప్రస్తుతం నీళ్లు నిలువ ఉండటం వలన రైతులను ప్రజల తాగునీటికి విడుదల చేస్తే ప్రభుత్వానికి మంచిపేరు ఉంటుందన్నారు. అలాగే ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి కూడా తాగునీటి సమస్య ఇబ్బంది ఉండదన్నారు.

ఉక్కు పరిశ్రమను ప్రకటించాలి

జమ్మలమడుగు రూరల్, జనవరి 2 : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 3వ తేదీ జిల్లాకు రానున్న సందర్భంగా కడప జిల్లాలోని జమ్మలమడుగులోనే ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రకటన చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమమే ముఖ్యమంత్రి ఆశయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి

జమ్మలమడుగు రూరల్, జనవరి 2 : ఇంటింటా సంక్షేమమే సీఎం చంద్రబాబు ఆశయమని ఎమ్మె ల్సీ రామసుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం జమ్మలమడుగు మండలంలోని గొరిగెనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తు న్న అభివృద్ధి ఏ రాష్ట్రంలో జరుగడం లేదన్నారు. ప్రజల బాగోగుల గురించి రాష్ట్రం అభివృద్ధికోసం ఆయన నిత్యం కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం పేదలకు తోడ్పడుతోందన్నారు. వ్యవసాయ కూలీలకు భూమి కొనుగోలు పథకం, భూమి అభివృద్ధి, మైనార్టీల దుల్హన్ పథకం, చిన్నతరహా తాగునీటి పథకాలు, శ్మశాన వాటికల కోసం ప్రహరీలు, చర్చిల నిర్మాణం తదితర పథకాలు అందిస్తోందన్నారు. జమ్మలమడుగు జడ్పీటీసీ సభ్యుడు జయసింహారెడ్డి, స్థానిక నాయకులు విష్ణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మంచి చేస్తున్నా విమర్శలు తగదు-మంత్రి ఆది



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

జమ్మలమడుగు రూరల్, జనవరి 1 : ప్రజలకు మంచి చేస్తున్నా తనపై విమర్శలు చేయడం తగదని రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం జమ్మలమడుగు మడలంలోని దేవగుడి గ్రామంలో తలకంటేశ్వరీదేవి ఆలయ ప్రాంగణంలో 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఎంపీడీవో నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జమ్మలమడుగు-ప్రొద్దుటూరు మధ్య దేవగుడి గ్రామం ఉండటం వలన తాను ఆర్టీసీ ఆర్ఎంతో మాట్లాడి నాన్‌స్టాప్‌తో పాటు ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు స్టేజీ ఏర్పాటు చేయించానన్నారు. దేవగుడి, చలివెందుల, గొరిగెనూరు, ధర్మాపురం గ్రామాల్లో సిమెంటు రోడ్లు, అవసరమైన చోట తారురోడ్లు వేయించానన్నారు. తమ గ్రామాలకు రూ.63 లక్షలు మంజూరు చేయించానన్నారు. చెట్లు నాటిస్తే తమ గ్రామ ప్రజలు నాటిన చెట్లకు చెబు నీరు కూడాపోయడానికి ఆలోచన లేదన్నారు. నాటిన చెట్లను నాశనం చేస్తున్నారన్నారు. ఆలయాల్లో పూజలు మాత్రం చేస్తారన్నారు. అనంతరం మంత్రి గొరిగెనూరు గ్రామ జన్మభూమి కార్యక్రమానికి హాజరయ్యారయ్యారు. మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి దేవగుడి గ్రామంలోని జన్మభూమి కార్యక్రమానికి హాజరయ్యారు. స్పెషల్ అధికారిణి విజయలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గండికొవ్వూరులో స్వచ్ఛభారత్

చక్రాయపేట, జనవరి 2: గండికొవ్వూరులో ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు మంగళవారం స్వచ్ఛభారత్ చేపట్టారు. ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు వారం రోజులుగా వైఎస్సార్ కాలనీ, ఓబుళనాయునిపల్లె, హరిజనవాడ గ్రామాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించారు. గ్రామాల్లో మురుగును తొలగించడం, పిచ్చిమొక్కలు తొలగించడం, చెత్తాచెదారాన్ని తొలగించడం, చెట్లునాటడం, నీరు పోశారు.


స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న విద్యార్థులు

క్రూష్మా క్యాలెండర్ ఆవిష్కరణ

పులివెందుల టౌన్, జనవరి 2: ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (క్రూష్మా) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డి, డీఈఓ శైలజ, ఎంఈఓ వీరారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం క్రూష్మా జిల్లా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల శ్రేయస్సు కోసం పోరాటం సాగిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ప్రభాకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాధవరెడ్డి, రమణారెడ్డి, వెంకటస్వామిరెడ్డి, చక్రపాణిరెడ్డి, చైతన్యరెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్‌జేడీ, డీఈఓ, తదితరులు

సీఎం పర్యటనను విజయవంతం చేయండి

వేంపల్లె, జనవరి 2: పులివెందుల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ మాజీ కార్యదర్శి షబ్బీర్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం పులివెందుల్లో జన్మభూమి గ్రామసభలో పాల్గొననున్నారు. ఆయన సభకు వేంపల్లె మండలం నుంచి పెద్దఎత్తున పార్టీ అభిమానులు, ప్రజలు తరలివెళ్లేలా స్థానిక టీడీపీ నేతలు దృష్టిసారించారు. అన్ని గ్రామాల నాయకులతో చర్చించి గ్రామగ్రామాన నుంచి పెద్దఎత్తున హాజరయ్యేందుకు ఏర్పాట్లు చేశారు.

మహిళాభివృద్ధే సమాజాభివృద్ధి

పులివెందుల టౌన్, జనవరి 2: సమాజంలో మహిళలు అభివృద్ధి చెందితే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని మెప్మా ఎండీ చిన్నతాతయ్య పేర్కొన్నారు. మిస్సమ్మ పాతబంగ్లాలో మహిళా సాధికార మిత్రలకు, ఆర్పీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు సైతం మహిళలకే ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఏ ప్రభుత్వమైనా మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను నియమించి వారి ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు, సహాయ సహకారాలు అందివ్వాలన్న ఉద్దేశంతో ఓ పథకాన్ని రూపొందించిందన్నారు. మహిళల కోసం స్త్రీనిధి ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు.

కడప నగరం



సీఎం చేతుల మీదుగా పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ

కడప, ఎర్రముక్కపల్లె జనవరి2 : ముఖ్యమంత్రి చంద్రబాబు పీఆర్‌టీయూ డైరీని ఆవిష్కరించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గడ్డం నారాయణరావు, కొండూరు శ్రీనివాసరాజు తెలిపారు. ముందుగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డైరీని ఆవిష్కరించారు. ఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు, పీఆర్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

జడ్పీలో అధికారుల నిర్లక్ష్యం

- తయారు చేయని ఉద్యోగుల హాజరు పట్టిక
- విధులకు ఎవరు హాజరు అవుతున్నారో కాలేదో అర్థం కాని పరిస్థితి
- పట్టించుకోని ఉన్నతాధికారులు



కడప రూరల్ జనవరి 2 : జిల్లా ప్రజాపరిషత్ శాఖలో అధికారుల నిర్లక్ష్యానికి అంతేలేకుండా పోతోంది. ఎవరి పని వారు సక్రమంగా చేయడంలేదు. ఇందుకు ఉద్యోగుల హాజరు పట్టికను ఇంతవరకు తయారుచేయకపోవడమే నిదర్శనం. దీంతో జడ్పీలో పనిచేసే 80 మందికి పైగా ఉద్యోగులు విధులకు ఎవరు హాజరువుతున్నారో...కాలేదో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇక్కడ పనిచేసే ఉద్యోగుల పనితీరును పర్యవేక్షించే నాధుడే కరువైయ్యారు. సీఈవో, డిప్యూటీ సీఈవోలు కానీ, అటు ఛైర్మన్ కానీ తమ బాధ్యతలను మరిచినట్లు వ్యవహరించడమే ఇందుకు కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా ప్రజాపరిషత్ శాఖలో ఎస్టాబిలిస్‌మెంట్ విభాగం, ప్లానింగ్ 1, 2 విభాగాలు, అకౌంట్స్ విభాగం, బిల్ సెక్షన్ విభాగం, పీఎఫ్ 1,2,3 విభాగాలల్లో 80 మందికి పైగా పనిచేస్తున్నారు. వీరందరికీ సంబంధించిన హాజరు పట్టికను ఎస్టాబిలిస్‌మెంట్ విభాగం సూపరింటెండెంట్ సూచనలమేకు సంబంధిత ఉద్యోగి తయారుచేసి ఉంచాలి. ఈ పని జనవరి నెలకు సంబంధించి డిసెంబర్ చివరి రోజునే తయారుచేసి ఉంచాలి. అయితే అబాధ్యతను సంబంధిత సెక్షన్ మరిచిపోయింది. దీంతో ఉద్యోగుల హాజరుపట్టిక తయారు కాకపోవడంతో విధులకు హాజరు అయ్యే ఉద్యోగులు హాజరైనట్లు సంతకాలు ఎక్కడ చేయాలో అర్థంకాక అల్లాడుతున్నారు. పనిదొంగలు హాజరు పట్టికలేకపోవడమే మంచిదిగా భావించి విధులకు హాజరు కాకుండా ఇష్టానుసారంగా తిరుగుతున్నారు. అయితే ఈ విషయాలన్నింటినీ పై అధికారులు పట్టించుకోకపోవడంతోనే ఉద్యోగుల నిర్లక్ష్యపు చర్యలు మూడుపువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నాయి.

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

వీరపునాయునిపల్లె, జనవరి 2 : స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం మండల విద్యాశాఖాధికారి జాఫర్ సాదిక్ అధ్యక్షతన మండల ఎస్టీయూ డైరీ, క్యాలెండర్‌లను ఎంఈఓ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీయూ అధ్యక్షుడు సాహుద్దీన్, మండల జనరల్ సెక్రటరీ ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



కొత్త రేషన్‌కార్డును పంపిణీ చేస్తున్న విజయలక్ష్మి, పక్కన తహసీల్దార్ నాగేశ్వర్‌రావు

మైదుకూరు రూరల్, జనవరి 1 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని, ప్రజలు తమ సమస్యలను వారి గ్రామంలోనే అధికారులకు నేరుగా తెలియచేసి పరిష్కరించుకోవచ్చునని జన్మభూమి అబ్జర్వర్, వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్ విజయలక్ష్మి తెలియచేశారు. మండలంలోని వనిపెంట గ్రామంలో మంగళవారం ఐదవ విడత జన్మభూమి కార్యక్రమం తహసీ ల్దార్ నాగేశ్వర్‌రావు అధ్వర్యంలో నిర్వహించారు. మొదట వనిపెంట జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి బీసీ హస్టల్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులంతా కలిసి జన్మభూమి కార్యక్రమంలోని సంక్షేమ పథకాల గురించి విద్యార్థులు ప్లకార్డులు చేత పట్టి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించి అధికారులు ప్రజలకు అందిస్తున్న పథకాలతో పాటు నూతన పథకాల గురించి ప్రజలకు తెలియచేశారు. కొత్తగా మంజూరైన 21 రేషన్‌కార్డులను, సంక్రాంతి చంద్రన్న కానుకలను అందించారు. రైతు సాధికార సంస్థ నుంచి వచ్చిన రుణ ఉపశమన పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో రామానుజం, మండల విద్యాశాఖ అధికారిణి పద్మలత, వ్యవసాయశాఖ అధికారి లక్ష్మణ్‌కుమార్, ఫారెస్ట్ బీట్ అధికారి బాలచెన్నయ్య, హౌసింగ్ ఏఈ రామ్మోహన్‌రావు, సర్పంచి రజియాసుల్తాన, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.


అగ్రికల్చర్ స్టాల్స్‌ను పరిశీలిస్తున్న దృశ్యం.

సమస్యలు పరిష్కరించేందుకే 'జన్మభూమి'


చంద్రన్నబీమాను పంపిణీ చేస్తున్న ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు

దువ్వూరు, జనవరి 2 : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహిస్తోందని తహసీల్దారు రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని కానగూడూరు, ఇడమడక, నారాయణపల్లె గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాలు తెలుసుకునేందుకు ఈ సభ దోహదపడుతుందన్నారు. ఇప్పటికి అర్హులై సంక్షేమ పథకాలు అందనివారు జన్మభూమి సభలో అర్జీలు ఇవ్వాలన్నారు.

అనంతరం మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు ఇడమడకలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పలువురికి నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ప్రతి గ్రామ పంచాయతీలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏవీ రమణారెడ్డి, డిప్యూటీ తహసీల్దారు జ్యోతి రత్నకుమారి, ఆర్ఐ నిజాముద్దీన్, గ్రామ సర్పంచులు లక్షుమయ్య, ఎలిజబెత్‌రాణి, ఎంఈవో సుబ్బరాయుడు, ఆయా మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలో అధికారులకు అధికారాలు లేవ్.. ఎమ్మెల్యే


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

చాపాడు, జనవరి 2 : తెలుగుదేశం ప్రభుత్వం అధికారుల పట్ల దారుణంగా వ్యవహరిస్తోందని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే సోమాపురం, మొరాయిపల్లె, నాగాయపల్లె, దళితవాడ గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపీడీవో, తహసీల్దాటి వంటి అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారాలు లేకుండా కట్టేశాడన్నారు. అంత పెద్ద చదువులు చదివి అధికారులకు అధికారాలు లేకపోవడం శోచనీయమన్నారు. పేదలకు పింఛన్లు, ఎన్టీఆర్ ఇళ్లు, రేషన్‌కార్డులు, మంజూరు చేసేందుకు అధికారులకు అధికారం లేకపోవడం సిగ్గుచేటు విషయమన్నారు. టీడీపీపాలనలో అధికారులకు స్వేచ్ఛలేదని విమర్శించారు. మూడున్నర యేళ్లుఅయినా ప్రభుత్వం ఎన్నికల మేనిఫేస్టోలోని హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రెండో విడత జన్మభూమి కార్యక్రమంలో ఇచ్చిన అర్జీలను ఇప్పటి కూడా పరిష్కరించకపోవడం దారుణమని విమర్శించారు. జన్మభూమి కమిటీవారు డబ్బులు తీసుకుని రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎన్టీఆర్ ఇళ్లు మంజూరు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జన్మభూమి కమిటీ సభ్యులు పేదలను పీక్కుతుంటున్నారని విమర్శించారు. నాలుగు గ్రామాల ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్టీఆర్ ఇళ్లు, పింఛన్లు, రుణమాఫీ, రేషన్‌కార్డులపై రైతులను డ్వాక్రా మహిళలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు తమకు అందడంలేదని మహిళలు ఎమ్మెల్యేకు చెప్పారు. మోసగించి అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే మహిళలతో అన్నారు. మొరాయిపల్లె దళితవాడలో ఎమ్మెల్యే రాత్రి నిద్రించారు. గ్రామస్థులు బాణసంచా పేల్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటలక్షుమ్మ, జడ్పీటీసీ బాలనరసింహారెడ్డి, ఉపమండలాధ్యక్షుడు సానా నరసింహారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ రామాంజనేయులరెడ్డి, వైసీపీ నాయకులు లక్షుమయ్య, వెంకటరెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు కమీషన్లు ఇవ్వొద్దు.. పుట్టా



సమావేశంలో మాట్లాడుతున్న పుట్టా సుధాకర్‌యాదవ్, మహిళలకు చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

చాపాడు, జనవరి 2 : ప్రజలు ఏ అధికారికి కూడా లంచం ఇవ్వొద్దని టీడీపీ మైదుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. మండలంలోని అల్లాడుపల్లె, విశ్వనాథపురం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. అల్లాడుపల్లెలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల వద్దకు సమస్యలపై వచ్చే మహిళలను అధికారులు గౌరవించాలన్నారు. మండల అధికారుల పనితీరు బాగోలేదని, విద్యుత్తు శాఖ ఇంజినీరు ప్రసాద్‌రెడ్డి సక్రమంగా పనిచేయడం ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని చెప్పారు. అర్హత కలిగిన పేదలకు ఎన్టీఆర్ ఇళ్లు, పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. చంద్రన్న బీమా వంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణమాఫీ, డ్వాక్రా డబ్బులు రాలేదని రైతులు, మహిళలు గ్రామసభలో పుట్టా దృష్టికి తెచ్చారు. శ్మశానాలు అభివృద్ధి చేయాలని, కరెంటు బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. అల్లాడుపల్లెలోని ఎస్సీ కాలనీలో తక్కువ ఎత్తులో ఉన్న కరెంటు తీగెలను తొలగించాలని చెప్పినా ఏఈ పట్టించుకోలేదన్నారు. 2015 సంవత్సరానికి సంబందించి పంటలకు బీమా ఇన్సురెన్స్ రాలేదని రైతులు పుట్టా దృష్టికి తెచ్చారు. చాపాడులోని కార్పోరేషన్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వరరావు, ఇన్సురెన్స్, రుణమాఫీ విషయాలపై సహకరించలేదని రైతులు ఆరోపించారు. సమస్యలను పరిష్కరించాలని, తెలియదు అని చెప్పి చేతులు దులుపుకోవద్దని పుట్టా అధికారులను ఆదేశించారు. అనంతరం పుట్టా సుధాకర్‌యాదవ్, తహసీల్దారు పుల్లారెడ్డి డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, చైర్మన్ గోసుల వీరారెడ్డి, తహసీల్దారు పుల్లారెడ్డి, ఎంపీడీవో రాందాసు, వ్యవసాయాధికారి సురేష్‌బాబు, ఏఈవోలు సంతోషిని, వాసవీ, ఎంఈవో సుబ్బరామయ్య, ఏఈ రామచంద్రారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు గోసుల కృష్ణారెడ్డి, ఆనంద్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, నాగరాజు, సుధాకర్‌రెడ్డి, వీరశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్టా ఫిర్యాదుతో ప్రారంభమైన సర్వీసు రోడ్డు పనులు

మైదుకూరు, జనవరి 2 : కడప-కర్నూలు జాతీయ రహదారి నుంచి మైదుకూరు పట్టణానికి చేరుకునే సర్వీసు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని బైపాస్ నుంచి పట్టణంలోకి చేరుకునే విధంగా సర్వీసు రోడ్డును కాంట్రాక్టర్ వేయక పోవడం.. ఆ మెటల్ రోడ్డు నుండే చిన్నపాటి వాహన రాక పోకలు సాగడం... అదుపు తప్పి కొన్ని, జాతీయ రహదారిపైకి చేరుకునే క్రమంలో ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొని తరచూ ప్రమాదాలు జరిగేవి. ఈ నేపథ్యంలో సర్వీసు రోడ్డు పనులు చేపట్టాలని పలు మార్లు ఆంధ్రజ్యోతిలో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ కాంట్రాక్టర్ పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడని, వెంటనే పనులు చేయించాలని జాతీయ రహదారి అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్‌తో పాటు ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. త్వరితగతిన పనులు చేయకపోతే ఆందోళన చేస్తామని చెప్పడంతోనే.. ఇప్పుడు పనులు మొదలు పెట్టారని పుట్టా సుధాకర్‌యాదవ్ మంగళవారం విలేకరులకు తెలిపారు.

సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి

మైలవరం, జనవరి 2 : ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మండల జడ్పీటీసీ చదిపిరాళ్ల సుబ్బరామిరెడ్డి (భూపేష్) అన్నారు. మంగళవారం బెస్తవేముల గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.



ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం - పీఆర్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

పెద్దముడియం, జనవరి 2: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయమని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. పెద్దముడియం మండలంలోని కొండసుంకేసుల గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం జన్మభూమి-మావూరు కార్యక్రమానికి ఎమ్మెల్సీ హాజరయ్యారు. సర్పంచ్ హుస్సేన్‌రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో కొండన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రైతు, డ్వాక్రా రుణ మాఫీ, చంద్రన్న బీమా కార్యక్రమం, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడం, తదితర కార్యక్రమాలను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. రైతులకు పసల్‌బీమా మంజూరు కావడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికిరేషన్‌కార్డులు, వృద్ధాప్య పింఛన్లు, పక్కాగృహాలు తప్పక వస్తాయని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. కొండసుంకేసుల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు తమ సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకొచ్చారు. మద్యం అమ్మకుండా చూడాలని పలువురు మహిళలు ఎమ్మెల్సీని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దముడియం, మైలవరం మండల టీడీపీ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, గుర్విరెడ్డి, నాయకులు, పెద్దన్న, చక్రపాణిరెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరీ దేవికి పూజలు

జమ్మలమడుగు రూరల్, జనవరి 2 : జమ్మలమడుగు మండలంలోని మోరగుడి గ్రామం చౌడేశ్వరీదేవి ఆలయంలో నాగశుద్ధ పౌర్ణమి సందర్భంగా మంగళవారం స్థానిక తొగట వీర క్షత్రియులు ప్రత్యేక పూజలు చేసి మొక్కుకున్నారు. ఉదయాన్నే భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం అమ్మవారికి అభిషేకం, అమ్మవారి భక్తి పాటలు పాడారు. మొక్కుబడులు చెల్లించారు.

వైసీపీ అధినేత జగన్‌వి పగటి కలలే



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్

పెద్దముడియం, జనవరి 2: వైసీపీ అధినేత జగన్ సీఎం కావడం పగటికలేనని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమణారెడ్డి విమర్శించారు. పెద్దముడియం మండలంలోని భూతమాపురం గ్రామంలో మంగళవారం ఉదయం జరిగిన జన్మభూమి కార్యక్రమానికి మాజీ మంత్రి శివారెడ్డి కుమారుడు గిరిధర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రమణారెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి, రమణారెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర పేరుతో జగన్ ఓ నాటకానికి తెరతీశారన్నారు. మనమందరం మసీదులు, చర్చిలు, దేవలాలు చుట్టూ తిరుగుతుంటే జగన్ ప్రతి శుక్రవారం కోర్టు మెట్లు ఎక్కుతూ తన అవినీతి కేసుల కోసం పోతున్నారన్నారు. సీఎం చంద్రబాబునాయుడి కఠోర శ్రమ ముందు జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని ఆరోపించినా అవి గాలికిపోతాయన్నారు. ఆయన సీఎం కావడం భ్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు దైవాదీనం, గ్రామ నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, శివారెడ్డి, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

కళాశాలలో మొక్కలు నాటిన నటి సురేఖ

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 2 : మండలంలోని కొత్తపల్లె పంచాయతీ లింగాపురం గ్రామం వద్ద ఉన్న రాయలసీమ వ్యాయామ కళాశాల ఆవరణంలో మంగళవారం సినీనటి సురేఖ మొక్కలను నాటారు. మంగళవారం వ్యాయామ కళాశాలలోని మహిళల వసతి గృహం వద్ద నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాలలో పురుషులతో సమానంగా సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపాల్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, సంస్కృతి సంస్థ కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనాథశరణాలయంలో పుస్తకాల పంపిణీ

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 2 : స్థానిక బొల్లవరంలో ఉన్న అనాధశరణాలయంలో మంగళవారం ఎస్‌బిమెమోరియల్ హైస్కూల్ విద్యార్థులు విద్యార్థులకు నోటు పుస్తకాలు, బిస్కెట్లు, పెన్నులు, పెన్సిలను అందచేశారు. స్కూల్‌లోని 8, 9వ తరగతి విద్యార్థులందరూ పండుగలకు బదులు నిస్సహాయులకు చేయూతఅందివ్వాలని ఆకాంక్షిస్తూ ఈవితరణ అందచేసినట్లు తెలిపారు. అనాధశరణాయలంలో 37మందికి పుస్తకాలను అందచేయడం పట్ల కరస్పాండెంట్ అహమ్మద్‌హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు.

ప్రశాంతంగా జన్మభూమి

ముద్దనూరు: మండలంలో మంగళవారం జన్మభూమి కార్యక్రమాలు ప్రారంభించారు. ఎంపీడీఓ మనోహర్‌రాజు, తహసీల్దారు రమ రెండు బృందాలు ఏర్పడి జన్మభూమి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బొందలకుంట, మాదన్నగారిపల్లె గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు చిన్న చిన్న సమస్యలు రేషన్‌కార్డులు, పింఛన్లుకు ప్రజలు సభలో ధరఖాస్తులు అంద జేశారు. అలాగే సంక్రాంతి ముగ్గులు పోటీలు నిర్వహించారు. పశువైద్యాధికారి నారాయణరెడ్డి, డాక్టర్ సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పుల్లయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం : తులసిరెడ్డి

చక్రాయపేట, జనవరి 2: సోమవారం మృతిచెందిన కొండావాండ్లపల్లె వాసి కాంట్రాక్టర్ పుల్లయ్య కుటుంబాన్ని మంగళవారం పీసీసీ ఉపాధ్యక్షుడు నర్రెడ్డి తులసిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని ఓదార్చి పుల్లయ్య అందరికీ సన్నిహితుడని, ఆయన కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఆరు నెలల కిందట పుల్లయ్య గండి దేవస్థానం సమీపంలో జరిగిన ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతూ జనవరి 1న మృతి చెందాడన్నారు. దీంతో మంగళవారం తులసిరెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

మహిళకు తృటిలో తప్పిన ప్రమాదం

వేంపల్లె, జనవరి 2: స్థానిక స్టేట్ బ్యాంకుకు ఎదురుగా అద్దెకిచ్చే కట్టెలు (పోట్లు) పడి మహిళకు గాయాలయ్యాయి. అయితే మహిళ తృటిలో తప్పించుకుంది. స్థానికులు హుటాహుటిన కట్టెలను తొలగించడంతో సురక్షితంగా బయటపడింది. మంగళవారం మధ్యాహ్నం జమీల పోట్ల దుకాణం పక్కన ఉన్న ఖాళీస్థలంలో మంచం వేసుకుని కూర్చుంది. ఉన్నట్లుండి కట్టెలు మహిళవైపు వాలిపోవడంతో ఆమె కట్టెలకింద చిక్కుకుపోయింది. మంచం పూర్తిగా విరిగిపోయింది. ఇది గమనించిన స్థానికులు కట్టెలను తొలగించారు. స్వల్ప గాయాలైన ఆమెను స్థానిక వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం కడపకు తరలించారు. పెద్దఎత్తున కట్టెలను ఖాళీస్థలంవైపు నిలబెట్టడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ప్రమాదం జరిగే అవకాశం ఉందని కట్టెలను గోడవైపునకు మళ్లించుకోవాలని సూచిస్తున్నారు.

సీఎం ప్రోగ్రాం విజయవంతం చేయడం మన కర్తవ్యం

సింహాద్రిపురం, జనవరి 2: సీఎం ప్రోగ్రాం విజయవంతం చేయడం మన కర్తవ్యమని టీడీపీ మండల అధ్యక్షుడు జోగిరెడ్డి, జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ నేత రఘునాథరెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురం టీడీపీ కార్యాలయంలో జనసమీకరణపై నేతల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో కృష్ణాజలాలు మండలానికి సంపూర్ణగా అందుతున్నాయన్నారు. కాబట్టి మన ప్రాంతంలో జరిగే సీఎం ప్రోగ్రాంను విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలన్నారు. ఆయా గ్రామాలకు వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

వేంపల్లె, జనవరి 2: 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని తాళ్లపల్లె వాసి తిరుపతి రెడ్డి విద్యార్థులకు సూచించారు. తాళ్లపల్లె జడ్పీ హైస్కూల్ టెన్త్ విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ బుక్‌లెట్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. యూటీఎఫ్ రూపొందించిన ఈ టెస్ట్ పేపర్లు విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు.

చెరువులను అభివృద్ధి చేయండి

సింహాద్రిపురం, జనవరి 2: భూగర్భజలాల పెరుగుదలకు కీలకమైన చెరువులు, చెక్‌డ్యాంల అభివృద్ధి పట్ల జలవనరుల శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథరెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పైడిపాళెం నుంచి వస్తున్న కృష్ణాజలాలు వంకలు, వాగుల ద్వారా వృథా అవుతున్నాయన్నారు. నీటి వృథాను అరికడితే ఈ ప్రాంతం చెరువులన్నీ నీటితో నిండి గ్రామాల్లో తాగునీటి సమస్య, పండ్లతోటల సంరక్షణకు రైతుల ఇబ్బందులను నివారించవచ్చన్నారు. ప్రస్తుతం జరుగుతున్న నీరు-చెట్టు పథకం పనులు అధికారుల అశ్రద్ధతో నీరుగారిపోతోందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు జల సంరక్షణపై సరైన శ్రద్ధ వహించి జలవనరులను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు జానకిరామిరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.